ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు : fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR,VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

29-8-2022 సోమవారం సంపుటి : 28 సంచిక : 210, పేజీలు : 12 వెల : 6.50

రూ. 10వేల కోట్ల లాటరీ గెలిచినా తీసుకోని విజేతలు! 9లో

పోషకాహార మాసంగా సెప్టెంబర్: ప్రధాని



# హోరాహోరీ పోరులో పాక్‌పై భారత్ గెలుపు

## ఐదు వికెట్ల తేడాతో టీమిండియా విక్టరీ

## చివరి ఓవర్‌లో చెలరేగిన పాండ్యా

*ఆసియా కప్ 2022లో హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ జట్టు ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. భారత బౌలర్ల దెబ్బకు మొదట బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ టీమ్ 19.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌట్ అయింది. అందరూ అనుకున్నట్లుగానే ఈ హోరాహోరీ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై విజయం సాధించింది.భారత్ జట్టులో చివరి మూడు బంతుల్లో ఆరుపరుగులు అవసరమైన దశలో కళ్లుచెదిరే సిక్స్ బాది హార్ధిక్ పాండ్యా జట్టును గెలిపించాడు. మరో రెండుబంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని టీమిండియా ఛేదించింది.*

–వివరాలు 'ఆట'లో



ఆదివారం నోయిడాలో ట్విన్ టవర్లను కూల్చివేస్తున్న దృశ్యం

## సూపర్ ట్విన్ టవర్లు నేలమట్టం

### నోయిడాలో నిర్మించిన అక్రమ భవనాలు కూల్చివేత

### 9 సెకన్లలోనే పతనం

### తొమ్మిదేళ్లుగా సాగిన న్యాయపోరాటం

**నోయిడా, ఆగస్టు 28:** సుదీర్ఘకాలంపాటు న్యాయస్థానాల్లో కొనసాగిన నోయిడా సూపర్‌టెక్ ట్విన్ టవర్లు ఎట్టకేలకు నేలమట్టం అయ్యాయి. ముంబయికి చెందిన ఎడిఫైస్ ఇంజనీరింగ్ సంస్థ ఆదివారం మధ్యాహ్నం 2.30 గంటలకు ట్విన్‌టవర్లను కూల్చివేసింది. కేవలం తొమ్మిది సెకన్లలోనే రెండు టవర్లు నేలమట్టం అయినట్లు అధికారులు చెపుతున్నారు. ముంబయికి చెందిన కూల్చివేత సంస్థ ఈ టవర్లకూల్చివేతకు 3700 కిలోల పేలుడు సామగ్రిని వినియోగించింది. వాటర్‌ఫాల్ టెక్నిక్‌తో ఈ టవర్లను క్షణాల్లోనే కాంట్రాక్టు ఏజెన్సీ నేలకూల్చింది. తొమ్మిదేళ్లపాటు న్యాయపోరాటంకొనసాగిన ఈ టవర్ల ≫2

# పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యం

## ● చెవిటి, మూగ సమస్యలున్న పిల్లలకు ప్రభుత్వం వైద్య సాయం ● 'డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్' ప్రాజెక్టు అమలు ● కంటి వెలుగు తరహాలో చెవిటి పిల్లలకు శస్త్ర చికిత్సలు: సిఎం జగన్



**విజయవాడ. ఆగస్టు28, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో పసితనం నుంచే చెవిటి, మూగ సమస్యలతో బాధపడుతున్న పిల్లలకు ప్రభుత్వం అండగా నిలుస్తోంది, వారికి అవసరమైన వైద్యం, శస్త్రచికిత్సను పూర్తి ఉచితంగా అందిస్తోంది. డెఫ్‌ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుద్వారా చర్యలు చెవిటి సమస్యలున్న పిల్లలకు ఖర్చంత ప్రభుత్వమే భరించి కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయిస్తోంది. పిల్లల్లో నేత్రసమస్య పరిష్కారానికి కంటి వెలుగు పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోంది.అదే తరహాలో కాక్లియర్ ఇంప్లాంటు ఆపరేషన్లు చేయాలని అధికారులకు సిఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసారు,ఇప్పటికే ఈ శస్త్రచికిత్సలను ప్రభుత్వం పలువురు చెవిటి, మూగ సమస్య వున్న పిల్లలకు చేయించింది.ఆంధ్రప్రదేశ్‌ని వైకల్య రహిత రాష్ట్రంగా రూపొందించేందుకు ప్రభుత్వం పూర్తి స్థాయిలో చర్యలను చేపట్టింది ఆ దిశలో సిఎం జగన్ పూర్తి దృష్టి పెట్టి చర్యలు తీసుకుంటున్నారు..చెవుడుతో సహా ఇతర సమస్యలున్న వారికి అవసరమైన వైద్యచర్యలు అందాలని సూచించారు. వినికిడి లోపాలను ముందుగా గుర్తించి వారికి వీలైనంత త్వరగా ఆపరేషన్లు చేయించాలని ముఖ్యమంత్రి జగన్ అధికారులకు సూచించారు.రాష్ట్రంలో అనేక ప్రాంతాల్లో వినికిడి,మూగ సమస్యలున్న పలువురు చిన్నారులున్నారు,ఆర్థిక కారణాలు ఇతర సమస్యల కారణంగా వారికి శస్త్ర చికిత్సలు చేయించలేని స్థితిలో తల్లిద ండ్రులున్నారన్నారు. శైశవదశలోనే పిల్లల్లో లోపాలను గుర్తించాల్సిన అవసరం ఉందనే సిఎం జగన్ అధికారులకు తెలిపారు.ప్రజా సంకల్పయాత్ర సమయంలో కనీసం 100మంది పిల్లలు తన వద్దకు వచ్చారన్నారు,వారందరికి ఆపరేషన్లు చేయించామన్నారు.ఇటువంటి వైకల్యంతో బాధపడేవారికి అండగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు.కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టుపురోగతిపై సిఎం జగన్ అధికారుల నుంచి ఎప్పటికప్పుడు నివేదికను తీసుకుంటున్నారు.కాక్లియర్ ఇంప్లాంట్, డెఫ్ ఫ్రీ ఆంధ్రప్రదేశ్ ప్రాజెక్టు గురించి సమాచార,ప్రజా సంబంధాల శాఖ అందజేసిన వివరాలను అనుసరించి పాఠశాలల విద్యార్థులకు శబ్దగ్రహణం పరీక్షలపై సిఎం జగన్ అధికారులకు పలు మార్గదర్శకాలు చేసారు.కాక్లియర్ ఇంప్లాంట్ ఆపరేషన్లు తొలిసారి ప్రారంభించిన ఆ ంధ్రప్రదేశ్‌కు దక్కుతుందన్నారు.

ప్రస్తుతం నిర్వహిస్తున్న కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీలను మరింత ఆధునీకంగా నిర్వహించడంపై సమావేశంలో చర్చించారు. ఎంఆర్ఐ కంపాటబిలిటీతో ఆధునిక పరిజ్ఞానం సహాయంతో ఆపరేషన్లు చేయడంపైన ఈ సిఎం జగన్ అధికారులకు సూచనలు ఇచ్చారు.స్క్రీనింగ్‌లో గుర్తించిన వారికి పూర్తి స్థాయి వైద్యం,ఆపరేషన్లు చేయడంపై సమగ్ర కార్యచరణ ఉండాలని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అప్పుడే పుట్టిన శిశువులతో పాటు,చిన్నారులకు,స్కూలు విద్యార్థులకు స్క్రీనింగ్ నిర్వహించాలన్నారు.

వీటికి అవసరమైన పరికరాలు,వాటి నిర్వహణా విధానం, వినికిడి,మూగలాంటి లోపాలు గుర్తించిన వారికి కంటివెలుగు తరహాలోనే సర్జరీలు చేయించాలని ఆదేశాలు జారీ చేసారు.సర్జరీలు చేయాల్సిన అవసరంలేని వారికి అందించాల్సిన పరికరాలపైనా ఆలోచన చేసి,వీటన్నింటిపై సమగ్ర కార్యచరణను తయారు చేయాలని ఆదేశించారు.ఆస్పత్రుల్లో అప్పుడే పుట్టిన శిశువులకు., విలేజ్ క్లినిక్కుల్లో చినా న్రులకు కంటి వెలుగు తర ≫2



## నెల్లూరులో దంపతుల దారుణ హత్య

### నిందితులను పట్టుకునేందుకు ప్రత్యేక బృందాలు

**నెల్లూరు ఆగస్టు 28 ప్రభాతవార్త-హరనాథపురం:** నెల్లూరు నగరంలో ఇద్దరు దంపతుల దారుణ హత్య కలకలం సృష్టించింది. స్థానిక పడారుపల్లి, అశోక్‌నగర్‌లో నివాసముంటున్న వాసిరెడ్డి కృష్ణారావు, ఆయన భార్య వాసిరెడ్డి సునీత దంపతులను గుర్తు తెలియని దుండగులు అతి దారుణంగా గొంతుకోసి హత్య చేశారు. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ జంట హత్యలతో నెల్లూరు నగరం ఒక్కసారిగా ఉలిక్కిపడింది. కృష్ణారావు దంపతులు హత్యకు గురికావడం నగరంలో కలకలం సృషించింది. కృష్ణా జిల్లా నుండి 25 సంవత్సరాల క్రితం ≫2

# వెలిగొండ ఎప్పటికి సాకారం?

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి :** వెలిగొండ ప్రాజెక్టు రాజకీయ నాయకులకు ఓట్ల బ్యాంకుగా మారింది అనుటలో అతిశయోక్తి లేదు. 1996లో శంకుస్థాపన అయిన వెలిగొండ ప్రాజెక్టు ఈ 26సంవత్సరాలలో ఒరిగింది శూన్యమని కేవలం రైతులకు ఆశల పల్లకిగానే మిగిలిందని మేధావులు చెప్పుకుంటున్నారు. ఏటికేడు వెలిగొండ ప్రాజెక్టుపై వరాలజల్లులు కురుస్తున్నాయి. కానీ రైతులు మాత్రం పాలకుల హామీలతో అలవాటుపడి ఇది షరా మాములే అంటూ ఓపిక నశించి వచ్చే ఎన్నికల్లో తమ సత్తా చాటుతామని చర్చించుకుంటున్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పాదయాత్ర చేసి తాను అధికారంలోకి వస్తే ఏడాదిలోగా ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తానని హామీ ఇచ్చారు. జగన్ మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తి చేసుకుని నాలుగు సంవత్సరంలోకి అడుగిడిన వెలిగొండ ప్రాజెక్టుపై ఇచ్చిన మామీ నెరవేరలేదు. 2022 సెప్టెంబరు నాటికి మొదటి సొరంగం ద్వారా సాగునీరు ఇస్తామని ప్రకటించి మొదటి సొరంగం పూర్తి చేసుకున్నప్పటికీ నీరు ఇవ్వలేకపోయారు. సాగు నీరు ఇవ్వాలంటే ముంపు గ్రామాలు ఎత్తివేయాలి. ముంపు గ్రామాల ఎత్తివేయాలి అంటే నష్టపరిహారం అందజేయాలి.

> 26 యేళ్లు గడచినా కదలిక అంతంతమాత్రమే
>
> మొదటి సొరంగం పూర్తయినా రాని నీరు
>
> పరిష్కారం కాని ముంపు గ్రామాల సమస్య

ఇది హామీల ప్రకారం కార్యాచరణలో అమలు కాకపోవడంతో మొదటి సొరంగం ద్వారా కూడా నీళ్లు ఇవ్వలేకపోయారు. రాజు తలుచుకుంటే దెబ్బలకు కొదవా అన్న చందంగా తెలుగుదేశం ప్రభుత్వ పాలనలో తవ్వకం మిగిలించిన మూడు కిలోమీటర్లు మొదటి సొరంగం మూడు నెలల్లోనే తవ్వకం పూర్తి చేసి సిద్ధం చేశారు. ముఖ్యమంత్రి తలచుకుంటే ఇలవేను సిద్ధమవుతోంది. మరి రెండో సొరంగం ఎందుకు పూర్తి చేయలేకపోయారు? ఇందులో మతలబు ఏమిటి? రోజుకు ఎంత కొలతలతో సొరంగం తవ్వుతున్నారు. ఎక్కడ లోపము? కాంట్రాక్టరా? ఇంజనీర్లా? ప్రభుత్వమా? బడ్జెట్ లేకపోవడం వలనా..? ఇత్యాది ప్రశ్నలు సామాన్యుడి మెదడులో సైతం కదలాడుతున్నాయి. ప్రస్తుతం టన్నల్ బోరింగ్ మిషన్‌తో పనులు జరగడం లేదు. మ్యానువల్ గానే ≫2



## కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నిక అక్టోబర్ 17

### సిడబ్ల్యుసిలో నిర్ణయం, షెడ్యూల్ విడుదల

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడి ఎన్నిక వచ్చే అక్టోబరు 17వ తేదీ జరుగుతుందని, ఓట్లలెక్కింపు రెండురోజుల తర్వాత నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రకటించింది. 19వ తేదీ లెక్కింపు పూర్తి అవుతుందని తెలుపుతు నామినేషన్లను వచ్చేనెల 24వ తేదీ స్వీకరిస్తామని, నామినేషన్ల దాఖలుకు చివరి తేదీ సెప్టెంబరు 30గా నిర్ణయించినట్లు వర్కింగ్ కమిటీ నాయకులు ప్రకటించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సమావేశానికి వర్చువల్‌గా హాజరయ్యారు. ఆరోగ్య సమస్యలపై ఆమె వైద్య పరీక్షలకోసం అమెరికాకు వెళుతున్నందున వర్చువల్‌గా పాల్గొన్నారు. జి23 గ్రూపునేత రాజ్యసభ పక్షనేతగా వ్యవహరించిన కేంద్ర మాజీ మంత్రి గులామ్‌నబీ ఆజాద్ రాజీనామాచేసిన తర్వాత జరిగిన వర్కింగ్ కమిటీ సమావేశానికి అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. గులామ్‌నబీ తన రాజీనామా లేఖలో చిన్నపిల్లాడి మనస్తత్వంతో రాహుల్‌గాంధీ వ్యవహరించారని, పరిణతిలేని నాయకుడిగా కొనసాగారని తనచుట్టూ ఉన్న అనుభవశూన్యులైన కోటరీ సాయంతోనే పార్టీని నాశనంచేసారని ఆరోపించారు.

పార్టీలో ఇప్పటివరకూఉన్నసంప్రదింపుల యంత్రాంగాన్ని మొత్తం నాశనంచేసారని దుయ్యబట్టారు. ఈ ప్రహసనం అంతా ముగిసిన తర్వాత జరిగిన మొట్టమొదటి సమావేశం కావడంతో సమావేశంలో ఆజాద్ తీరును అందరూ ఎండగట్టారు. కాంగ్రెస్ కార్యదర్శి జైరామ్‌రమేష్ అయితే ' జిఎన్‌ఎకు ఉన్న డిఎన్ఎ మొత్తం 'మోడీ'పై అయిందని స్వార్థప్రయోజనాల కోసమే ఆయన రాజీ ≫2





ఆదివారం గుజరాత్‌లోని భుజ్‌లో స్మృతివన్ మెమోరియల్‌ను ప్రారంభించి పరిశీలిస్తున్న ప్రధాని మోడీ

# ఆరోగ్యానికి ప్రాధాన్యం

≫ హాల్లో, పాఠశాలల్లో చిన్నారులకు,వినికిడి సమస్య ఉందా?.లేదా? అన్న దిశలో పరీక్షలు నిర్వహించడంలో చర్యలుతీసుకోవాలన్నారు. శిశువులకు మొదటి నెల,మూడవ నెల,ఆరవ నెల్లో పరీక్షలు చేయించాల్సి ఉంటుందని సిఎం జగన్ దృష్టికి తీసుకుని వెళ్లారు. పరీక్షలు చేసిన తరువాత లోపాలు లేకపోతే ఆ పిల్లలను సర్టిపై చేయాలని సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.చెవిటి,మూగ లోపాలను ముందుగానే గుర్తించడానికి నిర్వహించే పరీక్షలపై సమగ్ర ప్రణాళిక తయారుచేయాలని ఆదేశించారు.కాక్లియర్ ఇంప్లాంట్ సర్జరీ చేసే పరిస్థితి ప్రభుత్వాస్పత్రుల్లో ఉండాలన్నారు.ప్రతి బోధనా సుపత్రిలో అలాంటి సర్జరీలు చేసే సదుపాయాలు ఉండాలని సూచిం చారు.అవ్వాతాతలు కుడా వినికిడి సమస్యతో బాధ పడుతున్నరని,వారికి కుడా పరికరాలు అందించే విధంగా కార్యచరణను చేపట్టాలన్నారు.ప్రతి దశలో కుడా ఎస్ఓపీలను తయారు చేయాలని ఆదేశించారు. కోవిడ్ కార ణంగా నిలిచిపోయిన కంటి వెలుగు ఆపరేషన్లు పూర్తి చేయాలన్నారు. గ్రామీణ ఆరోగ్యవ్యవస్థ పటిష్టంగా ఉంటే ప్రజలకు అనారోగ్య సమస్య లుండవన్నారు. అంతేకాకుండా అందుబాటులో వైద్యసదుపాయాలను తీసుకుని రావడం వలన వైద్యం సకాలంలో అంది అనేక ప్రాణాలను నిలుప గలమన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ప్రాథమిక వైద్యం కీలకం కావాలన్నారు .రాష్ట్ర వ్యాప్తంగా 11వేలకు పైగా విలేజీ క్లినిక్‌లు అందుబాటులోకి తీసుకుని వస్తారు. వీటిన్నింటి ద్వారా వినికిడి,మూగ సమస్య లున్నవారిని కాక్లియర్ ఇన్‌ప్లాంటేషన్‌కు రిఫర్ చేస్తారు,మరోపక్క ఇతర వైద్యసేవల గురించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఈ సమావేశంలో ప్రస్తావించారు. పభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన టెలిమెడిసిన్ కార్యక్రమంతో కుడా ఈ క్లినిక్కులు లింకయి ఉంటాయి.ప్రజలకు అవసరమైతే టెలిమె డిసిన్ పరిధిలో వైద్యసేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటారు. ప్రభుత్వం టెలిమెడిసిన్ కాల్‌సెంటరును ఏర్పాటు చేసింది.14410 టోల్‌ఫ్రీ నెంబరుకు మిస్డ్‌కాల్ ఇస్తే అక్కడ ఉండే ఫ్యానల్ వైద్యులు తిరిగి కాల్ చేస్తారు.రోగి ఇచ్చే సమాచారాన్ని అనుసరించి అతని ఆరోగ్యస్థితిని అంచనా వేస్తారు.అతనికి తగిన మందులను సూచిస్తారు.ఈ మందులను గ్రామీణ ప్రాంతాలకు ఆ పరిధిలోని ప్రాథమికఆరోగ్యకేంద్రం ఉద్యోగి మోటారు బైక్‌పై వచ్చి అందజేస్తారు. అంతేకాకుండా రోగి స్థితిగతులపై ఫాలో ఆప్ ఉంటుంది, అవసరాన్ని బట్టి వారికి సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తీసుకుని వెళ్లి వైద్యం చేస్తారు.రోగస్థితిన బట్టి ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వెళ్తారు.ప్రతి ఆరోగ్య కేంద్రంలోగాని,సామాజిక వైద్యశాలలోగాని ప్రపంచ ఆరోగ్యసంస్థ స్టాండర్డ్సు తగిన విధంగా 500లకుపైగా మందులను అందుబాటులో ఉంచుతారు. ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ తన ప్రణాళికను అమలులోకి తీసుకుని వస్తుంది.గ్రామీణ ప్రాంతాల్లో సుఖ:ప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తేఆరోగ్య ఆసరాపరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ.అయిదువేలు,సిజేరియన్ అయితే రూ.మూడువేలు ఇవ్వాలని నిర్ణయించింది.గ్రామీణ ప్రాంతాల్లో 11వేలవరకు విలేజీ క్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ.నాలుగువేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు,సుమారు 200ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదు పాయాలతో పాటు,ఆధునీక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది. ముఖ్యంగా వీటిలో అత్యధిక భాగం కొత్తగా ఏర్పాటవుతవుతు న్నందున అత్యంత శ్రద్ధ వహించాల న్నారు..పట్టణ ప్రాంతాల్లోను ప్రజలకు వైద్య సేవలు అందు బాటులో ఉండే విధంగా రాష్ట్ర వ్యాప్తంగా 560 పట్టణ ఆరోగ్యకేంద్రాలను ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది.



సిఎం జగన్ దంపతులతో గవర్నర్ బిశ్వభూషణ్ దంపతులు (ఫైల్)

# సిఎం జగన్ దంపతులకు వివాహ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన గవర్నర్

**విజయవాడ,ఆగస్టు 28,ప్రభాతవార్త ప్రతినిధి:** ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి, ఆయన సతీమణి భారతీరెడ్డి వివాహ రజతోత్సవ శుభాకాంక్షలను ఎపి గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ తెలిపారు. ట్వీటరు వేదికగా గవర్నర్ హరిచందన్ సిఎం జగన్ దంపతులను 26వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా అభినందించారు. దంపతులు ఇరువురు పూరీ జగన్నాధుని,బాలాజీ ఆశీస్సులతో ఎల్లవేళలా ఆనందోత్సహం ఉండాలని గవర్నర్ హరిచందన్ సిఎం జగన్‌కు ఆశీస్సులు అందించారు.వారు ఆయురారోగ్యాలతో అష్టైశ్వరాలతో జీవితం గడపాలని మనసారా కోరుకుంటున్నట్లు గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ అభినందనలు తెలిపారు, జగన్, భారతీల వివాహవార్షికోత్సవం సందర్భంగా ఆయనకు అధికార, విపక్షనేతలు, అధికారులు,వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సామాజిక మాధ్యమాలు వేదిక వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

# ఎప్పటికి సాకారం?

≫పనులు కొనసాగుతున్నాయి. మరి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేయడానికి మరి ఎందుకు ఆలస్యమో పాలకులే చెప్పాలి. మొన్న చీమకుర్తి పర్యటనలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి జిల్లా ప్రజలకు మళ్లీ హామీ ఇచ్చారు. 2023 సెప్టెంబరు నాటికి వెలిగొండ పూర్తి చేసి ఎన్నకలకు వస్తామని హామీ ఇచ్చారు. ఈ హామీని రైతులు చివరిసారిగా గట్టిగా పట్టుకుని చర్చించుకుంటున్నారు. 2023 సెప్టెంబరు నాటికి ఇకసాకులు చెప్పకుండా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు వెలిగొండ పూర్తి చేస్తే సరే సరి. లేదంటే ఓటు అనే ఆయుధంతో 2024 ఎలక్షన్లలో బుద్ధి చెబుతామని బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.

ఈఆవేదన ఎందుకు కలిగిందంటే 1986లో నాటి ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామా రావు వెలిగొండ ప్రాజెక్టుకు సర్వే చేయించారు. ఆతర్వాత 1996లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఈ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశాడు. తదుపరి అధికారంలోకి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు వేగవంతం చేశారు. సాంకేతిక కారణాలు, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వెరసి జాప్యం జరిగింది. 2018 సంక్రాంతి నాటికి వెలిగొండ పూర్తి చేసి సాగునీరు ఇస్తామని నాటిముఖ్యమంత్రి చంద్రబాబు ఇవ్వలేకపోయారు. తదుపరి అధికారంలోకి వచ్చినా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఏడాదిలోగా పూర్తి చేసి నీరు ఇస్తానన్నాడు. ఇచ్చిన హామీలను నెరవేర్చాలని పోయారని ప్రతిపక్షాలు అంటున్నారు. 2022 సెప్టెంబరు నాటికి మొదటి సొరంగం ద్వారా నీళ్ల ఇస్తామని చెప్పిన ముఖ్య మంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆ పని చేయలేక పోయారు. మళ్లీ మొన్న చీమకుర్తి పర్యటనలో 2023 సెప్టెంబరు నాటికి రెండో సొరంగం కూడా పూర్తి చేసి ఒకేసారి నీళ్లిచ్చి ఎన్నికలకు వస్తామని మరో ఏడాది వాయిదా వేశారు. 1996 నుండి అనాగా ఈఏడాదితో 26సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న రైతాంగ ఆశలు నెరవేరుతాయని ఆశిద్దాం. వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి వస్తే జగన్‌మోహన్ రెడ్డికి ప్రజలు మళ్లీ బ్రహ్మరథం పడతారు.

# దారుణ హత్య

≫వలస వచ్చి నెల్లూరులో స్థిరపడిన కృష్ణారావు దంపతుల హత్య మిస్టరీగా మారింది. డబ్బు కోసం హత్య చేశారా లేక ఆస్తి తగాదాల అన్న విషయం విచారణలో తేలాల్సి ఉంది. పోలీసుల కథనం మేరకు పడారుపల్లిలో నివాసముంటున్న కృష్ణారావు, సునీత దంపతులు స్థానిక కరెంట్ ఆఫీస్‌సెంటర్ సమీపంలో ఓ క్యాంటిన్‌నడుపుకుంటూ జీవనం సాగిస్తున్నారు. ఆదివారం ఉదయం కాంటిన్‌లో పనిచేసే వ్యక్తులు పనుల నిమిత్తం ఫోన్ చేసినా ఫోన్ లిఫ్ట్ చెయలేదన్నారు. ఇంతలో ఉదయం పాలు పోసే వ్యక్తి ఇంటి గేటు తలుపు తీసుకుని లోనికి వెళ్ళి చూడగా కృష్ణారావు ఆయన భార్య సునీతలు ఇంటి ఆవరణలో రక్తపుమడుగులో విగతజీవులుగా పడిఉండడాన్ని గమనించి చుట్టుపక్కల వారి సహకారంతో పోలీసులకు సమాచారమందించారు. ఇంచార్జ్ డిఎస్పీ అబ్దుల్ సుభాన్, 5వ పట్టణ సిఐ నరశింహరావు సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు. అనంతరం డిఎస్పీ మాట్లాడుతూ కృష్ణారావు దంపతులను గుర్తు తెలియని దుండగులు గొంతుకోసి హత్య చేశారన్నారు. ఉదయం పాలుపోసే వ్యక్తి సమాచారంమేరకు సంఘటనా స్థలాన్ని పరిశీలించామని, అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. ఇంట్లో ఉన్న బీరువాలో ఉన్న నగలు, బంగారం పోలేదని, కేవలం నగదు మాత్రమే పోయినట్టు ఆయన చిన్న కుమారుడిచ్చిన సమాచారం మేరకు కేసునమోదు చేశామన్నారు. కుటుంబ కలహాలా లేక ఆస్థి తగాదాలా, దోపిడీ దొంగల పనా అన్నది విచారణలో తేలాల్సి ఉందన్నారు. పడారుపల్లి అశోక్ నగర్‌లో వాసిరెడ్డి కృష్ణారావు, వాసిరెడ్డి సునీత దంపతుల హత్యకేసును చేధించేందుకు అన్ని కోణాల్లో దర్యాప్తు చేస్తున్నామని, ఇందుకోసం ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేశామని నెల్లూరు జిల్లా ఎస్పీ విజయారావు తెలిపారు.

**SINGAM KUIL BLUE SUNDAY**
DrawDate on:28/08/22

| DAY - SINGAM SERIES Dr No:149 | DAY - KUIL SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.100000/- 988765 | 1st Prize Rs.100000/- 811474 |
| 2nd Prize Rs.7000/- 47096 | 2nd Prize Rs.7000/- 72497 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 09356 17968 18097 25559 28841 | 00756 07843 17917 27071 30708 |
| 66990 82615 85868 88149 93358 | 49525 59046 74437 76084 91303 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1278 1548 4601 5652 5670 5712 5723 | 1134 1186 2080 2249 2504 2688 4295 |
| 6194 6332 9495 | 5100 6558 9257 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1395 3162 4062 4556 6177 6252 7713 | 0576 1091 2227 2231 2333 2898 3347 |
| 7775 8085 8337 | 7960 9241 9852 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0028 1179 2551 3775 5520 7651 8880 | 0032 1222 2903 4264 6336 7372 8615 |
| 0033 1196 2645 3797 5739 7777 8925 | 0204 1272 2993 4541 6480 7612 8668 |
| 0119 1204 2682 4125 5774 7800 9220 | 0280 1342 3016 4588 6742 7976 8802 |
| 0132 1446 2777 4217 5842 7812 9457 | 0333 1430 3151 4654 6754 7988 8860 |
| 0139 1571 2862 4279 6511 7828 9504 | 0344 1542 3285 4722 6759 8002 9174 |
| 0165 1629 2966 4402 6622 8125 9590 | 0462 1601 3378 4779 6780 8015 9272 |
| 0245 1679 2972 4414 6684 8328 9651 | 0470 2003 3429 4935 6813 8021 9520 |
| 0321 1686 3068 4606 6709 8377 9897 | 0471 2066 3487 5169 6850 8050 9797 |
| 0458 1737 3098 4650 6856 8526 9903 | 0685 2248 3506 5526 6859 8133 9841 |
| 0638 1870 3211 4726 6865 8567 9949 | 0867 2339 3559 5693 6871 8203 9905 |
| 0689 2146 3213 5029 7035 8773 | 0917 2613 3918 5785 6939 8224 |
| 0785 2273 3258 5054 7443 8810 | 0950 2648 4183 6171 6989 8284 |
| 0807 2318 3312 5276 7492 8812 | 0969 2778 4204 6233 7038 8325 |
| 0958 2446 3354 5293 7540 8838 | 1046 2817 4208 6283 7192 8330 |
| 1035 2507 3735 5319 7621 8866 | 1207 2866 4263 6328 7305 8341 |

**ROSA DEER SILVER SUNDAY**
DrawDate on:28/08/22

| DAY - ROSA SERIES Dr No:149 | DAY - DEER SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.100000/- 758832 | 1st Prize Rs.100000/- 216698 |
| 2nd Prize Rs.7000/- 77130 | 2nd Prize Rs.7000/- 90727 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 18228 23623 26048 50892 52784 | 06473 12557 30926 36175 36549 |
| 54875 56136 70169 77212 87015 | 42255 59015 79656 82623 97539 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0105 0404 5673 6270 6680 7470 7516 | 0159 1329 2737 3770 6577 6967 7180 |
| 7558 8130 8930 | 7908 8347 9725 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0901 1167 1192 2389 2726 2995 3378 | 0275 0584 1211 2729 2856 3215 3584 |
| 3674 6724 7927 | 7626 8641 9703 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0023 1713 3248 4274 5693 7705 9165 | 0143 1666 3350 4772 6412 7580 8971 |
| 0104 1758 3326 4313 5910 8007 9183 | 0393 1875 3373 4916 6687 7663 9075 |
| 0157 1791 3344 4376 6047 8259 9333 | 0418 1887 3401 5151 6758 7723 9155 |
| 0346 2037 3445 4396 6291 8286 9360 | 0709 1888 3412 5239 6782 7746 9268 |
| 0522 2291 3446 4483 6298 8425 9461 | 0825 1923 3468 5387 6790 8047 9431 |
| 0580 2293 3491 4634 6333 8428 9476 | 0985 2014 3594 5389 6930 8125 9485 |
| 0666 2327 3631 4652 6408 8454 9582 | 1036 2402 3603 5419 7031 8506 9498 |
| 0668 2344 3678 4735 6686 8532 9604 | 1140 2433 3670 5447 7155 8512 9603 |
| 0774 2434 3737 4768 6780 8578 9814 | 1252 2494 3772 5526 7178 8513 9828 |
| 0800 2613 3763 4803 6836 8680 9999 | 1269 2691 4265 5545 7217 8608 9965 |
| 1153 2618 3917 4960 7134 8874 | 1291 2906 4327 5672 7271 8793 |
| 1326 2680 3994 5098 7189 8902 | 1293 2935 4386 5744 7361 8826 |
| 1351 2777 4016 5225 7467 8948 | 1546 2967 4579 5983 7514 8871 |
| 1384 2794 4019 5289 7490 9023 | 1629 3167 4612 6109 7524 8872 |
| 1433 3200 4055 5463 7533 9131 | 1654 3307 4769 6251 7543 8926 |

**THANGAM VAIRAM EFFORT SUNDAY**
DrawDate on:28/08/22

| DAY - THANGAM SERIES Dr No:149 | DAY - VAIRAM SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.100000/- 148676 | 1st Prize Rs.50000/- 581770 |
| 2nd Prize Rs.7000/- 48480 | 2nd Prize Rs.7000/- 30332 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14107 27602 49161 51771 56664 | 28250 33129 44479 49887 51363 |
| 59846 81577 92026 93899 96589 | 61512 65241 65533 66088 71677 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1106 1319 1963 3651 4870 6299 6878 | 1005 2376 2481 2894 3898 3957 5538 |
| 7172 7619 9423 | 6742 8046 9011 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0830 2088 2194 2894 3098 3833 4603 | 0684 1826 3977 4000 7471 8265 8642 |
| 4940 6929 7443 | 9778 9818 9911 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0143 1800 3330 4462 5806 7085 8699 | 0066 1251 3013 4986 5725 7406 8863 |
| 0170 1801 3338 4531 5812 7223 8923 | 0219 1385 3212 5002 5728 7622 8988 |
| 0412 1872 3386 4543 5825 7296 9275 | 0343 1601 3363 5007 5775 7734 9141 |
| 0606 1889 3592 4561 5859 7448 9418 | 0434 1765 3648 5040 5787 7784 9144 |
| 0669 1975 3741 4594 6023 7562 9508 | 0456 1802 3660 5179 5798 7850 9331 |
| 0734 2062 3810 4790 6038 7764 9597 | 0525 1857 3756 5193 5888 8001 9391 |
| 1150 2116 3868 5121 6161 7875 9618 | 0530 2069 3780 5223 5924 8047 9426 |
| 1275 2415 3962 5168 6248 8068 9939 | 0671 2074 3975 5227 6278 8093 9604 |
| 1354 2531 4001 5328 6481 8114 9949 | 0698 2112 4090 5302 6442 8151 9767 |
| 1375 2600 4069 5383 6618 8156 9960 | 0765 2219 4295 5306 6528 8193 9825 |
| 1530 2688 4179 5402 6652 8226 | 0826 2302 4495 5314 6573 8435 |
| 1533 2751 4229 5412 6659 8361 | 0827 2348 4542 5379 7017 8586 |
| 1585 2772 4350 5516 6723 8363 | 0829 2409 4823 5499 7026 8591 |
| 1596 3204 4374 5574 6728 8407 | 0930 2468 4857 5685 7069 8681 |
| 1609 3316 4383 5625 6810 8412 | 1009 2580 4946 5718 7185 8845 |

**NALLANERAM MANI EFFORT SUNDAY**
DrawDate on:28/08/22

| DAY - NALLANERAM SERIES Dr No:149 | DAY - MANI SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.50000/- 659323 | 1st Prize Rs.50000/- 889780 |
| 2nd Prize Rs.7000/- 51198 | 2nd Prize Rs.7000/- 64789 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00820 25076 30877 38088 50923 | 14062 19900 21299 25555 28886 |
| 66781 73958 77209 83237 92775 | 43860 72984 74623 76216 98150 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0153 0217 2447 2913 3247 3407 5977 | 1264 2139 2687 3026 3210 6152 7439 |
| 6268 6538 8510 | 7483 7871 8067 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0283 0423 2656 2765 3519 5402 6394 | 1910 2082 3233 3318 4864 6344 6591 |
| 6826 7553 8529 | 7240 8382 9274 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0311 1233 2822 4073 6053 7256 9267 | 0091 1776 3273 4134 4956 7081 8897 |
| 0458 1269 2825 4242 6154 7321 9301 | 0129 1975 3313 4140 4962 7235 8949 |
| 0466 1296 2861 4530 6217 7390 9461 | 0324 2004 3322 4312 5014 7260 8952 |
| 0663 1299 2938 4664 6238 7523 9627 | 0376 2064 3336 4475 5033 7504 9219 |
| 0766 1527 3142 4802 6489 7528 9783 | 0469 2167 3396 4555 5054 7570 9279 |
| 0839 2033 3317 4858 6533 7669 9842 | 0528 2221 3491 4556 5064 7637 9297 |
| 0898 2121 3351 5275 6551 7749 9884 | 0558 2426 3549 4612 5179 7643 9462 |
| 0910 2253 3415 5424 6682 8043 9965 | 0646 2441 3773 4651 5428 7725 9465 |
| 0969 2272 3441 5486 6746 8373 9967 | 0981 2607 3801 4662 5597 7837 9481 |
| 0971 2296 3472 5553 6854 8481 9976 | 1183 2627 3822 4763 5603 7846 9782 |
| 0972 2431 3619 5685 6906 8543 | 1350 2655 3835 4788 5994 7984 |
| 0996 2462 3849 5749 6993 8601 | 1357 2657 3838 4805 6147 8043 |
| 1175 2684 3876 5784 7013 8862 | 1522 2658 3869 4811 6701 8273 |
| 1187 2800 3904 5884 7066 9080 | 1623 3033 3944 4847 6853 8797 |
| 1190 2810 3948 5993 7128 9183 | 1686 3066 4104 4883 6966 8826 |

**KUMARAN VISHNU THUNDER SUNDAY**
DrawDate on:28/08/22

| DAY - KUMARAN SERIES Dr No:149 | DAY - VISHNU SERIES Dr No:149 |
|---|---|
| 1st Prize Rs.50000/- 934999 | 1st Prize Rs.50000/- 468823 |
| 2nd Prize Rs.7000/- 64789 | 2nd Prize Rs.7000/- 78726 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 01326 10820 27476 46159 48130 | 16152 25602 37158 53728 56187 |
| 59668 65788 72076 90291 96842 | 70807 82724 83909 91385 95233 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0037 0503 2716 4320 5586 6164 8094 | 2717 4231 5814 5956 6495 7474 7735 |
| 8560 8691 8799 | 7909 9280 9731 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0772 1304 2986 3338 4105 6459 8352 | 0722 0768 1329 1951 2324 5965 6586 |
| 9448 9721 9820 | 7382 7397 8779 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0043 2047 3380 4970 6416 7597 8822 | 0103 1572 3143 4632 5933 6981 8315 |
| 0173 2072 3436 5105 6439 7615 8859 | 0142 1717 3201 4796 5991 7110 8722 |
| 0206 2134 3468 5125 6822 7655 8954 | 0186 1818 3390 4916 6030 7192 8777 |
| 0236 2145 3492 5130 6836 7896 9294 | 0355 1970 3496 4939 6037 7226 8858 |
| 0237 2234 3559 5159 6840 7928 9389 | 0370 2119 3551 5011 6055 7559 9039 |
| 0412 2558 3630 5204 6916 8044 9444 | 0509 2156 3553 5070 6071 7575 9069 |
| 0437 2649 3728 5248 7094 8077 9521 | 0541 2274 3764 5195 6358 7646 9086 |
| 0461 2866 3731 5267 7121 8107 9534 | 0680 2402 4045 5231 6384 7827 9373 |
| 0523 2994 3856 5278 7189 8129 9569 | 0692 2424 4201 5293 6447 7864 9445 |
| 0554 2997 4330 5649 7251 8218 9664 | 0783 2427 4225 5310 6522 7958 9792 |
| 0698 3039 4335 5680 7270 8237 | 0794 2461 4299 5332 6538 8106 |
| 0768 3086 4476 5846 7285 8466 | 1065 2667 4305 5449 6606 8187 |
| 1192 3127 4520 5951 7377 8469 | 1359 2794 4325 5506 6673 8222 |
| 1475 3150 4581 6152 7398 8480 | 1443 2914 4347 5676 6887 8226 |
| 1554 3376 4845 6259 7510 8711 | 1512 2942 4465 5841 6916 8241 |

**SWARNALAXMI LION RUBY SUNDAY**
DrawDate on:28/08/22

| SWARNALAXMI SERIES Dr No:149 | DAY - LION SERIES Dr No:8 |
|---|---|
| 1st Prize Rs.50000/- 782276 | 1st Prize Rs.50000/- 946235 |
| 2nd Prize Rs.7000/- 93242 | 2nd Prize Rs.7000/- 13833 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14268 25783 36157 47547 58965 | 13364 24548 35577 46983 57654 |
| 69850 71540 82428 82997 93734 | 68643 79584 79795 81503 92416 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0309 1193 2155 2695 3701 5118 7307 | 0242 2033 2086 5250 5541 5622 6224 |
| 7717 8393 8631 | 7426 7564 7936 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0606 0901 1421 3374 3406 3555 5146 | 0784 1073 1204 1249 1283 1584 2148 |
| 7477 8615 9133 | 6914 8684 9202 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0035 2218 3450 4691 6353 7572 8937 | 0167 1523 2926 4137 5847 6737 8559 |
| 0122 2396 3547 4977 6456 7785 8998 | 0200 1566 2950 4175 5928 6752 8711 |
| 0235 2496 3598 5093 6807 8048 9129 | 0253 1578 3102 4187 5951 6837 8973 |
| 0262 2543 3605 5309 6817 8074 9186 | 0338 1777 3130 4274 5987 6883 9120 |
| 0275 2582 3640 5312 6906 8122 9331 | 0412 1831 3267 4482 6040 6910 9190 |
| 0353 2719 3659 5325 6959 8179 9428 | 0526 1985 3352 4735 6125 7184 9197 |
| 0387 2804 3683 5459 6962 8227 9519 | 0529 1987 3662 4786 6135 7252 9473 |
| 0461 2818 3693 5534 7080 8267 9648 | 0756 2045 3699 4903 6208 7384 9476 |
| 0627 2888 3823 5587 7133 8499 9907 | 0957 2255 3864 5239 6300 7768 9826 |
| 1556 2978 3920 5734 7166 8506 9991 | 0976 2364 3950 5288 6412 7820 9911 |
| 1588 2991 3956 6028 7418 8522 | 1025 2426 4006 5339 6535 7865 |
| 2014 3094 3991 6162 7420 8599 | 1070 2479 4060 5427 6608 8102 |
| 2112 3157 4179 6164 7431 8609 | 1138 2779 4066 5456 6657 8126 |
| 2147 3158 4360 6270 7473 8634 | 1378 2876 4081 5688 6699 8225 |
| 2148 3308 4681 6304 7541 8869 | 1417 2920 4089 5841 6727 8383 |

# అక్టోబర్ 17

≫నామాచేసారని దుయ్యబట్టారు. ఇక తాజాగా జరిగిన సిడబ్ల్యుసమావేశంలో ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేనెల 22వ తేదీ ప్రకటిస్తారని, అభ్యర్థులు తమ నామినేషన్లను అక్టోబరు 8వ తేదీలోపు విత్‌డ్రాచేసుకోవాల్సి ఉంటుందని వర్కింగ్‌కమిటీ ప్రకటించింది. అలాగే వచ్చేనెల 4వ తేదీ దేశరాజధాని ఢిల్లీలో మెహంగాయ్‌పర్ హల్లాబోల్ ర్యాలీని నిర్వహించదలిచినట్లు తెలిపారు. కన్యాకుమారినుంచి జమ్ముకాశ్మీర్‌వరకూ భారత్‌జోడో యాత్రను వచ్చేనెల ఏడవ తేదీనుంచి ప్రారంభించనున్నట్లు ప్రకటించింది. అత్యున్నత స్థాయి పదవుల్లోని కాంగ్రెస్ నేతల రాజీనామాలు ఇటీవల పార్టీని కలవరపాటుకు గురిచేసాయి. కపిల్‌శిబాల్, అశ్వినికుమార్, ఇపుడు గులామ్‌నబీ ఆజాద్ వంటి వారి రాజీనామాలు పార్టీపై ప్రభావంచూపుతాయని నేతల అంచనా. గత ఏడాది అక్టోబరులోనే పార్టీ అధ్యక్షపదవికి 2022 ఆగస్టు 21వ తేదీకాని లేదా సెప్టెంబరు 20వ తేదీ నిర్వహిస్తామని ప్రకటించిన సంగతి తెలిసిందే. అందుకు అనుగుణంగానే నోటిఫికేషన్‌ను కూడా వెలువరించింది.


# టారిఫ్‌లో ఎలాంటి మార్పులు లేవు

## దుష్ప్రచారాన్ని నమ్మవద్దన్న విద్యుత్ శాఖ

**విశాఖపట్నం, ఆగస్టు 28, ప్రభాతవార్త:** చవితి ఉత్సవాల పందిళ్ళకు విద్యుత్ ఖర్చులు పెరిగాయంటూ జరుగుతున్న దుష్ప్రచారాన్ని నమ్మవద్దని గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులకు, భక్తులకు, నిర్వాహకులకు విద్యుత్ శాఖ విజ్ఞప్తిచేసింది. ఈమేరకు ఆంధ్రప్రదేశ్ తూర్పు, దక్షిణ, మధ్య ప్రాంత పంపిణీ సంస్థల సిఎండిలు కె.సంతోష రావు, జె.పద్మాజనార్ధనరెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో విడుదల చేశారు. వినాయక మండపాలకు తాత్కాలిక విద్యుత్ టారిఫ్‌ను పెంచలేదని, పైగా గతంలో 250 వాట్స్‌కి కూడా రూ. 1000 తీసుకునేవారని, కానీ ఇప్పుడు రూ. 750గా నిర్ణయించామన్నారు.

**అప్పట్నుంచీ అవే చార్జీలు :**

రాష్ట్రవ్యాప్తంగా వినాయక మండపాలకు 2014 నుంచి అమలులో ఉన్న టారిఫ్ ప్రకారం 500 వాట్స్‌కి రూ.1000, 1000 వాట్స్‌కి రూ. 2250, 1500 వాట్స్‌కి రూ. 3000, 2000 వాట్స్‌కి రూ. 3,750, 2500 వాట్స్‌కి 4,550, 3000 వాట్స్‌కి రూ. 5,250, 3,500 వాట్స్‌కి రూ. 6,000, 4000 వాట్స్‌కి రూ. 6,750, 5000 వాట్స్‌కి రూ. 8,250, 6000 వాట్స్‌కి రూ. 9750, 10000 వాట్స్‌కి రూ. 15750 చొప్పున చెల్లించి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లను తీసుకోవాలని సూచించారు. విద్యుత్ శాఖ నిబంధనల మేరకు ఈ కనెక్షన్ల ద్వారా పది రోజులపాటు విద్యుత్‌ను వినియోగించుకోవచ్చని సిఎండిలు తెలిపారు. విద్యుత్‌శాఖ సిబ్బంది మండ పాల వద్ద అందుబాటులో ఉంటారని, ఏ ఇబ్బంది కలిగినా టోల్ ఫ్రీ నెంబర్ 1912కు ఫోన్ చేయాలని వారు కోరారు.



## కరోనా సమాచారం

**ప్రపంచంలో**

**మొత్తం బాధితులు 60.57 కోట్లు**
**మరణాలు-64.87 లక్షలు**

**దేశంలో**

**తాజా కేసులు - 9436**
**మరణాలు - 157**

**తెలంగాణలో**

**తాజా కేసులు- 175**
**మృతులు -0**

# సూపర్ ట్విన్ టవర్లు నేలమట్టం

≫ కూల్చివేతలో ఎట్టకేలకు సూపర్‌టెక్ ఎమరాల్డ్‌కోర్టు నివాసితులే నెగ్గారు. సెక్టార్ 93ఎలో రియాల్టర్‌కు, సొసైటీ నివాసితులకు మధ్య సుదీర్ఘ పోరాటం కొనసాగింది. పేలుడు సామగ్రి అమర్చేందుకు సుమారు ఏడువేలకుపైగా రంధ్రాలు చేసారు. 20వేల సర్క్యూట్లను కూడా అమర్చారు. ఈ విధానంలో టవర్లు నేరుగా జలపాతం తరహాలో కూలిపోయేవిధంగా కాంట్రాక్టు ఏజెన్సీ ఏర్పాట్లుచేసింది. పరిసరాల్లోని ఏడువేల మంది నివాసితులను ఆప్రాంతంనుంచి తరలించారు. గ్యాస్, విద్యుత్‌సరఫరా పరిసరాల భవంతులకు కూడా నిలిపివేసారు. సాయంత్రం నాలుగు గంటలకు మళ్లీ పునరుద్ధరించారు. సాయంత్రం 5.30 గంటలనుంచే నివాసితులను మళ్లీ లోనికి ఆహ్వానించారు. ఇళ్లల్లో ఉన్నప్పటికీ నివాసితులు మాస్క్‌లుధరించాలని సూచించారు. భారీ ఎత్తున లేచిన దుమ్ముధూళికి శ్వాసకోశ వ్యాధులున్న నివాసితులు మరిన్ని జాగ్రత్తలు పాటించాలని కోరారు. గ్రేటర్ నోయిడా ఎక్స్‌ప్రెస్‌వేపై వాహనాలను కూడా ఆదివారం ఉదయంనుంచే నిలిపివేసారు. 30 నిమిషాలపాటు మరింత కట్టుదిట్టంగా వాహనాలను కట్టడిచేసారు. కూల్చివేతకు 15 నిమిషాల ముందునుంచే అంటే 2.15 గంటలనుంచి 2.45 గంటలమధ్యలో కూల్చివేతను విజయవంతంగా ముగించారు. ఈ రెండు సూపర్‌టెక్ ట్విన్ టవర్లకు సమీపంలోనే ఎనిమిది మీటర్ల ఎత్తున్న టవర్లు కూడా ఉన్నాయి. మరికొన్ని 12 మీటర్లపరిధిలోకూడా ఉన్నాయి. వీటన్నింటినీ ప్రత్యేక కార్పెట్ వేసి దుమ్ముపడకుండా జాగ్రత్తలుచేసుకున్నారు. ఆదివారం మొత్తం ఈప్రాంతాన్ని నోప్లై జోన్‌గా ప్రకటించారు. ఈ కూల్చివేత కసరత్తులకు రూ.100 కోట్ల బీమాపాలసీకూడాతీసుకున్నారు. సమీపంలోని భవనాలకు ఎలాంటి దెబ్బ తగిలినా బీమా కవరేజి వర్తిస్తుంది. ప్రీమియం ఇతర ఖర్చులు సూపర్‌టెక్‌సంస్థ భరించింది. కూల్చివేత కాంట్రాక్టు ఏజెన్సీకి 20 కోట్ల వ్యయం అయింది. ఈ ట్విన్ టవర్ల కూల్చివేత వల్ల తమ సంస్థకు రూ.500 కోట్లు నష్టం వాటిల్లిందని సూపర్‌టెక్ సంస్థ యజమాని ఆర్‌కె ఆరోరా వెల్లడించారు. 100 మీటర్ల పొడవైన ట్విన్ టవర్లు అపెక్స్, సియేన్‌ను కోర్టు ఉత్తర్వులమేరకు కూల్చివేసారని, గ్రేటర్‌నోయిడా కార్పొరేషన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కూల్చివేత కారణంగా తమకు రూ.500 కోట్లు నష్టం వాటిల్లిందని యజమాని వివరించారు. భూసేకరణ, నిర్మాణ వ్యయం, అధికారులకు చెల్లించిన ఛార్జిలు, వివిధ అనుమతులకు అయిన ఖర్చు, బ్యాంకులకు చెల్లించిన వడ్డీ, 12శాతం వడ్డీతో బయ్యర్లకు తిరిగి చెల్లించడం వంటి వాటన్నింటితో కలిపి మాకు రూ.500కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపారు. ఈ రెండు ట్విన్ టవర్లలోను మొత్తం 900కిపైగా అపార్టుమెంట్లునిర్మించే ప్రాజెక్టును సూపర్‌టెక్‌సంస్థ చేపట్టింది. ప్రస్తుత మార్కెట్ విలువలప్రకారంచూస్తే రూ.700 కోట్లవరకూ ఉంటుందని తేలింది. ఎమరాల్డ్‌కోర్టులో 15 నివాసిత టవర్లు ఉన్నాయి. ప్రతి ఒక్కదాంట్లోను 44 అపార్టుమెంట్లు ఉన్నాయి. సుమారు 2500 మంది నివాసితులు 1200కిపైగా వాహనాలుంటాయి. కూల్చివేతకు సంబంధించి ఎమరాల్డ్‌సొసైటీ ఆధ్వర్యంలో ఏడుగురుసభ్యులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటుచేసారు. ఎస్‌టిఎఫ్‌తోపాటు ప్రతి 15 టవర్లకు ఒక కెప్టెన్‌ను ఏర్పాటుచేసారు. ఉదయం ఏడు గంటలకల్లా మొత్తం నివాసితులందరినీ ఖాళీచేయించారు. 2009నుంచి నిర్మాణంలో ఉంది. దేశరాజధానికి సమీపంలో నోయిడాలోని సెక్టార్ 93ఎలో వీటి నిర్మాణం జరిగింది. సుమారు 500 మంది పోలీసులనను నియమించారు. ట్రాఫిక్ సిబ్బందికూడా ట్విన్‌టవర్ల ప్రాంతానికి చేరుకున్నారు. ప్రాదేశిక సాయుధ కానిస్టేబుళ్లు కూడా కూల్చివేతసమయానికి వచ్చారు.

**ట్విన్‌టవర్లకూల్చివేత పరిశ్రమకు గుణపాఠం**

సూపర్‌టెక్ ట్విన్‌టవర్ల కూల్చివేత రియాల్టీ రంగంలోని అందరికీ ఒక గుణపాఠం వంటిదని, బిల్డింగ్ నిబంధనలు ఉల్లంఘిస్తే అందుకు మూల్యం చెల్లించాల్సి ఉంటుందని తెలిసి వస్తుందని పరిశ్రమనిపుణులు చెపుతున్నారు. రియల్‌ఎస్టేట్ రెగ్యులేషన్ అండ్ డెవలప్‌మెంట్ చట్టం 2016 ప్రకారం చూస్తే ఉల్లంఘనులపై మరిన్ని కఠిన చర్యలు తీసుకునేందుకు దోహదంచేస్తూ కస్టమర్ల శ్రేయస్సును పరిరక్షిస్తుందని తెలిపారు. అలాగే సొసైటీలో ఈ ట్విన్ టవర్ల బయ్యర్లు సంతోషం వ్యక్తంచేస్తూ బిల్డర్ల అహంకారాన్ని కూడా ధ్వంసంచేసిందని పేర్కొన్నారు. సూపర్‌టెక్ టవర్ల పరంగా ఫోరమ్ ఫర్ పీపుల్స్ కలెక్టివ్ ఎఫర్ట్స్ ఈ వ్యవహారంలో కీలకపాత్రపోషించింది. రేరా అమలుపై తుదివరకూ పోరాటంచేసింది.

**55వేల టన్నుల శిథిలాలు**

నోయిడా సూపర్‌టెక్ ట్విన్ టవర్లు ఎపెక్స్, సియానే కూల్చివేతల వల్ల 55వేల టన్నుల శిథిలాలు వచ్చాయని, ఇపుడు వీటన్నింటినీ తరలించడమే నోయిడా అధికారులకు పెద్ద సమస్యగా మారుతుందని అంచనా. ఈ శిథిలాలన్నింటినీ తరలించేందుకు కనీసం మూడునెలలు పడుతుందని అంచనా. ఎంపికచేసిన ప్రాంతాలకు ఈ కూల్చివేత శిథిలాలను తరలిస్తారు. శ్వాసకోశవ్యాధులున్నవారు, చిన్నపిల్లలు, ఇతరత్రా అస్వస్థతతో ఉన్నవారు ఈప్రాంతాల్లో తిరగడం మరికొన్ని రోజులు మానుకోవాలని వైద్యరంగ నిపుణులు సూచించారు.

## వారం - వర్జ్యం

**29-8-2022 సోమవారం**
శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
భాద్రపద మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
విదియ మ.2-04; ఉత్తర రా.11-02
శేష వర్జ్యం ఉ.7-12
రా.కా.ఉ.7-30 - 9-00 వ
యమగండం ఉ.10-30 ల 12-00 వ
దుర్ముహూర్తం మ.12-24 ల 1-12;
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** దంపతుల మధ్య మనస్పర్థలు. చిరు వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** ఉద్యోగంలో ఒడుదుడుకులు ఉంటాయి. శుభ వార్తలు వింటారు.

**మిథునం:** ఆకస్మిక ఖర్చులు వచ్చి పడతాయి. సంయమనంతో వ్యవహరించండి.

**కర్కాటకం:** స్త్రీలు స్థిరాస్తులు కొనుగోలు. కుటుంబంలో ఐకమత్యం లోపిస్తుంది.

**సింహం:** ప్రతికూలతలు ఏర్పడినా ముఖ్యమైన పనులు సకాలంలో పూర్తి.

**కన్య:** హోల్ సేల్ వ్యాపారులకు లాభం. కుటుంబ బాధ్యతలు తీరుతాయి.

**తుల:** వృత్తి వ్యాపారస్తులకు పోటీ ఉంటుంది. కుటుంబ గౌరవం పెంపొందుతుంది.

**వృశ్చికం:** ప్రత్యర్థుల వ్యూహాలను చాకచక్యంతో ఎదుర్కొంటారు. గృహ యోగం.

**ధనుస్సు:** సామాన్యంగా ఉంటుంది. అనుకోని సంఘటనలు జరుగుతాయి.

**మకరం:** వృద్ధుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహిస్తారు. సాహస నిర్ణయాలు తీసుకుంటారు.

**కుంభం:** ఉద్యోగ ప్రయత్నం ఫలిస్తుంది. వివాదాలకు దూరంగా వుండండి.

**మీనం:** భూ వివాదాలు తీరి లబ్ధి పొందుతారు. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

- **పాలకుర్తి సంతోష్ శర్మ**, విజయపురి కాలనీ, హైదరాబాద్

# శ్రీవారి కళ్యాణకట్టలో విజిలెన్స్ కలకలం!






## పిచ్చుకపై బ్రహ్మాస్త్రమంటూ విమర్శలు

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** అఖిలాండకోట 'బ్రహ్మాండనాయకుడు...కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రియభక్తులు మొక్కుబడుల్లో భాగమైన ముడుపులు (తల నీలాలు)చెల్లించే కల్యాణకట్టలో దాదాపు దశాబ్ద కాలం తరువాత టిటిడి విజిలెన్స్ విభాగం మెరుపు దాడులతో కలకలం రేగింది.కల్యాణకట్టలో విధులు నిర్వహించే కొందరు శాశ్వత ఉద్యోగులైన క్షురకుల తోబాటు పీస్‌రేట్ క్షురకులు భక్తుల నుంచి డబ్బులు డిమాండ్‌చేస్తున్నారనే ఆరోపణల ఫిర్యాదులతో విజిలెన్స్ వింగ్ ఈ దాడులు కొనసాగించిందని చర్చసాగుతున్నా, టిటిడిలో పెద్దపెద్ద అవినీతి తిమింగలాలను వదలి పిచ్చుకపై బ్రహ్మాస్త్రంలా భక్తులు ప్రియంగా సమర్పించుకునే యాభై, వంద రూపాయలకు క్షురకులపై విజిలెన్స్ దాడులు చేయడంపై టిటిడి కల్యాణకట్టవర్గాలు పెదవివిరుస్తున్నాయి. అయితే తిరుమలకు వచ్చిన భక్తులు తమ మొక్కుబడుల్లో భాగంగా తలనీలాలు సమర్పించడం పూర్తిగా ఉచితం చేస్తూ 2013లోనే అప్పటి టిటిడి ఇఓ డాక్టర్ దొండపాటి సాంబశివరావు, పాలకమండలి చర్యలు చేపట్టింది. అప్పటివరకు టోకెన్ల రూపంలో కొంత నగదు వసూలుచేస్తున్న టిటిడి ఆ తరువాత పూర్తిగా ఉచితంచేసింది. అప్పట్లోనే కల్యాణకట్టపై వచ్చిన ఆరోపణలు, ఫిర్యాదులపై ఏకంగా టిటిడి ఇఓనే స్పందించి చర్యలు చేపట్టారు. క్షురకులు డబ్బులు డిమాండ్ చేయడానికి ఫుల్‌స్టాప్ పెట్టారు. అయితే కొంత మంది భక్తులు ప్రియంగా శ్రీవారి కానుకగా క్షురకులకు తమ ఇష్టంగానే ఇస్తూవస్తున్నారనేది జగమెరిగిన సత్యం. ఉచితంగా తలనీలాలు తీసే క్షురకులు కొందరు డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఫిర్యాదుతో టిటిడి అధికారులు స్పందించి విజిలెన్స్‌వింగ్‌కు ఆదేశించారు. దీంతో విజిలెన్స్ వింగ్ ఏవిఎస్ఓ పద్మనాభన్ కల్యాణకట్టపై గత రెండురోజులుగా మెరుపుదాడులు చేశారు.

ఈ దాడుల్లో శాశ్వత క్షురక ఉద్యోగి ఒకరు, మరో ముగ్గురు పీస్‌రేట్ క్షురకుల వద్ద లాకర్‌లో కొంత నగదు పట్టుబడింది. దీంతో విజిలెన్స్‌వింగ్ మరింత లోతుగా విచారణ సాగించి దీనివెనుక ఉన్న పై అధికారుల వత్తాసు ఆరా తీస్తున్నారు. నేడు సోమవారం కల్యాణకట్టలో అక్రమాలపై మరింత నిజాలు వెలుగుచూసే అవకాశం వుంది.

**ఉచిత సేవలైనా డబ్బులు తీసుకోవడం నేరమే**

దేశవిదేశాల్లో ఉన్న శ్రీవారి భక్తులు తమకు ఏదైనా కష్టం కలిగినా, తాము కోరిన కోర్కెలు తీరిన తరువాత, తమకష్టాలు గట్టెక్కిన వెంటనే స్వామివారిపై భక్తివిశ్వాసాలతో వెంకన్న భక్తులు తలనీలాలు సమర్పించుకోవడం అనాదిగా వస్తోంది. ఇందుకు తిరుమలలో టిటిడి కల్యాణకట్ట భవనాన్ని నడుపుతోంది. భక్తులు సమర్పించే తలనీలాలు టిటిడికి ఆదాయం కూడా సమకూరుతుంది. దీంతో తలనీలాలు తీయడం పూర్తిగా ఉచితం చేసింది. భక్తుల తలనీలాలు తీసేందుకు తిరుమలలోని కల్యాణ కట్టలో సేవాభావంతో విధులు నిర్వహించేందుకు టిటిడి శాశ్వత క్షురక ఉద్యోగులు సుమారు 300 మంది వరకు, వీరితోబాటు సహకారంగా 900 మంది వరకు పీస్‌రేట్ క్షురకులు పనిచేస్తున్నారు. తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్యను బట్టి మూడు షిఫ్టుల్లో ప్రధాన కల్యాణకట్టతోబాటు పదివరకు ఉన్న మినీకల్యాణకట్టల్లో క్షురకులు విధులు నిర్వహిస్తుంటారు.

ఇక్కడ ఉచితంగానే తలనీలాలు తీసేందుకు టోకెన్, బ్లేడు అందించే టిటిడి చివరకు క్షురకులకు కొందరు భక్తులు ప్రియంగా కొంత నగదు ఇస్తుంటారు. దీన్ని ఏకంగా కొందరు క్షుర కులు డిమాండ్ చేస్తున్నారనేది ఆరోపణలు. ఈ ఫిర్యాదులపై దశాబ్దకాలం తరువాత మళ్లీ టిటిడి ఇప్పుడు చర్యలు తీసుకుని కల్యాణకట్టపై విజి లెన్స్‌తో దాడులు చేపట్టింది. మొత్తంమీద ఐదు మంది క్షురకులు విజిలెన్స్‌వింగ్ అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టడం కల్యాణకట్ట ఉద్యోగుల్లో అంతర్మథనం మొదలైంది. ఈ వ్యవహారం ఎంతవరకు దారితీస్తుందనేది విజిలెన్స్‌వింగ్ వెల్లడించే విషయాలపై ఆధారపడి ఉంది.

### ముఖ ఆధారిత హాజరు

# అన్ని ప్రభుత్వ శాఖల్లో అమలు

## రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్ససత్యనారాయణ



**సచివాలయం ఆగస్టు28, ప్రభాతవార్త:** ముఖ ఆధారిత హాజరు విధానం ఇకపై రాష్ట్ర ప్రభుత్వం లోని అన్ని శాఖల్లో అమలు చేస్తామని రాష్ట్ర ఉన్నత విద్యా శాఖమంత్రి బొత్స సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఛలో విజయవాడ కార్యక్రమాన్ని వెనక్కి తీసుకోవాలని సీఎం ఇంటి ముట్టడి లాంటి ఆలోచనలు చేయకుండా ఉంటే మంచిదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులు వారి డిమాండ్ల కోసం దర్నాలు, నిరసనలు తెలపవచ్చు గాని ప్రజలకు ప్రభుత్వాలకు ఇబ్బంది కలిగేలా ప్రవర్తించడం సరికాదన్నారు. సీపీఎస్‌కు సంబంధించి రద్దు చేయడం సాధ్యం కాదని దానికి బదులుగా కొత్త స్కీము ప్రతిపాదించామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కొత్త విధానం సీపీఎస్ కంటే మెరుగ్గాఉందని ఐనప్పటికి ఉద్యోగ సంఘాల నాయకులు సీపీఎస్ రద్దు చేయాల్సిందేనని పట్టు పట్టడం సరికాదన్నారు.

పాత పెన్షన్ విధానం కొన సాగించాలంటే చాలా విధాలుగా సాంకేతిక ఇబ్బం దులు ఎదురవుతాయని వివరించారు. ఇప్పటికే సెప్టెంబరు 5న ఉపాధ్యాయదినోత్సవం సందర్భంగా రాష్ట్ర విద్యాశాఖ కొన్ని నూతనకార్యక్రమాలను పాఠశాలల్లో నిర్వహించాల్సిందిగా సూచించామన్నారు. ఛలో విజయవాడ, సిఎం ఇంటిముట్టడివిరమించుకుని ప్రభుత్వం సూచించిన కార్యక్రమాలను నిర్వహించాలని కోరారు. ఉద్యోగులకు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి తెలిసికూడా పలు డిమాండ్లు చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. కోవిడ్ కారణంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో వ్యయం చేసి చాలామంది ఆరోగ్యాలను కాపాడామని అందువలన ప్రభుత్వం విడతల వారీగా ఉద్యోగుల సమస్యలను పరిష్కరిస్తామని వివరించారు. కొందరు ఉద్యోగులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా కొన్ని పార్టీలకు వంత పలుకుతూ రాష్ట్ర ప్రభుత్వంలో అలజడులు తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారని వివరించారు.

## కొండపై మోస్తరుగా భక్తులు

**తిరుమల, ఆగస్టు 28 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం ఆదివారం ఏనడుకొండలపై భక్తుల రద్దీ మోస్తరుగా ఉంది. ఆదివారం ఉదయానికి 28 కంపార్టుమెంట్లలో భక్తులు ఉండగా సర్వదర్శనానికి 12గంటలు సమయం కేటాయించారు. ఈ రద్దీ సాయంత్రానికి మోస్తరుగా ఉండటంతో భక్తులు సర్వదర్శనానికి వైకుంఠం కంపార్టుమెంట్లకే పరిమితమయ్యారు. సాయంత్రానికి భక్తుల రద్దీ నామమాత్రంగా ఉంది.సర్వదర్శనానికి 12గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశదర్శనాలకు మూడు గంటలు సమయం పడుతుంది. సాయంత్రం వరకు 51వేలమంది భక్తులకు మహా లఘు దర్శనం చేయించారు. కాగా సాయంత్రం తిరుమలలో మోస్తరుగా వర్షం కురిసింది.

# కొత్తవారితో ఉత్సవాల నిర్వహణ కష్టం

## మా ఉద్యోగులను మాకు బదలీ చేయండి: ఎంఎల్ఏ

**శ్రీకాళహస్తి, ఆగస్టు 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ప్రతి నెల ఓ ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. అలాగే నిత్యం కాలసర్పదోష నివారణ పూజలతో వేలాది మంది భక్తులకు సేవలందించాల్సిన బాధ్యత దేవస్థానంపై ఉంది. ఇక్కడి ఆచార వ్యవహారాలు భిన్నంగా ఉంటాయి.ఇక తిరుపతి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రంగా దేశ విదేశాల నుంచి భక్తులు తండోపతండాలుగా వస్తున్నారు.అంతేకాక తిరుమలేశుని దర్శనానికి వచ్చే విఐపిలకు సేవలందించాల్సి ఉందని శాసనసభ్యుని అభ్యర్థన మేరకు ఆలయ కార్యనిర్వాహణాధికారి వికె సాగర్‌బాబు గత నెల 12వ తేదిన దేవాదాయశాఖ కమిషనర్‌కు అభ్యర్థన పంపారు. ఇక్కడ పని చేస్తూ ఇతర దేవాలయాలకు బదిలి అయిన ఉద్యోగులను తిరిగి శ్రీకాళహస్తీశ్వరాలయానికి బదిలి చేయాలని ఓ వైపు శాసనసభ్యుడు మరో వైపు ఆలయ ఇఓ విన్నవించారు. అయితే కొందరు ఉద్యోగులను వివిధ కారణాలతో తిరిగి పంపుతున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం అందిన సమాచారం మేరకు గతంలో శ్రీశైలంకు బదిలి అయిన శ్రీకాళహస్తీశ్వరాలయ దేవస్థానం కుచెందిన ఉద్యోగులు రమాదేవి, ఝాన్సిలను వితంతువులని తిరిగి శ్రీకాళహస్తికి బదలి చేసారు. అలాగే శ్రీకాళహస్తి నుంచి కోమలి అనే ఉద్యోగిని శ్రీశైలంకు బదిలి చేసారు. కాణిపాకం దేవస్థానంకు రవి అనే ఉద్యోగిని బదలి చేసారు. కాగా కాణిపాకంనుంచి వెంకటేశ్వరరావు అనే ఉద్యోగిని శ్రీశైలంకుబదలి చేసారు. అయితే శ్రీకాళహస్తి శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి, దేవస్థానం ఇఓ వికె సాగర్‌బాబులు ఇక్కడి ఆచార వ్యవహారాలు, పూజా విధానాలు భిన్నంగా ఉంటాయి. ఇక్కడ కొత్త ఉద్యోగులకు విధులు నిర్వహించటం కష్టంగా ఉందంటూ తిరిగి ఇక్కడ నుంచి సాధారణ బదిలీల్లో శ్రీశైలంకు బదిలి చేసిన ఎఇఓ ఏకె ధనపాల్,పర్యవేక్షకులు విజయసారధి,సి.నాగభూషణం, జూనియర్ అసిస్టెంట్ ఎం.హరిబాబు,ఎన్ సుదర్శనం,కె.షణ్ముగం, పి.వెంకటముని, బి.నాగభూషణంనాయక్‌ను తిరిగిపంపాలని కోరుతూ రాతమూలకంగా కమిషనర్ కార్యాలయానికి అభ్యర్థించటం జరిగింది. అయితే కమిషనర్ నుంచి ఎలాంటి స్పందన లేకపోవటంతో స్థానిక నాయకుల మీద స్థానిక ఉద్యోగులు వత్తిడి పెంచుతున్నారు. అయితే త్వరలోనే ఇక్కడ నుంచి బయటి దేవస్థానంకు వెళ్ళిన ఉద్యోగులు పునరాగమనం జరుగుతుందనే ఊహాగానాలు సాగుతున్నాయి.

# వినాయక ఉత్సవాలకు విద్యుత్ వినియోగంలో పాత టారిఫ్!

## తాత్కాలిక విద్యుత్ పెంచలేదు: ఎస్‌పిడిసిఎల్ సిఎండి సంతోషరావు



**తిరుపతి,ఆగస్టు 28ప్రభాతవార్తప్రతినిధి:** ప్రజలు తొలిపండుగగా ఆనందోత్సహాలతో జరుపుకునే వినాయకచవితి ఉత్సవాలరోజుల్లో వినాయక మండపాలకు తాత్కాలిక విద్యుత్ టారిఫ్ పాత విధానమేనని ఏపిఎస్‌పిడిసిఎల్ సిఎండి కె.సంతోషరావు తెలిపారు. వినాయకచవితి సందర్భంగా రాష్ట్రంలోని ప్రజలు వినాయక మండపాలకు తాత్కాలిక విద్యుత్ టారిఫ్ 2014 నుంచే అదే టారిఫ్ అమలవుతోందని అన్నారు. వినాయక విగ్రహాలను ఏర్పాటుచేసే కమిటీలు, భక్తులు విద్యుత్‌శాఖ నిబంధనలకు మేరకు తాత్కాలిక కనెక్షన్‌ను తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. 2014 నుంచి అమలులో ఉన్న టారిఫ్ మేరకు 1000 విద్యుత్‌వాట్స్‌కు 2,400 రూపాయలు, 1,500 వాట్స్‌కు 3,150 రూపాయలు, 2వేల వాట్స్‌కు 3,900రూపాయలు, 2,500వాట్స్‌కు 4,650 రూపాయలు, 3వేల వాట్స్‌కు 5,400 రూపాయలు 3,500 వాట్స్‌కు 6,150, 4వేల వాట్స్‌కు 6,900, 5వేల వాట్స్‌కు 8,400రూపాయలు చెల్లించి తాత్కాలిక విద్యుత్ కనెక్షన్‌లను తీసుకోవాలని సూచించారు. విద్యుత్‌శాఖ నిబంధనల మేరకు ఈ కనెక్షన్‌ల ద్వారా పదిరోజులపాటు విద్యుత్‌ను వినియోగించుకోవచ్చని సిఎండి సంతోషరావు తెలిపారు.

## సొసైటీ సభ్యుల సంక్షేమానికి కృషి చేస్తా

### రైల్వే ఉద్యోగుల సహకార సొసైటీ డైరెక్టర్ లక్ష్మినారాయణ



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28 ప్రభాతవార్త :** దక్షిణ మధ్య రైల్వే సహకార, వినియోగదారుల సొసైటీ సభ్యుల సంక్షేమానికి, అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి, కృషి చేస్తానని, రైల్వే సహకార సొసైటీ డైరెక్టర్‌గా కొత్తగా ఎంపికైన కె.లక్ష్మినారాయణ పేర్కొన్నారు. సహకార సొసైటీ గుంతకల్లు నియోజకవర్గం డైరెక్టర్‌గా పనిచేసిన రంగన్న గత జూన్ మాసంలో పదవీ వివరణ చేశారు. ఈ నెల 25 సొసైటీ అధ్యక్షులు కావూరి మురళీ కృష్ణ అధ్యక్షతన నిర్వహించిన, రైల్వే జోనల్ సహకార సొసైటీ సర్వసభ్య సమావేశంలో పాలకమండలి సభ్యుడిగా, గుంతకల్లు-19 నియోజకవర్గం డైరెక్టర్‌గా లక్ష్మినారాయణను ఎంపిక చేయడంతో పాటు, సొసైటీ అభివృద్ధి సంబంధించిన పలు ప్రతిపాదనను తీర్మానాలను చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు సొసైటీ వర్గాలు తెలిపాయి.

# శివయ్య సన్నిధిలో వారాంతపురద్దీ

## ఆకస్మిక పరిశీలనలు



రాహుకేతుదోష నివారణ పూజల మండపాలను తనిఖీ చేస్తున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,ఆగస్టు 28 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం వారాంతపురద్దీ చోటు చేసుకుంది.శనివారం నుంచి వరుసగా మూడు రోజులు సెలవు కావటంతో రద్దీ పెరుగుతుంది. ఆదివారం భోళాశంకరుని సన్నిధిలో అతిథుల తాకిడి పెరిగింది.ఈ నేపథ్యంలో పూజలు చేయించుకునే భక్తులు ఇబ్బంది పడకుండా ఇఓ వికె సాగర్‌బాబు ఉదయం నుంచి ఆలయంలోని రాహుకేతుదోష పూజలు నిర్వహించే మండపాల్లో పరిశీలనలు జరిపారు. భక్తుల నుంచి పూజలు జరిపి ఎలాంటి సంభావనలు తీసుకోరాదని బలవంతపు వసూళ్ళు ఉండకూడదని హెచ్చరించారు. అధికారులు ఎన్ని హెచ్చరికలు చేస్తున్న దళారిల వ్యవస్థ మారటం లేదు. అయినా తమ వంతు బాధ్యతగా అధికారులు పరిశీలనలు జరుపుతున్నారు. భక్తుల భద్రతపై దృష్టి సారిస్తున్నారు.ఉదయం నుంచి ఇఓ రద్దీ ఎక్కువగా ఉంటే రూ.500లు,రూ.750, రూ.1500 మండపాల్లోనే తిష్టవేసి పర్యవేక్షించారు.రాహుకేతుదోష నివారణ పూజలు 4వేలు జరిగినట్లు దేవస్థానం విడుదల చేసిన సమాచారంలో పేర్కొన్నారు.

**పెరుగుతున్న రాహుకేతు పూజలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం సాయంత్రం దేవస్థానం అందించిన సమాచారం మేరకు 21వేల మంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకున్నట్లు ప్రకటించారు. కాగా రాహుకేతుదోష నివారణ పూజలకు సంబంధించి

## పెరిగిన రాహు కేతుపూజలు

రూ.500ల టిక్కెట్లతో 2214 మంది, రూ.750 టటిక్కెట్లతో 895 మంది, రూ.1500టిక్కెట్లతో 213 మంది, రూ.2500 టిక్కెట్లతో ఆలయం లోపల 218 మంది, రూ.5వేల టిక్కెట్లతో 57 మంది పూజలు జరిపించుకున్నారు. ఇక అభిషేకాలు 78 మంది జరిపించుకోగా 23 మంది మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించుకోగా శనీశ్వర అభిషేకాలు 11 జరిపించుకోగా ప్రసాదాలు సుమారు 21వేలు జరిగినట్లు సమాచారం.అయితే ఆషాఢ మాసం కావటంతో భక్తుల తాకిడి పరిమితంగా ఉంది. దాంతో వచ్చిన భక్తులు సత్వరంగా సుదర్శనం చేసుకుంటున్నారు.

**కట్టడికాని దళారీ వ్యవస్థ:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఓ వైపు ఆలయ ధర్మకర్తల మండలి మరో వైపు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నా దళారీ వ్యవస్త కట్టడి కావటం లేదు. గతంలో లాడ్జిల వారి దళారి వ్యవస్థ నేడు కొత్తగా నియమించిన ధర్మకర్తల మండలి సభ్యులు ప్రత్యేకాహ్వానితులకు పిఏలను నియమించారు.వారు దర్జాగా దొడ్డిదారి దర్శనాలకు తెర తీసారు. దాంతో పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.

ఇక ధర్మకర్తల మండలి సభ్యులుగా నియమించిన మహిళల భర్తలు కొందరు ఆలయంలో పెత్తనం చెలాయించటం ప్రారంభించారు. స్వామి అమ్మవార్ల గర్భగుడి వద్ద తిష్టవేసి తమ పెత్తనం చెలాయిస్తున్నారు. ఆలయంలో పరిపాలనను పర్యవేక్షించటానికి కావాల్సినంత మంది సిబ్బంది ఉండగావీరి పెత్తనం పెచ్చుపెరిగిపోతుంది. దళారీలు పక్కాగా పట్టుబడుతున్నా ఆలయాధికారులు ఎందుకో పోలీసులకు ఫిర్యాదు చేయటానికి చొరవ చూపటం లేదు. దాంతో దళారీల రాజ్యంగా మారింది. దళారీలను కట్టడి చేసేందుకు పోలీసులు ఎంత ప్రయత్నిస్తున్నా ఆలయాధికారుల తీరుతో అమలు జరగటం లేదు.

# గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు మంజూరు చేయాలి

## ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు

**సచివాలయం. ఆగస్టు 28. ప్రభాతవార్త:** గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులందరికీ ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు (ఈహెచ్ఎస్) తక్షణమే మంజూరు చేయాలని ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం ఆంధ్రప్రదేశ్ గ్రామవార్డ్ సచివాలయ ఉద్యోగుల సంక్షేమ సంస్థ (ఎపిజెఎసి అమరావతి అనుబంధం) ఆధ్వర్యంలో ప్రకాశం, బాపట్ల, నెల్లూరు మరియు పలనాడు జిల్లాల సర్వసభ్య సమావేశాన్ని ఒంగోలులోని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డ్రైవర్ల సంఘం భవనంలో రాష్ట్ర అడహక్ జనరల్ సెక్రటరీ వి.ఆర్లయ్య ఆధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో నాలుగు జిల్లాలకు ఏకగ్రీవంగా జిల్లా కమిటీలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎపిజెఎసి అమరావతి ఛైర్మన్ బొప్పరాజు మాట్లాడుతూ గ్రామవార్డు సచివాలయ ఉద్యోగులందరికీ ఎంప్లాయిస్ హెల్త్ కార్డులు (ఈహెచ్ఎస్) తక్షణమే మంజూరు చేయాలన్నారు. సచివాలయంలో పనిచేసే ఉద్యోగులను వారి వారి జాబ్‌చార్ట్ ప్రకారం విధులునిర్వహించేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకొని పని వత్తిడి తగ్గించాలన్నారు. ప్రొబిషన్ డిక్లేర్ కాకముందు మరణించిన గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లింపుతో పాటు ఆ కుటుంబంలో అర్హులైన వారికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం కల్పించాలన్నారు. గ్రామవార్డు సచివాలయంలో పని చేస్తున్న మహిళ సంరక్షణ కార్యదర్శులకి వారికి నచ్చిన డిపార్ట్‌మెంట్‌లో (అనగా ఉమెన్ మరియు ఛైల్డ్ వెల్ఫేర్ లేదా పోలీస్ శాఖ) పని చేసేందుకు ఆప్షన్ వెసులుబాటు కల్పించాలన్నారు. గ్రామవార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు తక్షణమే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. నూతనంగా ఎన్నికైన జిల్లాల కమిటీల సభ్యులకు బొప్పరాజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు కె.సంగీతరావు, కృష్ణమోహన్, వేంకటేశ్వరరెడ్డి, బి.జగదీశ్, వీర బ్రహ్మం, సరోజ్, స్టాలిన్‌బాబు, సభ్యులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## అలిపిరి తనిఖీకేంద్రం వద్ద బారులు తీరిన వాహనాలు

### కిలోమీటర్లు దూరం ట్రాఫిక్ స్తంభన



**తిరుమల,ఆగస్టు 28ప్రభాతవార్తప్రతినిధి:** ఏడు కొండల వేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తులను నిశితంగా తనిఖీ చేసి ఆ తరువాత కొండకు అనుమతించే అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రం వద్ద తరచూ వాహనాలు బారులుతీరి నిలచిపోతున్నాయి. ఇక్కడ వారాంతంలోనేగాక సాధారణ రోజుల్లోనూ ఉదయం 5గంటల నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు రద్దీ ఎక్కువ ఉన్న సమయంలో ట్రాఫిక్ కిలోమీటర్లు మేరకు స్తంభించిపోతోంది. ఆదివారం ఉదయం కూడా తనిఖీ కేంద్రం వద్ద వాహనాలు బారులుతీరాయి. ఇక్కడ 12వరకు ప్రవేశద్వారాలు ఉన్నప్పటికీ రెండు ప్రవేశమార్గాలు ద్విచక్ర వాహనాలకు, మరో రెండు మార్గాలు ఆర్టీసి బస్సులకు, ఓ మార్గం టిటిడి వాహనాలు, విఐపి వాహనాలకు, మరో ఏడువరకు భక్తుల వాహనాలను అనుమతించి నిశితంగా లగేజీ, భక్తులను తనిఖీ చేసిన తరువాత కొండకు అనుమతినిస్తారు.

అలాంటిది ఇక్కడ తనిఖీలు ఆలస్యమవుతుండటంతో వాహనాలు గంటల తరబడి బారులు తీరి నిలచిపోతున్నాయి. ఇక్కడ భక్తులకు అసౌకర్యం కలగకుండా తనిఖీలను వేగవంతం చేసేలా మరింతమంది భద్రత సిబ్బందిని నియమించాల్సి ఉందని భక్తులు కోరుతున్నారు.

## అల్లూరిజిల్లాలో ఐదుగురు యంఇఓలు నియామకం

### జిల్లా విద్యాధికారి డా..రమేష్



**రాజవొమ్మంగి, అగష్టు 28, ప్రభాతవార్త:** అల్లూరి సీతారామరాజు జిల్లాలో సంబందిత మండలాల్లో గల ఉన్నత పాఠశాలలో గ్రేడ్-2 ఉపాధ్యాయులను సీనియారిటీ ప్రకారం మండల విద్యాధికారులుగా నియమిస్తూ జోన్-1 రీజినల్ జాయింట్ డైరక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, విశాఖపట్నం నుండి ఆదేశాలు అందాయని జిల్లా విద్యాధికారి డా.రమేష్ తెలిపారు. గూడెం కొత్తవీధి యంఇఓగా యం.చంద్ర శేఖర్, దుంబ్రిగూడ యంఇఓగా వి.త్రినాధ్‌రావు, ముంచింగపుట్ట మండల విద్యాధికారిగా చెల్లయ్య, చింతపల్లి మండల విద్యాధికారిగా బి.వి.వి.ఎస్ ప్రసాద్, రంపచోడవరం యంఇఓగా కె.వి.వి. సత్య నారాయణలు విధులను నిర్వహిస్తారని డా.రమేష్ వెల్లడించారు.

# 'మండపాల ఏర్పాటుకు ఎలాంటి రుసుము లేదు'

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్త ప్రతినిధి:** వినాయక చవితి ఉత్సవాలు సందర్భంగా పందిళ్లు, మండపాలకు ప్రభుత్వం రుసుము వసూలు చేస్తుందంటూ సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్నది తప్పుడు ప్రచారమని దేవాదాయశాఖ కమీషనర్ హరి జవహర్‌లాల్ తెలిపారు.ఈ ప్రచారం పూర్తి అసత్యమన్నారు.వినాయక చవితి మండపాల ఏర్పాటుకు ప్రభుత్వం ఎటువంటి రూసుము వసూలు చేయడం లేదన్నారు,ఈ రకమైన అసత్య సమాచారాన్ని ప్రచారం చేస్తున్నా సామాజిక మాధ్యమాల బాధ్యులపై చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఉత్సవాలను నిర్వహించే వారు స్థానిక పోలీసు, రెవెన్యూ అధికారులను సంప్రదించాలన్నారు. చట్టపరంగా అవసరమైన అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ నిబంధనలు తప్పించి ఉత్సవాలకు రుసుము తీసుకుంటున్నామనడం ఉద్దేశ పూర్వకంగా జరుగుతున్న దుష్ప్రచారమన్నారు. ఎక్కడైనా వినాయక చవితి పందిళ్లు,మండపాలకు రుసుం వసూలు చేస్తున్నారని ఫిర్యాదులు అందితే, సంబంధిత అధికారులపై చర్యలు ఉంటాయని తెలిపారు.అంతే కాకుండా ఇటువంటి అసత్య,నిరాధార సమాచారాన్ని ప్రజలు,భక్తులు విశ్వసించవద్దన్నారు.ప్రజల్లో సున్నిత పరిస్థితుల సృష్టించడానికి కొందరు చేసే ఈ రకమైన సమాచారంలో నిజం లేదని గ్రహించాలన్నారు. ప్రజలు భక్తిశ్రద్ధలతో వినాయక చవితి పర్వదినాన్ని భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలన్నారు.

## రైల్వే ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

### 48 సంవత్సరాలకు కలుసుకున్న విద్యార్థులు



**గుంతకల్లు రైల్వే, ఆగస్టు 28 ప్రభాతవార్త:** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు మిశ్రమ ఉన్నత పాఠశాల 1973-74వ బ్యాచ్, పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగింది. అప్పటి మిశ్రమ ఉన్నత పాఠశాల, నేటి ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో 48 సంవత్సరాల క్రితం కలిసి మెలిసి సరదాగా చదువుకున్న నాటి పూర్వ విద్యార్థులు బాలాజీ సింగ్, కుమార స్వామిరెడ్డి, వెంకటరమణ, కృష్ణమోహన్‌రాజు, లక్ష్మిదేవి, ఇస్మాయిల్, రాజేంద్రప్రసాద్; ఇమ్మాన్యుయేల్ తదితరులు తమ ఉన్నతికై ఉద్యాబుద్దులు నేర్పిన తమ ఉపాధ్యాయులు ఎంకె ప్రభావతి, పి.నాగభూషణంలను వినమ్రతతో ఘనంగా సత్కరించి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఒకరినొకరు కలుసుకుని అలనాటి తమ మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇదిలా ఉండగా, బాలాజీసింగ్ తదితరులు మాట్లాడుతూ.. ప్రస్తుతం తమ బ్యాచ్ 48వ వార్షికోత్సవం జరిగిందని పేర్కొంటూ, మరో రెండేళ్లలో తమ బ్యాచ్ అర్థశతాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ఇప్పటి నుంచే ఏర్పాట్లు ప్రారంభించామన్నారు. ఇందుకు సంబంధించి ప్రత్యేక స్టీరింగ్ కమిటీలను ఏర్పాటు చేసి, తమ బ్యాచ్ పూర్వ విద్యార్థుల వివరాలను సేకరించడంతోపాటు వారందరూ నాటి అర్థశతాబ్ది ఉత్సవాలకు హాజరయ్యేలా కృషి చేస్తున్నామన్నారు.

వార్త

సక్రమ మార్గంలో చేసిన పని ఏదైనా సత్ఫలితాలను ఇవ్వకుండా ఉండదు.

-సర్‌జె రొనాల్డ్స్

# గనుల రాష్ట్రంలో గ'లీజు' పనులు!

దేశంలో చిన్న రాష్ట్రంగా పేరుపడి రెండు దశాబ్దాల క్రితమే ఆవిర్భవించిన గనుల రాష్ట్రం జార్ఖండ్ ఇపుడు రాజకీయ అనిశ్చితితో కొట్టుమిట్టాడుతోంది. యుపిఎ కూటమి ప్రభుత్వం ఇపుడు కుప్పకూలేపరిస్థితి ఎదుర్కొంటున్నది. అన్నింటికంటే రాజ్యాంగంలోను, దేశంలోను మరెక్కడా ఎప్పుడూ లేనివిధంగా ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి తనకు తానే తనకు గనుల లీజును పొడిగించుకున్న వైనం చూస్తుంటే ముక్కున వేలేసుకోవాలనిపిస్తుంది. ఈ తతంగం మొత్తం రాజకీయ దుమారానికితెరలేపింది. రాజ్యాంగ నిబంధనలకు వ్యతిరేకంగా ఆయన ముఖ్యమంత్రిగాను కనీసం ఎమ్మెల్యేగా కూడా కొనసాగేందుకు అనర్హుడని, వెంటనే వేటువేయాలని కోరుతూ ప్రధాన ప్రతిపక్షం బిజెపి ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు చేయడం, వెను వెంటనే ఎన్నికల సంఘం తన అభిప్రాయాన్ని సీల్డ్‌కవర్‌లో తెలియజేయడం, గవర్నర్ రెండుమూడు రోజులపాటు ఎయిమ్స్‌లో చికిత్స నిమిత్తం ఉండిపోవడంతో ఇప్పటి వరకూ సీఎం హేమంత్‌సోరెన్ భవిష్యత్తు ఎటూ తేల కుండా ఉంది. రాష్ట్రప్రభుత్వ వర్గాల ప్రకారం చూస్తే ఎన్నికల కమిషన్ వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి ఎంపి పిటిషనర్ నిషికాత్ దూబే పదేపదే వెంటాడి మరీ తన పంతం నెగ్గించుకున్నారు. 1951 ప్రజాప్రాతినిధ్య చట్టం సెక్షన్ 9(ఎ)ప్రకారం సోరెన్ ఉల్లంఘనకు పాల్పడ్డారని, అధికార దుర్వినియోగం చేసారని వెంటనేఆయనపై అనర్హత వేటు వేయాలని చేసిన డిమాండ్‌కు ఇప్పటికీ గవర్నర్ వద్దనే ఎన్నికలసంఘం నిర్ణయం సీల్డ్‌కవర్‌లో మూలుగుతోంది. ఎన్నికల సంఘం రాజ్యాంగంలోని 192వ అధికరణం ప్రకారం తన అభిప్రాయాన్ని గవర్నర్‌కు పంపించింది. ఎమ్మెల్యేలపై అనర్హత వేటు అనేది గవర్నర్ చేతిలో ఉందని తెలుస్తోంది. దీనికితోడు గవర్నర్ కూడా ముందు ఎన్నికలసంఘం అభిప్రాయాన్ని తీసుకుని ఆప్రకారం నడుచుకుంటారన్నది తేలింది. ఇపుడు సోరెన్ భవిష్యత్తు అగమ్యగోచరం కావడంతో మధ్యంతరఎన్నికలు తప్పవని తెలుస్తోంది. ఇపుడు అనర్హత వేటుపడినా మళ్లీ ఎన్నికల్లో పోటీచేసే ఛాన్స్ ఉంది. అయితే మళ్లీ ఎన్నికలకు వెళ్లడమా లేక సోరెన్ వారసుడిని ఎంపికచేసి మళ్లీ ప్రమాణ స్వీకారం చేయడమా అన్నదే సందిగ్ధంలోఉంది. రాజ్యాంగ నిపుణుల సలహాలు సూచనలు స్వీకరించిన సోరెన్ ఈపరిస్థితుల్లో ఎమ్మెల్యేలు చేజారిపోకుండా మాత్రమే చూసుకోగలుగుతున్నారు. 81స్థానాలున్న అసెంబ్లీలో అధికార సంకీర్ణ కూటమికి 49 మంది ఎమ్మెల్యేలున్నారు. జార్ఖండ్ ముక్తిమోర్చా పార్టీకి 30మంది ఉంటే కాంగ్రెస్‌పార్టీకి 18 మంది, రాష్ట్రీయజనతాదళ్‌కు ఒక స్థానం దక్కింది. ఇక ప్రధాన విపక్షం బిజెపికి 26 మంది ఎమ్మెల్యేలు సభలోఉన్నారు. ప్రభుత్వానికి ఎలాంటి ముప్పులేదని చెపుతున్నా ఎమ్మెల్యేగా అనర్హత వేటుపడితే ముఖ్యమంత్రిగా సోరెన్ తప్పుకోవడంతోపాటు కేబినెట్ కూడా రద్దుచేస్తారన్న వాదన ఉంది. అదే జరిగితే మళ్లీ సోరెన్ వారసుడిని ఎంపికచేసి ప్రభుత్వం ఏర్పాటు చేయడం, మెజార్టీ నిరూపించుకోవడం వంటి పరిణామాలుంటాయి. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ తరహా పరిణామాలు చోటుచేసుకోకుండా సోరెన్ మాత్రం ఇప్పటికిప్పుడే జాగ్రత్తలు తీసుకోవడం అధికార ముప్పుపొంచి ఉందని సీఎం సోరెన్ ముందుగానే పసిగట్టినట్లు స్పష్టం అవుతోంది. మొత్తం మూడు బస్సుల్లో ఒక రహస్య ప్రాంతానికి ఎమ్మెల్యేలందరినీ తరలిస్తుండటం చూస్తుంటే బిజెపి నుంచి తమకు ప్రధాన ముప్పు పొంచిఉందని జెఎంఎం కాంగ్రెస్ సంకీర్ణం పసిగట్టింది. పశ్చిమబెంగాల్, లేదా ఛత్తీస్‌ఘర్ రాష్ట్రాలకు వీరిని తరలించే ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ రెండు రాష్ట్రాలు కూడా బిజెపియేతర ప్రభుత్వాల ఆధీనంలోనే ఉండటంతో సోరెన్ ప్రభుత్వానికి బిజెపినుంచి వచ్చే ముప్పుకూడా తక్కువేనన్న ధీమా పెరిగింది. అందువల్లనే ముక్తిమోర్చా ఎమ్మెల్యేలు ఇప్పటికిప్పుడు తమకు ముప్పులేదన్న ధీమాతో ఉన్నారు. వాస్తవానికి వారంతా రిసార్టులకు వెళ్లేందుకు విముఖంగా ఉన్నా హైకమాండ్ ఆదేశాలను విధిగా పాటించక తప్పడంలేదు. ప్రభుత్వం కూలిపోవడం, లేదాముఖ్యమంత్రిపై ఎమ్మెల్యేగా అనర్హత వేటుపడటం వల్ల ప్రభుత్వం రద్దుకావడం వంటివి పక్కన పెడితే గనుల రాష్ట్రంలో ముఖ్యమంత్రి అనుసరించిన వైఖరి ఇపుడు చర్చనీయాంశం అయింది. అధికారం ఉంది కదా అని ఇష్టారీతిన రెచ్చిపోతే పరిస్థితులు ఎలాంటి ముప్పును తెచ్చిపెడతాయో అనడానికి ఇపుడు జార్ఖండ్ సిఎం సోరెన్ ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచారు. జార్ఖండ్ రాష్ట్రం అంటేనే గనులు ఎక్కువ ఉండే రాష్ట్రం. ఖనిజ వనరులనుంచే రాష్ట్రానికి భారీ వనరులు సమకూరుతాయి. గనుల లీజును ముఖ్యమంత్రి హోదాలో తనకుతాను కేటాయించుకోవడంతోపాటు తన సన్నిహితులు, తన భార్యకు కూడా కేటాయింపులు జరిపారు. రాంచిలోని అంగారా బ్లాక్‌ను తనకు ఉన్న కంపెనీకి కేటాయించారు. గ్రామసభలో క్లియర్ అయ్యేటట్లు కూడా ప్రభుత్వమే ముందుకు నడిపించింది. అంతేకాకుండా సోరెన్ కంపెనీకి పర్యావరణ అనుమతులు కూడా వెనువెంటనే లభించాయి. చకచకా జరిగిపోవడానికి కారణం కూడా అటు గనులు, పర్యావరణశాఖ, వాతావరణ మార్పులు, అటవీ శాఖలను ముఖ్యమంత్రి తనపరిధిలోనే ఉంచుకున్నారు. అధికారం ఉంది కదా అని ముఖ్యమంత్రి తనకు ఇష్టా రీతిన ఎలా వ్యవహరించారో చెప్పడానికే ఈ ఉదాహరణ అని ప్రభుత్వం కూల్చడం తమ కర్తవ్యంకాదని, అధికార దుర్వినియోగాన్ని ప్రజలకు తెలియజెప్పడంకోసమే తమ ప్రయత్నమంటూ విపక్షం ఈప్రహసనాన్ని మరింత పతాకస్థాయికి చేర్చింది. గనుల రాష్ట్రంలోచోటు చేసుకున్న ఈ ఉల్లంఘనలు భవిష్యత్తులో రాష్ట్రాల సిఎంలకు గుణపాఠం నేర్పుతాయనడంలో ఎలాంటి సందేహంలేదు.

సంస్కారం, సభ్యత అనేవి ఎక్కడికి వెళ్లినా గౌరవం లభింపచేసే పాస్‌పోర్టులు.



జాన్సన్

విజయాన్ని నిరంతరం నిలబెట్టుకోవడమే విజేతకు ఎదురయ్యే అసలైన సవాలు.



దావిన్సి

## ప్రజావాక్కు



### మట్టి విగ్రహాలను ప్రతిష్ఠించాలి

వినాయకుడిని తొమ్మిది రోజులు భక్తిశ్రద్ధలతో పూజించిన తర్వాత విగ్రహాలను నదుల్లో, చెరువుల్లో నిమజ్జనం చేయడం ఆనవాయితీ. అయితే ఈ విగ్రహాలను తయారు చేయడంలో రసాయనాలతో కూడిన రంగులు ఉపయోగించడం వల్ల జలాశయాలు కలుషితమవుతున్నాయి. దాంతో పర్యావరణానికి పెద్ద ముప్పు వాటిల్లుతోంది. అందుకే పర్యావరణ పరిరక్షణ కాపాడానికి ప్రతి ఒక్కరూ కృషిచేయాలి. ఇందులో భాగంగా మనం ఇంట్లో, కాలనీలలో ప్రతిష్ఠించే వినాయక విగ్రహాలను రసాయనాలను ఉపయోగించనివిగా, సాధ్యమైనంత వరకు చిన్నవిగా ఉండేటట్లుచూడాలి. మట్టి విగ్రహాలను పసుపు, కుంకుమ పూలతో అలంకరించితే చూడముచ్చటగా ఉంటాయి. విగ్రహాలను నిమజ్జనంచేసినప్పుడు నీటిలోపూర్తిగామునిగిపోవాలి. అప్పుడే నిమజ్జనానికి అర్థంపరమార్థం.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### డెంగ్యూ నివారణ చర్యలు ఎక్కడ?

గ్రేటర్‌పై డెంగ్యూ పంజా విసిరినా పట్టించుకున్న అధికారులు లేకపోవడం వలన ప్రభుత్వ ప్రైవేట్ ఆస్పత్రులకు బాధితుల క్యూ పెరుగుతూఉంది. ఈవ్యాధి వ్యాపించడానికి ముఖ్యకారకం దోమ. దీనిపట్ల నిర్లక్ష్యంగా ఉంటే రెండు ప్రాణాలను బలి తీసుకుంటుంది. ఈకీటకాలను నాశనంచేసి ప్రజలను కాపాడాలని ప్రభుత్వం ఎన్నికోట్లు ఖర్చుపెట్టినా కొంతమంది అధికారుల నిర్లక్ష్యంవలన దోమలను నశింపచేయడం సాధ్యంకావడం లేదు. ఫాగింగ్ చేయాల్సిన సిబ్బంది కొన్ని ప్రాంతాల్లో మాత్రమే చేస్తూ తూతూ మంత్రంగా విధులు నిర్వహిస్తున్నారు. దీనిని నివారించే బాధ్యతప్రజలపై కూడా ఉంది. వ్యక్తిగత పరిశుభ్రతతోపాటు ఇంటి పరిసర ప్రాంతాలను శుభ్రంగా ఉంచుకోవాలి. సంబంధిత అధికారులు పర్యవేక్షించి వీధివీధిన ఫాగింగ్ చేసే ఏర్పాటు చేయాలి.

-పూసాల సత్యనారాయణ, హైదరాబాద్

### అన్న క్యాంటీన్ల ధ్వంసం సరికాదు

రాష్ట్ర ప్రభుత్వం అటకెక్కించిన అన్నక్యాంటీన్ల పథకాన్ని ప్రతిపక్ష తెలుగుదేశంపార్టీ నిర్వహించడానికి ముందుకు వస్తే పాలకపక్షం ఆ క్యాంటీన్ల ధ్వంసానికి పూనుకోవడం సరికాదు. వాస్తవానికి అధికారపక్షం అంతకంటే మెరుగైన భోజనం పేదలకు పెట్టి వారి మెప్పు పొందాలి. అలాకాకుండా పేదల కడుపుకొట్టే ఉన్మాదచర్యలను ఎవరూ ఆమోదించరు. ఇలాంటి ప్రజావ్యతిరేక కార్యకలాపాలతోపాలకులు ప్రజలకుదూరమ వుతున్నారు. ఇలాగే కొనసాగితేవచ్చేఎన్నికల్లో భంగపాటు తప్పదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నిషేధం పక్కాగా అమలు జరగాలి

ఎపిని 2007 నాటికి ప్లాస్టిక్ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దే లక్ష్యంతో ఇకపై ప్లాస్టిక్‌తో తయారైన బ్యానర్లను నిషేధిస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడం అభినందనీయం. ఖర్చు ఎక్కువైనా పర్యావరణానికి హాని కలిగించని వస్త్ర బ్యానర్లనే ఉపయోగించాలని ఆయన పేర్కొనడం హర్షణీయం. ముఖ్యమంత్రి నిర్ణయాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలందరూ గౌరవించాలి. పర్యావరణాన్ని కాపాడుకుంటేనే మానవ మనుగడ సక్రమంగా ఉంటుందన్న విషయాన్ని ప్రతిఒక్కరూ గుర్తెరగాలి. పర్యావరణ పరిరక్షణకు స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావాలి. యువత స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి. రాష్ట్రం ప్లాస్టిక్ రహితంగా మారాలంటే ముందుగా ప్రతి ఒక్కరు తమ ఇంటిని ప్లాస్టిక్‌రహితంగామార్చేందుకు అడుగులువేయాలి. ఒకసారి వాడిపడేసే ప్లాస్టిక్ కవర్ల తయారీ సంస్థలపై నిషేధం ప్రకటించాలి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### డొల్ల కంపెనీలపై చర్యలు తీసుకోవాలి

రోజురోజుకు గొలుసుకట్టు (మల్టీ లెవెల్ మార్కెటింగ్) మోసాలు పెరుగుతూ గ్రామీణప్రాంతాలకు కూడా విస్తరించాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న ప్రభుత్వఉద్యోగులు ద్వితీయశ్రేణి ప్రజాప్రతినిధులను ఈ కంపెనీలు లక్ష్యంగా చేసుకొని తద్వారా వాళ్ల అనుచరులను, నిరుద్యోగ యువతను, గృహిణిలను కూడా ఈ ఊబిలోకి లాగిమోసాలకు పాల్పడుతున్నారు. మొదట మోసపోయినవారు వాళ్లకట్టిన డబ్బులు రాబట్టుకోవడానికి వేరే వాళ్లను ఈ ఊబిలోకి లాగుతున్నారు. ఈ కంపెనీలు నాసిరకం ఉత్పత్తులైన అధికధరలకు అమాయక ప్రజలను ఆర్థికంగా ఆరోగ్యపరంగా తీవ్రనష్టానికి గురి చేస్తున్నాయి. ప్రభుత్వం వెంటనే డొల్ల కంపెనీలపై చర్యలు తీసుకోవాలి.

-సాలీనా రామారావు, శ్రీకాకుళం జిల్లా

### కొంపముంచుతున్న సలహాదారులు!

గత మూడుసంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వం అవసరం ఉన్నా లేకపోయినా లెక్కకు మించి సలహాదారులను నియమించడం, వారికి భారీ పారితోషికాలు, కేబినెట్ హోదా కల్పించి ఇంటి అల్లుడి మాదిరి మర్యాదలు చేస్తున్నారు. వీరిలో చాలా మందికి అసలు సలహాలు ఇచ్చే పనిలేదు. వారి సలహాలు పాలకులు పాటించిన దాఖలాలులేవు. కొంతమంది సలహాదారులు అయిన దానికీ కానిదానికీ మీడియా ముందుకు వచ్చి అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడంకూడా చూస్తున్నాం. వీరి వలన ప్రభుత్వానికి అనవసర భారమేకాకుండా చెడ్డపేరు కూడా వస్తుంది.

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాతృ భాషపై మమకారం పెరగాలి

ప్రభుత్వ పరంగాకూడా భాషపై కొన్ని కట్టుదిట్టమైన ప్రణాళికలు వెలువరించి భాషను వాడుకపరంగా చైతన్యం కలిగించాలి. ప్రాథమిక విద్యాస్థాయి నుంచి 'అక్షరజ్ఞానం కల్పించాలి. అచ్చులు, హల్లులు, గుణింతాలు రాయడం నేర్పించాలి. సరైన శబ్దఉచ్ఛారణ కోసం, పూర్వం అమరం చెప్పేవారు. ఇప్పుడు మరలా దానిని చెప్పించాలి. పెద్దబాలశిక్షను నేర్పి భాషపై గట్టి పునాది ఏర్పడేలా చూడాలి. కనీసం ఐదవ తరగతి వరకైనా తెలుగు మాధ్యమంలో తప్పనిసరిగా విద్యాబోధన ఉంచాలి. మన పురాణాలను తెలుగులో చదివించడంద్వారా భాషపై పిల్లలకు పట్టువచ్చేఅవకాశంఉంటుంది. మన సంస్కృతిని వివరిస్తూ తెలుగుభాషపై మమకారాన్ని పెంచాలి.

డా॥ దేవులపల్లి పద్మజ

భావ ప్రకటన సాధనాలలో భాష ప్రధానమైనది. భాష నిరంతరం మారుతూ ఉంటుంది. భాషను గురించి మాట్లాడాలంటే భాషనే సాధనముగా వినియోగించాలి. అసలు భాషే లేకపోతే మానవ సమాజం, మానవ విజ్ఞాన సంస్కృతులు ఊహకు అందకుండా ఉండేవి. మనోనేత్రానికి బాహ్యప్రపంచాన్ని చూపించేది భాష. మానవ తన విజ్ఞాన వికాసం చేత, అనేక సహజ ప్రయత్నాలచే సమకూర్చుకున్న గొప్ప సంపద భాష. భావ వాహకత్వమే భాష పరమప్రయోజనం. తెలుగు శబ్దము ప్రాచీన శాసనవస్థము. దీనిని మొదట నకారము ప్రాస ఘటితముగా వాడినవాడు నన్నయ్య. తమిళ కర్ణాటక భాషా వాఙ్మయములలో ఆంధ్రుల ప్రసక్తి వచ్చిన చోట తెలుంగ, తెలుంగు శబ్దములే ప్రయుక్తములయినవి. ద్రావిడ భాషకు చెందిన తెలుగు భాష మన మాతృభాష. ప్రస్తుతం 26 ద్రావిడ భాషలు మనదేశంలో వాడుకలో ఉన్నాయి. దక్షిణ మధ్య ద్రావిడ ఉప కుటుంబానికి చెందిన భాషగా భద్రిరాజు కృష్ణమూర్తిగా అభిప్రాయపడినారు. మధ్య ద్రావిడ భాషగా పి.యస్. సుబ్రహ్మణ్యంగారు నిర్ధారిస్తున్నారు. కాని తెలుంగు శబ్దము కానరాదు. తెలుగులో ప్రతీ పదముఅచ్చుతో అంతము అవుతుంది. కాబట్టి దీనిని అజంత భాష అని పిలుస్తారు. దక్షిణ ద్రావిడ భాషలలో తమిళం, కన్నడం, తెలుగు, మళయాళం సాహిత్యవంతమైన భాషలుగా చెప్పుకోవచ్చును. ఈ భాషలకుచక్కని లిపి ఉండుటయే దీనికి కారణం. తెలుగుభాష ఆంధ్రము, తెలుగు, తెనుగు అనే పేర్లతో వ్యవహరించబడుతోంది. సంస్కృతంలో 'భాష్' ధాతువునకు మాట్లాడు అని అర్థము. ఈ ధాతువు నుండే భాష ఏర్పడింది. ఎడ్వర్డ్ సఫీర్ అనే భాషాశాస్త్రవేత్త 'మానవుడు తన మనసులోని భావాలను, ఉద్రేకాలను, కోరికలను, సహజ ప్రవృత్తి ద్వారా కాక స్వేచ్ఛా ప్రాదుర్భావ చిహ్నపద్ధతి ద్వారా ప్రకటించే విధానమే భాష' అని అన్నారు. సంస్కృతంలో 'లిప్' అను ధాతువు నుండి లిపి ఏర్పడింది. వేదకాలం నుండి లిపి ఉన్నట్లు కొందరి పండితుల అభిప్రాయము. భాషా లేఖన చిహ్నాల సముదాయమే లిపి. బ్రాహ్మీలిపి నుండి ద్రావిడ బ్రాహ్మీలిపి, దాని నుండి తెలుగు లిపి ఉత్పన్నమైనవి. మనభాషలో ఉచ్చారణకు, లిపికి మధ్య ఎక్కువగా తేడాలు కనపడవు. రెండు మూడు ఉచ్చారణలకు ఒకే గుర్తువుండటం, రెండుమూడు గుర్తులకు ఒకే ఉచ్చారణ ఉండటం వంటి సమస్యలు తెలుగు లిపిలో కనబడవు. 'భాషా నిరంతర పరిణామ శీలి'. 'భాష్యతే ఇతి భాషా'. భావ వాహకత్వమే భాష యొక్క పరమ ప్రయోజనము. దేశభాషలందు తెలుగు లెస్స' అని శ్రీకృష్ణదేవ రాయలు తన అముక్తమాల్యదలో తెలిపారు. భాష ప్రాముఖ్యత దాని వెనుకనున్న భావమును సుస్పష్టముగా చెప్పగలిగియున్న యెడల తెలియును. సహజముగా ద్రావిడ భాష లక్షణులను బట్టి సరళము, సుకుమారము అయిన తెలుగువాణి, సంస్కృత భాషా కైంకర్యము, గాంభీర పటుత్వములను అలవరచుకుని, అక్కాచెల్లెళ్లకు గల సత్సంబంధాలను కొనసాగిస్తూ క్రొత్త పోకడలను సంతరించుకుంటోంది. మనసులోని భావములను చేరవేసే భాష ప్రాంతాలను అనుసరించి వ్యవహరించబడుతుంది. మహాభారతము తెలుగులోని ప్రసిద్ధ మహాకావ్యము. అత్యంత అద్భుతమైన తెలుగు కావ్యము ఒక్కసారిగా రూపుదిద్దుకుని ఉంచకపోవచ్చును. అంతకుముందు కాలములోనే తెలుగుకు పునాది పడివుండవచ్చునని శాస్త్రకారుల అభిప్రాయం. నన్నయ్య కాలం నుండి నేటి ఆధునిక యుగం వరకు తెలుగుభాష అంచెలంచెలుగా అభివృద్ధి చెందుతూవచ్చింది. తెలుగు ప్రాంతమైన కమలాపురం మండలంలోని ఎర్రగుడిపాడు (క్రీ.శ. 575-600), కలమళ్ళ (క్రీ.శ.575-600) శిలాశాసనాలు మొట్టమొదటి తెలుగు శిలాశాసనాలుగా భావించబడుతున్నాయి. నన్నయ్య అసంపూర్తిగా వదలిన భారతమును తరువాతి కాలమైన 13,14 శతాబ్దములలో తిక్కన, ఎర్రాప్రగడ పూర్తిచేసి తెలుగు భాషాభివృద్ధికి కృషి చేశారు. 1400-1500 వరకు గల కాలము శ్రీనాథ యుగముగా పేర్కొనవచ్చును. 13వ శతాబ్దములోఆధర్వన ఆచార్యులవారు త్రిలింగ శబ్దానుశాసన అనేక తెలుగు వ్యాకరణ మును రచించారు. 16వ శతాబ్దములో శ్రీకృష్ణదేవరాయలకాలంలో తెలుగు సాహిత్యపు స్వర్ణయుగము రూపుదిద్దుకుంది. తరువాతి





నేడు తెలుగు భాషా దినోత్సవం

శతాబ్దకాలములో అనేక మంది కన్నడ కవులు తమ రచనలను తెలుగులోనే రచించి తెలుగు భాషోన్నతికి సహాయపడ్డారు. బ్రిటిష్ వారి పరిపాలన నుండి అన్యభాషా ప్రభావము తెలుగుపై పడింది. ఇది నేటికి శాఖోపశాఖలుగా విస్తరించి, తెలుగు మనుగడనే ప్రశ్నార్థకంగా మార్చివేస్తోంది. 1966లో తెలుగు అధికారభాష అయింది. 1967లో ఏర్పడ్డ తెలుగు అకాడమీ రాయించిన గ్రంథాలలో చాలా వరకు ఆధునిక భాషే అమలులోనికి వచ్చింది. 1969నుంచి ఉన్నత విద్య తెలుగులో బోధించడం మొదలైంది. 1973లో ఆంధ్ర విశ్వ విద్యాలయం వారు ఆధునికభాషలో పరీక్ష రాయవచ్చునని తీర్మానించారు. ఆంధ్రప్రదేశ్ అధికార భాషాచట్టము 1966 ననుసరించి ఆంధ్రరాష్ట్ర అధికారిక భాషాగా తెలుగు గుర్తింపబడినది. 1907లో జె.ఎ.ఏట్స్ అనే ఇంగ్లీషు దొర ఉత్తరకోస్తా జిల్లాలకు పాఠశాల పర్యవేక్షకుడిగా ఉన్న సమయంలో పాఠాలు బోధించే పండితుల భాషా బోధన వారికి అర్థంకాలేదు. ఆ సమయంలో వ్యవహార భాష, బోధనా భాషల మధ్య వ్యత్యాసాన్ని ఏట్స్‌గమనించి, ఇంతకుముందు తమిళ దేశంలోను ఇదే సమస్య ఎదురవటంతో రెండింటికి ఒకేసారి సమాధానము వెతకాలని నిర్ణయించుకున్నారు. తెలుగులో వాడుకభాషా ఉద్యమ పితామహుడు గిడుగు వెంకట రామమూర్తి చేసిన కృషిని దృష్టిలో ఉంచుకుని గిడుకు, గురజాడ, శ్రీనివాస అయ్యంగారు, ఏట్సు ఈ నలుగురు వ్యవహారికభాషోద్యమము చేపట్టారు. శాస్త్రవేత్తల అధ్యయనం ప్రకారం మన శరీరంలో 72వేల నరాలకు ఉత్తేజితమైన వ్యాయామము చేకూర్చబడే భాష మన తెలుగుభాష అనిచెప్పడానికి గర్వపడాలి. బ్రిటిష్ పరిపాలనా కాలంలో చార్లెస్ ఫిలిప్స్ బ్రౌన్, కాల్డ్‌వెల్, మెకంజీ వంటి విదేశీ పండితులు ఈభాషా సౌందర్యానికి ముచ్చటపడి నేర్చుకోవడమేకాక భాషా పునాదులనుంచి లోతులకు వెళ్లి సాహిత్యపరంగా, భాషాపరంగా విశేషమైన కృషి చేసిన ఫలితంగా తెలుగు కాలగర్భములో కలసిపోకుండా నేడు మనకు సాహిత్యనిధిగా చేతికందింది. మన భాషను పరిరక్షించుకోవడానికి వైభవోపేతమైన మన తెలుగుజాతి భాషా సంస్కృతులపై నేటి బాలలకు, యువతరానికి ఆసక్తిని, అభినివేశాన్ని, కల్పించేలా కార్యాచరణ ప్రణాళికలు తయారుచేయడం, భావితరానికి తెలుగు సంస్కృతిని సమగ్రంగా అందించేలా కృషి చేయడం. ప్రపంచీకరణ నేపథ్యంలో విదేశాలలో, మనదేశంలోని ఇతరరాష్ట్రాలలో, నేల నాలుగు చెరగుల ఉన్న తెలుగువారిలో భాషా సమైక్యాన్ని కలిగించేలా, వారందరినీ ఒక వేదికపై చేర్చి తెలుగుభాషా సంస్కృతులు ఎదుర్కొంటున్న సాధక బాధకాలను చర్చించి పరిష్కారాలు కొనుగొనటం, తెలుగు భాషను ప్రముఖ ప్రపంచ భాషలతో సరితూగేలా అంతర్జాలంలో ఉపయోగించేలా అన్నిచర్యలు చేపట్టడం. తెలుగును పాలనాభాషగా, బోధనాభాషగా, ప్రసార మాధ్యమ భాషగా సమర్థంగా వినియోగించే అన్ని చర్యలు తీసుకోవడం. వేలయేళ్ల చరిత్రగల తెలుగుజాతిపై గతంలో జరిగిన పరిశోధనలు ఒకచోట చేర్చి, పరిశీలించి, ఇంకా పరిశోధించవలసిన అంశాలను గుర్తించి, పరిశోధకులను ప్రోత్సహించడం, తెలుగుజాతి ప్రాచీనతను వెలుగులోకి తేవటం. తెలుగుజాతి సాహిత్య, సాంస్కృతిక, వైజ్ఞానిక చరిత్రపై సమగ్రమైన గ్రంథాలను ప్రచురించడం, నూతన పారిభాషిక పదాలు తయారు చేయడం. తెలుగు నేలపై గల చారిత్రిక, ఆధ్యాత్మిక స్థలాలకు, పర్యాటక కేంద్రాలకు తగిన ప్రాచుర్యం కల్పించడం. తెలుగుభాషను అభ్యసించే వారికి ఆకర్షణీయమైన పాఠ్యగ్రంథాలు, బోధనోపకరణాలు, సరళమైన సులభ శైలిలో తయారుచేసి, వినియోగించేలా చర్యలు తీసుకోవడం. ప్రభుత్వ పరంగాకూడా భాషపై కొన్ని కట్టుదిట్టమైన ప్రణాళికలు వెలువరించి భాషను వాడుకపరంగా చైతన్యం కలిగించాలి. ప్రాథమిక విద్యాస్థాయినుంచి 'అక్షరజ్ఞానం కల్పించాలి. అచ్చులు, హల్లులు, గుణింతాలు రాయడం నేర్పించాలి. సరైన శబ్దఉచ్ఛారణ కోసం, పూర్వం అమరం చెప్పేవారు. ఇప్పుడు మరలా దానిని చెప్పించాలి. పెద్దబాలశిక్షను నేర్పి భాషపై గట్టి పునాది ఏర్పడేలా చూడాలి. కనీసం ఐదవ తరగతి వరకైనా తెలుగు మాధ్యమంలో తప్పనిసరిగా విద్యాబోధన ఉంచాలి. మన పురాణాలను తెలుగులో చదివించడంద్వారా భాషపై పిల్లలకు పట్టువచ్చేఅవకాశంఉంటుంది. మన సంస్కృతిని వివరిస్తూ తెలుగుభాషపై మమకారాన్నిపెంచాలి. వివిధరకాల పోటీలు తెలుగులో నిర్వహిస్తూ పిల్లలనుప్రోత్సహించాలి. ప్రభుత్వం తన పరిపాలన తెలుగు మాధ్యమంలో కొనసాగించాలి. తెలుగులో సాహిత్యాభిలాష పెంపొందించేలా సాహిత్య సమ్మేళనాలు నిర్వహించాలి. చిత్తశుద్ధితో అందరం కలిసి పోరాడినట్లయితే తెలుగుకు పునర్వైభవం తప్పక సంప్రాప్తిస్తుంది. ●

# 'దూరవిద్య పట్టాలు' వట్టివేనా?

అంకం నరేష్

సమయం కలిసొస్తుందని ఉన్నత చదువులతో మంచి ఉద్యోగాలు పదోన్నతులు పొందవచ్చని ఆశతో వేలాది మంది నిరుపేద విద్యార్థులు, ఉద్యోగ ఉపాధ్యాయులు ఎంచుకున్న దూరవిద్య విధానం ఇప్పుడు వారిని ఇరకాటంలో పడేలా చేసింది. విశ్వవిద్యాలయాలు తమ పరిధిలోని ప్రాంతాల్లోనే దూరవిద్య విధానం అమలు చేయాలని పరిధిని దాటి ఇతర ప్రాంతాల్లో, రాష్ట్రాల్లో కోర్సులు నిర్వహిస్తే అవి చెల్లవంటూ యూనివర్సిటీ గ్రాంట్‌కమిషన్ 2013లో స్పష్టంగా ప్రకటించిన అది మన రాష్ట్రంలో అమలు కాలేదు. ప్రస్తుతం 2014 తర్వాత మనరాష్ట్రంలో ఇతర విశ్వవిద్యాలయాల నుండి పట్టాలు పొందినవారు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించే ఉద్యోగ నోటిఫికేషన్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులంటూ ఉన్నత విద్యామండలి ఆదేశించడంతో రాష్ట్రంలో వేలాదిమంది విద్యార్థులు, ఉద్యోగులు ఆందోళన చెందుతున్నారు. దేశంలోని విశ్వవిద్యాలయాలని యూనివర్సిటీ గ్రాంట్ కమిషన్ (యుజిసి) ఆధీనంలో పనిచేస్తాయి. వాటి నిబంధనలు ఆదేశాలు తూచ తప్పకుండా పాటించాలి. లేనిపక్షంలో వాటి గుర్తింపు రద్దుచేసే అధికారం యూజిసికి ఉంది. యుజిసి టెరిటోరియల్ జ్యురిస్ డిక్షన్-2013 నిబంధన ప్రకారం విశ్వవిద్యాలయాలు తమ ప్రాంత, రాష్ట్ర భూభాగ పరిధిలో ఉన్నప్రాంతాల్లోనే దూరవిద్య విధానంలో కోర్సులు అందచేయాలి. ఈ నిబంధనల ప్రకారం ఇతర రాష్ట్రాల్లో స్టడీ సెంటర్లుఏర్పాటు చేయడానికి వీలు లేదు. మన రాష్ట్రంలో దాదాపుగా పది విశ్వవిద్యాలయాలకు సంబంధించి 150వరకు అధ్యయన కేంద్రాలున్నాయి. తాజాగా ఉన్నత విద్య మండలి యూజిసి నిబంధనను తెరమీదకి తెచ్చి దూరవిద్య ద్వారా పట్టాలు పొందిన వేలాదిమంది నిరుద్యోగ అభ్యర్థులకు షాకిచ్చింది. దూరవిద్య విధానంలో ఇతర రాష్ట్రాల విశ్వవిద్యాలయాల కోర్సులు చేసిన విద్యార్థుల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ వెలువరించిన ఉద్యోగ నోటిఫికేషన్‌లకు దరఖాస్తు చేసుకోవడానికి అనర్హులంటూ డివిజనల్ అకౌంట్స్ ఆఫీసర్ ఉద్యోగం నోటిఫికేషన్ సందర్భంగాఇచ్చిన మార్గదర్శకాలలో స్పష్టంగా చెప్పినది. ఉన్నతవిద్య మండలి ఆదేశాలతో టిఎస్పీఎస్సీ ఈ విధంగా ప్రకటన చేయడంతో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం భారత రాజ్యాగంలోని 371-డి అధికరణం ప్రకారం రాష్ట్ర విభజన తర్వాత రెండు రాష్ట్రాల్లో విద్యార్థులకు 01 జూన్ 2024 వరకు తెలంగాణ రాష్ట్రంలో నిర్వహించే దూరవిద్య కోర్సులు అందించే పట్టాలకు అవకాశాలను పొడిగించాలని ఆంధ్రప్రదేశ్‌లోని ఇతర విశ్వవిద్యాలయాలు వాదిస్తున్నాయి. ఏడేండ్లుగా స్టడీ సెంటర్లను మూసివేయకుండా నిర్లక్ష్యం వహించిన ఉన్నత విద్య మండలి ఈ విధంగా టిఎస్పీఎస్సీ వెలువరించే నోటిఫికేషన్ల ద్వారా ఇటువంటి నిబంధనలు తేవడం కరెక్ట్ కాదని వాదిస్తున్నాయి. అదే సమయంలో డాక్టర్ బి.ఆర్‌అంబేద్కర్ విశ్వవిద్యాలయం ఇగ్నోలకు మినహాయింపుఏంటని ప్రశ్నిస్తున్నాయి. ఆచార్య నాగార్జున, శ్రీ వెంకటేశ్వర, గీత, ద్రావిడ, బోజ్, సిక్కిం, శ్రీకృష్ణదేవరాయుల, మణిపాల్ తదితర విశ్వవిద్యాలయాల పరిధిలో రాష్ట్రం నుండి వేలాదిమంది విద్యార్థులు, ఉద్యోగ ఉపాధ్యాయులు గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ చేస్తున్నారు. అలా పొందిన సర్టిఫికేట్ చెల్లవని అధికారులు చెప్పడంతో నిరుద్యోగ అభ్యర్థులు తీవ్రఆందోళనకు గురవుతున్నారు. తెలంగాణ రాష్ట్రానికి చెందిన అనేక మంది2014వరకు దూరవిద్య ద్వారా చదువుకున్నారని అదే కొనసాగింపుగా తాముకూడా కోర్సులుపూర్తి చేశామని అభ్యర్థులు చెప్తున్నారు. రాష్ట్రం ఏర్పడ్డాక యుజిసి నిబంధన అమల్లోకి వచ్చిందని దానిని అధికారులు ప్రచారం చేయకుండా ఇప్పుడు ఉద్యోగం నోటిఫికేషన్లలో వీరుఅనర్హులంటూ పేర్కొనడం ఏంటని విద్యార్థులు ప్రశ్నిస్తున్నారు. విద్య ఉమ్మడి జాబితాలో అంశమని ఎంసెట్‌లోప్రవేశాలకు ఉమ్మడి రాష్ట్రవిద్యార్థులకు అవకాశం ఇస్తున్నారని కావున2024వరకైనా ఆయావర్సిటీలలో చదివిన విద్యార్థులు పట్టాలు చెల్లుబాటు అయ్యేలా చర్యలు తీసుకోవాలి. ●

# అశ్లీలతకు తావులేని సాంకేతిక పరిజ్ఞానం అవసరం



సుంకవల్లి సత్తిరాజు

అందమైన ప్రపంచంలో వింతలెన్నో, విడ్డూరాలెన్నో. ఎన్నో జీవరాశులకు నిలయం భూగోళం. అన్నింటిలో విశిష్టం మానవ ప్రపంచం. అనేక నాగరికతలతో, భాషా, సాంస్కృతిక వైవిధ్యాలతో భూగోళంపై విశిష్టమైన స్థానాన్ని సంతరించుకున్న మానవ జాతి తన మేధస్సుతో, సౌకర్యవంతమైన జీవన విధానం అలవరచుకున్నది. విజ్ఞానశాస్త్రం ఎన్నో ఆవిష్కరణలను ప్రపంచానికి అందించింది. ఎవరికీ అర్థం కాని ప్రపంచం నేడు మనగుప్పెట్లో ఇమిడిపోయేటంత చిన్నగా తయారైనది. నెలల తరబడి సంవత్సరాల తరబడి సముద్ర ప్రయాణాలు చేస్తేగాని విదేశాలకు వెళ్లలేని పరిస్థితుల నుండి గంటల్లో, రోజుల్లో విదేశాలను చుట్టేసి రాగలగడం విజ్ఞానం అందించిన అద్భుతం. సాంకేతిక పరిజ్ఞానంశరవేగంగా పరుగులుతీస్తున్నది. సాంకేతిక పరిజ్ఞానం సహాయంలో మానవ జీవితం అత్యంత సౌకర్యవంతంగామారింది. ఇదే సందర్భంలో నిర్మాణాత్మకమైన పాత్ర పోషించవలసిన సాంకేతిక రంగం విలువల క్షీణతకు దారి చూపిస్తున్నది. మంచికోసం వినియోగించవలసిన సాంకేతిక పరిజ్ఞానాన్ని చెడు ఆలోచనలకు అడ్డాగా మార్చడం అనైతికం. నేడు అనేక సాంఘిక మాధ్యమాలు అందుబాటులోకి వచ్చాయి. అపరిమితమైన స్వేచ్ఛను తెచ్చిపెట్టాయి. అయితే ఇలాంటి స్వేచ్ఛను దుర్వినియోగం చేయడం ఆందోళనకరం. కొత్తపుంతలు తొక్కుతున్న సాంకేతికత మనిషి విధించుకున్న విలువలను అనేక కట్టుబాట్లను తుంగలో తొక్కుతున్నది. మంచి కంటే చెడుకి ఆకర్షణ ఎక్కువ. నేటి యువతరం తమకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని స్వార్థ ప్రయోజనాల కోసం, ఇతరులను హింసించడం కోసం, అశ్లీలత కోసం దుర్వినియోగపరచడం క్షంతవ్యంకాదు. మానవ మేధస్సు మానవాళిపై నైతిక పతనంవైపు దిగజార్చడం సబబుకాదు. సాంకేతిక విప్లవం విజ్ఞానాన్ని పెంపొందిస్తున్న మాట వాస్తవం. గతంలో మనకు ఏ చిన్నసలహా కావాలన్నా ఇతరుల మీద ఆధారపడేవారం. మన అనుమానాలను నివృత్తి చేసేవారికోసం పడేఅన్వేషణలో అష్టకష్టాలు పడేవారం. ఇప్పుడాపరిస్థితి లేదు. క్షణాల్లో మన సందేహాలను నివృత్తి చేసుకునేందుకు 'అంతర్జాలం' ఒక అద్భుతమైన మంత్రదండంలా మనముందు ప్రత్యక్షమవుతున్నది. టి.విలు, మొబైల్ ఫోన్లు, కంప్యూటర్లు సాంకేతిక రంగంలో పెనుమార్పులకు నాంది పలికాయి. సాంకేతిక విప్లవం మానవ జీవితాన్నే మార్చేసింది. సాంకేతిక సాధనాల వలన నేటి ప్రపంచమే ఒక కుగ్రామంగా



మారిపోయింది. విజ్ఞానాన్ని, వినోదాన్ని పంచుతూ సాంకేతిక విప్లవం మన జీవితాల్లో ఒక భాగమైపోయింది. అయితే సాంకేతిక పరిజ్ఞానాన్ని సరైన దారిలో నడిపించకపోతే లాభాలకంటే నష్టాలే అధికంగా ఉంటాయి. విద్యతో వివేకాన్ని పెంపొందించుకోవచ్చు. అహంకారాన్ని అలవరచుకోవచ్చు. అలాగే సాంకేతిక విద్యానైపుణ్యంతో నిర్మాణాత్మకమైన ఆలోచనలను పెంపొందించుకోవచ్చు. విధ్వంసానికి వినియోగించవచ్చు. మన ఆలోచనా విధానంలోనే సర్వం ఇమిడిఉన్నది. సద్వినియోగంతో అభివృద్ధిని పెంపొందించవచ్చు. దుర్వినియోగంతో పతనాన్ని కొనితెచ్చుకోవచ్చు. తాను చెడిందే కాకుండా ఇతరలను చెడగొట్టడానికి కూడా సాంకేతిక విద్య నేడు అందుబాటులో ఉంది. నేటి యువత సాంకేతిక పరిజ్ఞానాన్ని సక్రమంగా ఉపయోగించుకోవడం లేదు. విజ్ఞానాన్ని వినాశనానికి, వ్యక్తిగత, సామాజిక పతనానికి వినియోగించడం దారుణం. ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో సాంకేతిక పరిజ్ఞానం విరివిగా ఉపయోగపడుతున్నది. క్షణాలమీద పనులన్నీ జరిగిపోతున్నాయి. సాంకేతిక విప్లవం పరిణామాలను యువత సరైన రీతిలో వినియోగించాలి. సాంకేతిక పరిజ్ఞానం అందుబాటులోకి రావడంతో మానవ మేధస్సుకు పదునుతగ్గిపోయింది. ఆలోచనా విధానం మారిపోయింది. పుస్తకపఠనం తగ్గిపోయి, అంతర్జాల విన్యాసం పెరిగిపోయింది. వాట్సాప్, ఫేస్‌బుక్, ట్విట్టర్ల వాడకం పెరిగింది. మంచికోసం ఉపయోగపడవలసిన సాంఘిక మాధ్యమాలు అసభ్యతకు, అశ్లీలతకుదారితీస్తున్నాయి. అన్ని రంగాల్లోనూ ఈ సాంకేతిక విప్లవ పైశాచికత్వం కట్టలు తెంచుకుని కరాళనాట్యం చేస్తున్నది. విద్యాధికులు కూడా సాంఘిక మాధ్యమాలను దుర్వినియోగపరచడం సభ్యతకు తిలోదకాలివ్వడమే. ఇక విద్యార్థులలో మొబైల్ వాడకం విచ్చలవిడిగా పెరిగిపోయింది. అసభ్యకరమైన సన్నివేశాలను తిలకిస్తూ చిరుప్రాయంలోనే చెడుదార్లు పడుతున్నారు. కొంత మంది యువతకు పగలూ రాత్రీ అనే తేడా లేకుండా కూర్చున్నా, నిలుచున్నా, నడుస్తున్నా మొబైల్ చాటింగే తప్పమరో ధ్యాస లేదు. సెల్ఫీల మోజులో సభ్యతకు తిలోదకాలివ్వడం దారుణం. తినడం, తాగడం కూడా వాట్సాప్, ఫేస్‌బుక్ స్టేటస్లుగా పెట్టడం విడ్డూరం. మేకప్‌లతో, డాన్సులతో, అర్థనగ్నవిన్యాసాలతో చిరునవ్వులుచిందిస్తూ అందే తమస్టేటస్‌కు సింబల్‌గా భావిస్తూ స్టేటస్‌లు పెట్టడం వలన దేశానికి ఏమిప్రయోజనం? అశ్లీలత ఆనందిస్తూ, అదే జీవితమనే భ్రమలో బతుకుతూ చాలామంది విద్యార్థులు, యువతీయువకులు బద్ధకస్తులుగా, సోమరిపోతుల్లా మానసిక రోగుల్లా తయారవుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సాంకేతిక రంగంలో వస్తున్న వికృత పోకడలపై మంచి, చెడు తారతమ్యం తెలిసేలా నేటి విద్యార్థులకు, యువతకు దశాదిశానిర్దేశనం చేయాలి. సాంకేతిక విద్య నిర్మాణాత్మకమైన కార్యక్రమాలకే గాని నైతిక విలువల విధ్వంసానికి వినియోగించరాదనే సత్యాన్ని విశదీకరించాలి. సాంకేతిక విజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూనే దీనివలన తలెత్తిన దుష్పరిణామాలకు దూరంగా ఉండాలి. సాంకేతిక రంగంలోని సవ్యమైన విధానాలను మాత్రమే అనుసరిస్తూ గ్రంథపఠనానికే నేటి యువత అత్యధిక ప్రాధాన్యత నివ్వాలి. మనిషిలో ఆలోచన రావాలి. అందుకు మంచి పుస్తకాలు చదవాలి. గ్రంథపఠానికి పూర్వవైభవం రావాలి. ●

# కక్షిదారుడికి న్యాయం చేయడమే ఆదర్శ న్యాయస్థానాల లక్ష్యం

గుంటూరు లీగల్, ఆగస్టు 28, ప్రభాతవార్త : ఎన్నో కష్టాలతో, బాధలతో కోర్టుకు వచ్చే కక్షిదారునికి ఊరట ఇచ్చేలా న్యాయమైన పరిష్కారాన్ని అందివ్వటమే న్యాయవాదుల, ఆదర్శ న్యాయస్థానాల లక్ష్యం కావాలని రాష్ట్ర మానవ హక్కులకమీషన్ చైర్మన్ మాందాత సీతారామమూర్తి పేర్కొన్నారు. ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జె.సి. లా కళాశాలలో, రాష్ట్రస్థాయి న్యాయశాస్త్ర విద్యార్థుల సమావేశం జరిగింది రాష్ట్ర ప్రధాన కార ్యదర్శి నర్రా శ్రీనివాసరావు సమావేశానికి అధ్యక్షత వహించారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థి న్యాయవాదులతో జస్టిస్ సీతారామమూర్తి మాట్లాడుతూ, న్యాయవాదులు తమ సమయాన్ని తీసుకొని

**--రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ చైర్మన్ జస్టిస్ మాందాత సీతారామమూర్తి**




సహనంతో కక్షిదారుల సమస్యలు ఆలకించాలన్నారు. హక్కుల గురించి తెలుసుకోవాలంటే ప్రతి చట్టంపై ప్రాథమికమైన పరిజ్ఞానం అవసరమని న్యాయవాది నిత్య విద్యార్థిగా కొత్త చట్టాలను ఆకలింపు చేసుకోవాలన్నారు. రాష్ట్ర మానక హక్కుల్ కమీషన్ గురించి ప్రస్తావిస్తూ వివిధ కారణాలతో ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో నాలుగేళ్ళ పాటు కమీషన్ పనిచేయలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రతిరోజు రాష్ట్రవ్యాప్తంగా విచారణకు అర్హమైన 40కేసులు తన ముందుకు వస్తాయని, ఆయా కేసులను సామాజిక న్యాయదిశగా పరిష్కరించాల్సి ఉంటుందన్నారు. కమీషన్ చైర్మన్ చాలా కేసుల్లో తన తెలివితేటలతో కాకుండా, సున్నితమైన హృదయంతో, మనసుతో వ్యవహరించవలసి ఉంటుందని పేర్కొన్నారు. మానవత్వంతో ఆలోచించి పరిష్కరించాలి ్సన కేసులు మరికొన్ని ఉంటాయన్నారు. ప్రధానంగా కమీషన్‌కు వచ్చే కేసుల్లో సానుకూల దృక ్పధంతో వ్యవహరించాల్సి ఉంటుందని, ఇతరులను కష్టపెట్టి సంతోషించటం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు. ఎదుటి వారి మనసులు గెలుచుకుంటే ఆ బంధం కలకాలం నిలబడుతుందని తెలిపారు. తమ కమీషన్ కు ప్రభుత్వ ఉదో ్యగులపై కూడా ఫిర్యాదులు వస్తుంటాయని , అయితే అందర్ని తప్పు పట్టలేమని చెప్పారు. అన్ని రంగాల్లో ప్రస్తుతం అనైతికత పెరిగిపోయిందని, ఆందోళన వ్యక్తం చేశారు. న్యాయశా స్త్ర విద్యార్థ్ధులు మాతృభాషతో పాటు ఇంగ్లీష్ పై కూడా పట్టుసాధించాలని ఎక్కువగా చదువుతూ సంస్కారవంతమైన న్యాయవాదిగా ఎదగాలని సూచించారు.

**--రాష్ట్రంలో మానవహక్కుల క్యాంపు కోర్టులు**

రాష్ట్రంలో క్యాంపు కోర్టులతోపాటు, మానవహక్కులపై అవగాహన కార్యక్రమాల దిశగా మానవ హక్కుల కమిషన్ యోచిస్తుందని చైర్మన్ జస్టిస్ మాందాత సీతారామమూర్తి వెల్లడించారు. అంతిమంగా న్యాయవాదులు, న్యాయస్థానాలు సంయుక్తంగా కక్షిదారుని సంతృప్తిపరిచే విధంగా వ్యవహరించాలని వివరించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి.పార్ధసారథి, ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, జెకెసి కళాశాల కార్యదర్శి జాగర్లమూడి మురళీమోహన్, జెసి లా కళాశాల ప్రిన్సిపల్ చిట్టినేని సుధాకర్‌బాబు, కెఎల్ యూనివర్సిటీ లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రంగయ్య, ఐలు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.సలీం, గుంటూరు జిల్లా అధ్యక్షుడు డాక్టర్ షేక్ సయ్యద్ బాబు, తదితరులు విద్యార్థి న్యాయవాదులకు విభిన్న అంశాలు, చట్టాలపై అవగాహన కల్పించారు.

**--జిల్లాలో అవగాహన కార్యక్రమాలకు ముందుడుగు**

కార్యక్రమానంతరం జస్టిస్ మాందాత సీతారామమూర్తిని, గుంటూరు జిల్లా ప్రధాన న్యాయమూర్తి వై.వి.ఎస్.బి.జి పార్ధసారథి మర్యాదపూర ్వకంగా కలిశారు. మానవహక్కులపై జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు తాము సుముఖంగా ఉన్నామని, ప్రభుత్వ అధికారుల సహకారంతో ఈ కార్యక్రమాలు ఏర్పాటు చేసేందుకు షెడ్యూల్ ప్రకటించాలని జస్టిస్ మాందాతను పార్ధసారధి కోరారు.

# ఏఎన్‌యుబిఓఎస్ కమిటీ సభ్యునిగా డాక్టర్ శామ్యూల్‌రెడ్డి



గుంటూరు కల్చరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ సైకాలజీ కోర్స్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ సభ్యులుగా స్పందన ఈదా ఇంటరే ్నషనల్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ ఈదా శామ్యూల్‌రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ ఉత్తర్వులు జారీచేశారు. బోర్డు ఆఫ్ స్టడిస్‌లో ఎన్జీవో విభాగం కింద శామ్యూల్‌రెడ్డిని నియమించారు. ఈ పదవిలో ఆయన రెండేళ్ళు కొనసాగనున్నారు. నాగార్జున వర్సిటీ పరిధిలో సైకాలజీ కోరు ్స సిలబస్ రూపకల్పన, మార్పులు చేర్పులు తదితర అంశాలపై బోర్డు ఆఫ్ స్టడీస్ నిర్ణయం తీసుకుంటుంది. ఈ సందర్భంగా డాక్టర్ శామ్యూల్‌రెడ్డి మాట్లాడుతూ సైకాలజీ బోర్డు ఆఫ్ స్టడిస్ సభ్యులుగా నియిమించిన విసి రాజశేఖర్ కి సహకరించిన చైర్మన్ డాక్టర్ ప్రసాద్‌బాబు, డాక్టర్ టిడి విమల లకు కృతజ్ఞతలు తెలిపారు. ఫౌండేషన్ తరుపున రెండేళ్ళ నుంచి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, బోర్డు ఆఫ్ స్టడీస్ మెంబర్ పదవి మరింత బాద్యత పెంచిందని తెలిపారు. డాక్టర్ ఈదా శామ్యూల్‌రెడ్డి కి ఫౌండేషన్ డైరెక్టర్ ఈదా అంజిరెడ్డి, గౌరవ డైరెక్టర్ డాక్టర్ సిహెచ్‌ఎస్ శ్రీనివాసమూర్తి, నేషనల్ కోర్ కమిటీ అధ్యక్షులు మీరావలి, జాతీయ కమిటీ అధ్యక్షులు డాక్టర్ జి.రాజేశ్వరరావు, మహిళా విభాగం కార్యదర్శి ఉషాగిరి తదితరులు శుభాకాంక్షలు తెలిపారు.

# 'సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తత అవసరం'

గుంటూరు అర్బన్, ఆగస్టు 28, ప్రభాతవార్త : సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండి ప్రజలు జ ్వరాలు రాకుండా తగు జాగ్రత్తలు పాటించాలని తెదేపా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సీనియర్‌నేత డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు. ఆదివారం స్థానిక వెంకటప్పయ్య కాలనీలో ప్రజావైద్యశాల నిర్వాహకులు డాక్టర్ శేషయ్య ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరంలో పాల్గొన్న రోగులకు వైద్య పరీక్షలు, మందులు ఉచితంగా పంపిణీచేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శేషయ్య మాట్లాడుతూ శివారు ప్రాంతాల్లో నివశించే నిరుపేదల సౌకర్యార్థం ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఆర్థిక ఇబ్బందుల కారణంగా అనేకమంది నిరుపేదలు వైదా ్యనికి



దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. అలాంటివారి కోసం తాను గుజ్జనగుండ్లలో ప్రజావైద్యశాలను స్థాపించి కడు నిరుపేదలకు ఉచిత వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు. తెలుగుదేశం పార్టీలో కార్యకర్తల పాత్ర క్రియాశీలకమన్నారు. పశి ్చమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ఉన్న ప్రతి కార ్యకర్తకి అండగా నిలిచి వారికి ఉచితంగా వైద్యం అందించేందుకు నిర్ణయించుకున్నట్లు ఆయన తెలిపారు.

# గుంటూరు వార్త



# 'రంగ రంగ వైభవంగా' టీం సందడి



మంగళగిరి, ఆగష్టు 28, ప్రభాతవార్త : మెగాస్టార్ చిరంజీవి మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా నటించిన "రంగ రంగ వైభవంగా" చిత్రం ప్రమోషన్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి మంగళగిరికి చెందిన చిరంజీవి యువత రాష్ట్ర ఉపాధ్యక్షుడు కంకణాల శంకర్, నీలాద్రి వంశీ, రేవంత్, కాపరౌతు సుందరయ్య హాజరై వైష్ణవ్‌తేజ్ ను అభినందించారు.

# ప్రభుత్వ ఉద్యోగుల సంఘంచే దంత వైద్యశిబిరం



గుంటూరు, ఆగస్టు 28, ప్రభాతవార్త: ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో ప్రత్యూష డెంటల్ సౌజన్యంతోన ప్రభుత్వ ఉద్యోగులకు, పెన్షనర్లకు, వారి కుటుంబ సభ్యులకు నిర్వహించిన ఉచిత దంత వైద్యశిబిరం విజయవంతమైంది. కార్యక్రమంలో డాక్టర్ కొండా ప్రత్యూష, , డాక్టర్ నసీమా, డాక్టర్ సునీల్ పరీక్షలు నిర్వహించారు. అనంతరం అవరసరమైన మందులు పంపిణీ చేశాఉ.. కార్యక్రమంలో గుంటూరుజిల్లా అధ్యక్షుడు చాంద్ బాషా, ప్రధాన కార్యదర్శి శివారెడ్డి , నగరశాఖ అధ్యక్షుడు నాగేశ్వరరావు, ట్రెజరర్ ఎం.శ్రీనివాసరావు, వాణిజ్య పన్నుల శాఖ గుంటూరు డివిజన్ అధ్యక్షుడు ప్రసాద్, నరసరావుపేట డివిజన్ అధ్యక్షుడు కిషోర్, జిల్లా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు పి.కేశవరెడ్డి, ప్రధాన కార్యదర్శి ముత్తయ్య, కార్మిక సంఘ నాయకుడు రత్తయ్య, హుస్సేన్ ఖాన్, భారత్, అరిఫ్సెన్, జిల్లా కోశాధికారి జె.గోపీనాథ్, ఉద్యోగ సంఘ నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో మంగళగిరి విద్యార్థి ప్రతిభ



మంగళగిరి, ఆగస్టు 28, ప్రభాతవార్త : ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఈనెల 26నుంచి 28వరకు మూడురోజుల పాటు జరిగిన ఆంధ్రప్రదేశ్ అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ -2022 రాష్ట్రస్థాయి పోటీల్లో మంగళగిరి నగరానికి చెందిన ఎం.మధుబాబు అనే విద్యార్థి 80మీటర్ల హర్డిల్స్ అండర్ -16 విభాగంలో ప్రథమస్థానం కైవశం చేసుకున్నాడు. మధుబాబు సికే హైస్కూల్లో ఇంటర్ చదువుతున్నాడు. మధుబాబు రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానం సాధించడం పట్ల సికే కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు హర్షం వ్యక్తంచేస్తూ విద్యార్థికి అభినందనలు తెలిపారు.

**మధుబాబుకు అభినందన**

అంతర్ జిల్లాల జూనియర్ అథ్లెటిక్స్ రాష్ట్రస్థాయి పోటీల్లో మధుబాబు ప్రతిభ కనబరచటం పట్ల ప్రెస్‌క్లబ్ ఐబిఎన్ భవన్ మంగళగిరి అధ్యక్షులు ఐ.వేంకటేశ్వరరెడ్డి సె క్రటరీ దయాకర్ కోశాధికారి సిహెచ్ రామకృష్ణ, జర్నలిస్టులు బత్తుల సాంబశివరావు, దామర్ల అన్వేష్, షేక్ సుభాని, బాపనపల్లి శ్రీనివాసరావు, మట్టుకొయ్య కృష్ణ, బత్తిన శ్రీనివాసరావు తదితరులు అభినందనలు తెలిపారు.

# ఈతకు వెళ్లి విద్యార్థి మృతి

తుళ్లూరు ఆగస్టు28. ప్రభాతవార్త: ఈతకు వెళ్లి ఇంటర్ విద్యార్థి మృతి చెందిన ఘటన శనివారం తుళ్లూరు మండలం నెక్కళ్లు గ్రామంలో చోటు చేసుకుంది. నెక్కళ్లు గ్రామానికి చెందిన జగదీష్(16) మరో నలుగురు స్నేహి తులతో కలిసి నెక్కల్లులో ఎన్14 పక్కన ఉన్న తాబేలు చెరువులో ఈతకు వెళ్లారు. చెరువులో పలుచోట్ల భారీ గుంతలు, ఊబి ఉండడంతో విద్యార్థి జగదీష్ మునిగిపోయాడు. ఇంతలో అతని స్నేహితు పెద్దపెద్ద కేకలు వేస్తూ చుట్టుపక్కల వారికి సమాచారం ఇచ్చారు. గజ ఈతగాళ్లు వచ్చి గాలింపులు జరిపారు. చెరువులో మునిగిన జగదీష్‌ను గుర్తించగా అప్పటికే మృతిచెందాడు. విద్యార్థి మృతితో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తుళ్లూరు సీఐ ఆనందరావు తెలిపారు.

# తెలుగు భాషాదినోత్సవ వేడుకలు

గుంటూరు కల్చరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త : తెలుగు భాష గొప్పదనం, ఔన్నత్యం, విశిష్టతను రాబోయే తరాలకు అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందని, అవగాహన సంస్థ ఆధ్వర్యంలో రెండురోజుల పాటు నిర్వహిస్తున్న తెలుగు భాషాదినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కవులు, సాహితీవేత్తలు పిలుపు నిచా ్చరు. తొలుత గిడుగు రామ్మూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వేడుకల్లో ప్రముఖకవి, సాహితీవేత్త డాక్టర్ రావి రంగారావు మాట్లాడుతూ తెలుగు ప్రభుత్వాలు చేయలేని పనిని తెలుగుప్రజలంతా చేయగలిగితే, తెలుగు భాషా వికాసానికి దీక్షపూనితే తెలుగుభాషను సుసంపన్నం చేసుకో గలుగుతామన్నారు. సాహితీవేత్త ముప్పాళ్ళ వి.ఎస్.ప్రసాదరావు




మాట్లాడుతూ మనరా ష్ట్ర ప్రభుత్వం తెలుగుభాషను చిన్నచూపు చూస్తుందని, తెలుగు మాద్యమంలో చదువుకుంటే ఉద్యోగాలు రావని, ప్రభుత్వ పాఠశాలలన్నింటిలో ఇంగ్లీషు మాధ్యమం ప్రవేశ పెట్టిందన్నారు. మాతృభాషలో విద్యాభ్యాసం ఆలోచనా శకి ్తని పెంచు తుందనే విషయాన్ని గ్రహించి ప్రభుత్వం మంకుపట్టు వీడా లన్నారు. కార్యక్రమంలో ఎవికె సుజాత, పింగళి భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## 'వినియోగదారుల సేవలకు తొలి ప్రాధాన్యం'

గుంటూరు విద్య, ఆగస్టు 28, ప్రభాతవార్త : వినియోగదారులకు మన్నికైన సేవలను అందించడంలో మలబార్ గోల్డ్ సంస్థ తొలి ప్రాధాన్యతలో ముందుభాగంలో ఉంటుందని సంస్థ చైర్మన్ ఎం.పి.అహ్మద్ పేర్కొన్నారు. ఆదివారం లక్ష్మీపురం షోరూం పునఃప్రారంభ సందర్భంగా అహ్మద్ పలు అంశాలపై మాట్లాడారు. విశేషమైన శ్రేణిలో అన్ని రకాల బంగారు, ప్లాటినం, డైమండ్ తదితర అభరణముల ప్రదర్శన షోరూంలో ఉంటుందని అన్నారు. మా సేవలను వృది ్ధ చేయడానికి మెరుగుపర్చడానికి వినియోగదారులు అందించే మద్దతు మాకెంతో సహాయ పడిందని పేర్కొన్నారు. మలబార్ గ్రూపు సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి మహిలా సాధికారత కొరకు ఖర్చు చేస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో స్టోర్ డైరెక్టర్ నదీర్, అసిస్టెంట్ డైరెక్టర్ రహమాన్ స్టోర్ మేనేజర్ వరప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ గోపికిరణ్, పాల్గొన్నారు.

# నేడు నగరపాలక సంస్థలో 'స్పందన'



గుంటూరు నగరపాలక సంస్థ, ఆగస్టు 28, ప్రభాతవార్త : స్థానిక సమస్యలపై అర్జీలు స్వీకరించే స్పందన కార్యక్రమం నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో జరుగుతుందని నగర కమీషనర్ కీర్తి చేకూరి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు స్పందన కార్యక్రమం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ప్రజలనుండి నేరుగా ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. సచివాలయాల్లో ప్రతిరోజు మధ్యాహ్నం 3నుంచి 5గంటల వరకు స్పందన జరుగుతుందని, స్థానికంగా పరిష్కారం కాని సమస్యలపై కమీషనర్‌కి అర్జీలు ఇవ్వవచ్చని తెలిపారు.

# 'కలం నా ఆయుధం' ఆవిష్కరణ

గుంటూరు కల్చరల్, ఆగస్టు 28, ప్రభాతవార్త : ఆరు దశాబ్దాల పాటు పాత్రికేయుడిగా, సంపాదకుడిగా జాతీయవాదిగా దీరత్వంతో, విలువలతో జీవనం గడిపిన కోటంరాజు రామారావు వర్తమాన భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమని ప్రముఖ రచయిత్రి అనువాదకురాలు డాక్టర్ చిల్లర భవానిదేవీ పేర్కొన్నారు. జయ చాముండేశ్వరీ పబ్లికేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయ దిగ్గజం, కీర్తిశేషులు కోటంరాజు రామారావు రచించిన ""మై పెన్ ఈజ్ మై స్వార్డ్" పుస్తకాన్ని తెలుగులో "కలం నా




ఆయుధం"గా కందిమళ్ళ శివప్రసాద్ అనువదించిన పుస్తకావిష్కరణ సభ స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని అన్నమయ్య గ్రంథాలయం ఆవరణలో ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ముఖ్యఅతిధిగా పాల్గొని పుస్తకాన్ని ఆవిష్కరించిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం విశ్రాంత న్యాయమూర్తి జస్ట ిస్ కె.జి.శంకర్ మాట్లాడుతూ అనువాద రచయితగా కందిమళ్ళ శివప్రసాద్ కృత కృత్యులయ్యారన్నారు. రచయిత కాట్రగడ్డ దయానంద్ మాట్లాడుతూ జాతీయస్థాయిలో పత్రికారంగంలో ఖ్యాతిగాంచిన కాటంరాజు రామారావు తెలుగు వారందరికీ గర్వకారణమన్నారు. ప్రముఖ సాహితీవేత్త మోదుగుల రవికృష్ణ మాట్లాడుతూ అలనాటి పత్రికారంగంలో ఉన్నత ప్రమాణాలతో వెలుగొందిన కోటంరాజు రామారావు పుస్తకాన్ని తెలుగీకరించిన శివప్రసాద్ గొప్ప సాహసం చేశారని కొనియాడారు. సభకు అధ్యక్షత వహించిన సాహితీవేత్త డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు పత్రికారంగం పాత్రికేయుల విలువలు నానాటికి దిగజారిపోతున్న నేపధ్యంలో "కలం నా ఆయుధం" పుస్తకం వర్తమాన సమాజానికి దివిటిగా ఉందని ప్రశంసించారు. కార్యక్రమంలో పలువురు సాహిత్యలు, సాహిత్యాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 18మంది హెచ్‌ఎంలకు ఇన్‌చార్జి ఎంఇఓలుగా బాధ్యతలు

గుంటూరు విద్య, ఆగస్టు 28, ప్రభాతవార్త : గుంటూరు పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని పలు ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులుగా పనిచేస్తున్న 18మందికి సమీప మండలాలకు ఇన్‌చార్జి బాధ్యతలను కేటాయిస్తూ గుంటూరు ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఉత్తర్వులు జారీచేశారు. గురజాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం ఎస్.వి.ఆర్ ్వ ప్రసాద్‌ను గురజాల మండల విద్యాశాఖాధికారిగా, వినుకొండ హెచ్‌ఎం వి.ఏసుబాబును బొల్లాపల్లి ఎంఈఓ గా విజయపూరిసౌత్ హెచ్‌ఎం ఐ.వెంకటేశ్వర్లు ను రెంటచింత ఎంఈవోగా ఎంఈవో రాజశేఖర్‌కు అమరావతి ఎంఈవో గా బాధ్యతలు కేటాయించారు. నంబూరు జెడ్పి హైస్కూల్ హెచ్‌ఎంవి జయరామిరెడ్డి కి మేడికొండూరు ఎంఈవో బాధ్యతలను కేటాయించారు. చేబ్రోలు ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం జె.సుబ్బారావుకు చేబ్రోలు ఎంఈవో బాధ్యతలు అప్పగించారు. ప్రభుత్వ ఉర్దూ బాయిస్ హైస్కూల్ గుంటూరు హెచ్‌ఎంకు ఫిరంగిపురం ఎంఈఓ బాధ్యతలను, ప్రభుత్వ ఉర్దూ బాలికల హైస్కూల్ హెచ్‌ఎం అయిన బి.విజయలక్ష్మికి వట్టిచెరుకూరు ఎంఈవో బాధ్యతలను, గుంటూరు పొత్తూరువారితోట ప్రభుత్వ హైస్కూల్ హెచ్‌ఎం అయిన ఎస్ వేంకటేశ్వర్లు కు కొల్లిపర ఎంఈఓ బాధ్యతలు అప్పగించారు. అద్దంకి పి.వి.రాఘవరావును బట్టిప్రోలుకు ఎం.రమేష్‌ను చెరుకపల్లికి కె.సురేష్‌ను చీరాలకు జి.శాంతకుమారిని నిజాంపట్నంకు కె.మాధవరావును, కొల్లూరుకు ఎం.వి.నాగరత్నంను ఇంకొల్లుకు జి.వెంకటేశ్వర్లును, చినగంజాంకు వి.వెంకటేశ్వరరావులను ఇన్‌చార్జ్ మండల విద్యాశాఖాధికారులుగా నియమిస్తూ ఆర్‌జెడి ఉత ్తర్వులు జారీచేశారు.

# జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీలకు మణికంఠ



గుంటూరు స్పోర్ట్ ్స, ఆగస్టు 28, ప్రభాతవార్త : బెంగుళూరులోని ద్రావిడ్ స్టేడియంలో సెప్ట ెంబర్ 21నుంచి 23వ తేది వరకు జరగనున్న సిఐఎస్‌సిఈ జాతీయ రైఫిల్ షూటింగ్ పోటీలకు గుంటూరు జిల్లా వెనిగండ్ల గ్రామానికి చెందిన గడ్డం వెంకట మణికంఠ సబ్ జూనియర్స్ 10మీటర్ల ఎయిర్‌రైఫిల్ విభాగంలో పాల్గొంటున్నాడు. గతంలో గుంటూరులో జరిగిన ఆంధ్రా తెలంగాణా ఉమ్మడి రాష్ట్రాల సిఐఎస్‌సిఈ పాఠశాల రైఫిల్ షూటింగ్ పోటీల్లో పాల్గొని రజత పతకం సాధించి జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు. మణికంఠ ఎంపికపట్ల పలువురు అభినందించి భవిష్యత్‌లో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆశాభావం వ్యక ్తంచేశారు.

ప్రభాత వార్త

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను**

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు పల్నాడు, గుంటూరు జిల్లాల్లో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తి గలవారికి స్టాఫ్‌రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

**అభ్యర్థులకు కావలసిన అర్హతలు**

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- ఇంటర్ లేదా డిగ్రీ
- స్థానికంగా నివాసం
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

**స్టాఫ్ రిపోర్టర్లు, న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు**

మాచర్ల, మాచర్ల మునిసిపాలిటీ, పిడుగురాళ్ల టౌన్, పిడుగురాళ్ల రూరల్, సత్తెనపల్లి, సత్తెనపల్లి టౌన్, సత్తెనపల్లి రూరల్, పత్తిపాడు, పత్తిపాడు టౌన్, పెదకూరపాడు, పెదకాకాని

దుగ్గిరాల, నిజాంపట్నం, వట్టిచెరుకూరు, మేడికొండూరు, చేబ్రోలు

ఆసక్తిగల అభ్యర్థులు తమ బయోడేటాతో సంప్రదించగలరు

**'వార్త' యూనిట్ కార్యాలయము**

NH-5, చిలకలూరిపేట రోడ్, అంకిరెడ్డిపాలెం, గుంటూరు

ఫోన్ : 98481 71767

# డి విటమిన్ సరిపోతోందా ?



**చాలామందికి ఎండ పొడే తగలకుండా పోతుంది. కానీ దీని వల్ల బోలెడు ఆరోగ్య సమస్యలు ఉన్నాయని తెలుసా?**

▸ శరీరానికి కావాల్సిన డి విటమిన్ ఎండ నుంచే వస్తుంది. దీని లోపం ప్రారంభంలో పెద్దగా తెలీదు.కానీ పోనుపోనూ కీళ్లనొప్పులు, నడుంనొప్పి, అలసిపోవ డం, డిప్రెషన్, నిద్రలేమి వంటి సమస్యలొస్తాయి. బరువు పెరగడం, విటమిన్ లోపం, ఇమ్యూనిటీ, ఎముకల బలం తగ్గడానికీ కారణమవుతుంది. కాబట్టి, వారానికి కనీసం రెండు రోజులు ఉదయాన్నే ఎండలో కొంత సమయం గడపాలి. కనీసం 15-20 నిమిషాలుండేలా చూసుకోవాలి. దీంతోపాటు కొన్ని ఆహార పదార్థాలను తరచూ తీసుకుంటే.. ఈ లోటును కొంత వరకూ భర్తీ చేసుకోవచ్చే.

▸ రోజుకు రెండు వెల్లుల్లి రెబ్బలు లేదా నాలుగు లవంగానుల పరగడుపున లేదా రాత్రి భోజనం తర్వాత తీసుకోవాలి. వారానికోసారి మాష్రూమ్‌ను తీసుకుంటే శరీరంలో విటమిన్ డి స్థాయులను నిలకడగా ఉంచుతుంది. రాగి





రోటీ, ఆవాలు, పసుపులను ఆహారంలో చేర్చుకున్నా ఫలితం ఉంటుంది. ▸ రోజు చిన్నముక్క డార్క్ చాక్లెట్‌ను తీసుకోవాలి. కొత్తిమీర, ఆరెంజ్, యోగర్ట్, చీజ్‌లనూ ఎంచుకోవచ్చు. ఇవి ఇమ్యూనిటీని పెంచడానికి సాయపడతాయి. మరీ అవసరమైతే ట్యాబ్లెట్లనూ తీసుకోవచ్చు. దీనికి వైద్యుల సలహాలను తీసుకోవడం తప్పని సరి. ❑

# చిన్నారులకు శక్తినిచ్చే ఆహార ఉత్పత్తులు

**పండంటి తన పాపాయి ఎదుగుతున్నప్పుడు ఎలాంటి ఆహారం అందించాలి అని ఆలోచించింది. ఇంట్లో పెద్దవాళ్లనడిగి మరీ పోషకవిలువలున్న ఆహారంపై అవగాహన పెంచుకుంది. ఆ విషయాలను తనలాంటి అమ్మలతో పంచుకొనేది. ఇదే ఆమెకు ఓ కొత్త ఆలోచననిచ్చింది. చిన్నారులకు శక్తినిచ్చే ఆహార ఉత్పత్తుల తయారీ మొదలు పెట్టి, కోట్ల రూపాయల ఆదాయాన్ని అందుకుంటోంది. అంతేకాదు. పేద పిల్లలెందరికో ఉచితంగా హృద్రోగ చికిత్సనందిస్తోన్న డాక్టర్ హేమప్రియ స్ఫూర్తి కథనమిది.**

హేమప్రియ నటేశన్‌ది తమిళనాడులోని మధురై. ఎంబిబిఎస్ అయ్యాక గోపి నల్లయన్‌తో వివాహం కావడంతో రాయ్‌పుర్ వెళ్లింది. అక్కడే ప్రాక్టీస్ చేసేది. 2014లో ఈ దంపతులకు పాప పుట్టింది. ప్రసవించిన నెల రోజుల తర్వాత తన చిన్నారి విశేషాలను పొందుపరచడానికి 'మై లిటిల్ మోపెట్' బ్లాగును మొదలుపెట్టింది. పాప పెరుగుతున్న కొద్దీ తనలాంటివాళ్ల గురించి తెలుసుకోవడానికి ఫేస్‌బుక్‌లో 'పేరెంటింగ్ అండ్ మామ్ గ్రూప్స్'లో చేరింది. ఓ వైపు బ్లాగులో అనుభవాలు రాస్తూనే, ఈ గ్రూపులో తన సందేహాలను అడుగుతుండేది. అప్పుడే అమ్మ, అత్తగారు చిన్నప్పుడు ఏ తరహా ఆహారం పిల్లలకు అందించేవారో తెలుసుకుంటుండేది. వారు చెప్పినట్లుగా రకరకాల గింజలతో పోషక విలువలున్న పొడులు తయారుచేసి తన పాపాయికి అందించేది. ఈ విషయాలనూ బ్లాగులో పొందుపరిచేది. అలా వీటి గురించి చాలా మంది ఆమెను అడిగేవారు. తమ పిల్లలకూ అందించడానికి ఉత్సాహం చూపించేవారు.

**200 రకాల్లో ....** హేమప్రియ తయారుచేసే పొడుల గురించి తెలుసుకొన్నా తయారీ చాలా సుదీర్ఘంగా, సంక్లిష్టంగా ఉండటంతో అందరూ సొంతంగా చేసుకోలేక పోయేవారు. దాంతో నువ్వే చేసి విక్రయించొచ్చు కదా అని అడిగేవారు. 'ఈ ఆలోచన నాకు నచ్చింది. వెంటనే రాయపుర్ నుంచి మావారితో కలిసి మదురై మచ్చేశా. అమ్మ సాయంతో రకరకాల గింజలతో చేసే హెల్త్ డ్రింక్ పౌడర్ (సత్తుమావు)ను 'మై లిటిల్ మోపెట్' పేరుతోనే ప్రారంభించా. నా బ్లాగులో పాఠకులంతా దీనికి వినియోగదారులుగా మారారు. నెలలోపే ఆర్డర్లు మొదలైపోయాయి. ప్యాకెట్లు కొరియర్‌లో పంపేదాన్ని. నెమ్మదిగా ఉత్పత్తుల సంఖ్యను పెంచుకుంటూ.. రాగి మొలకలు, చిరుధాన్యాలు, ఎండు ఖర్జూరం పొడులు, కుకీస్, క్రేకర్స్, ఎనర్జీ బార్స్, గంజిపొడి, మిల్లెట్ న్యూడిల్స్, దోసెలు ఇలా ఇప్పుడు 200 రకాలను చేస్తున్నాం. మొలకల పొడిలో 19 రకాల గింజలుంటాయి. నెలల పిల్లలకు గంజి రూపంలో ఇవ్వొచ్చు. అన్ని వయసుల పిల్లలకూ పోషకవిలువలున్న పొడులున్నాయి. ప్రస్తుతం రోజుకి 200 ఆర్డర్లను అందిస్తున్నాం. ఈ ఏడేళ్లలో మా ఉత్పత్తులు దేశవ్యాప్తంగా లక్షలాదిమంది తల్లులకు చేరాయి. ఇప్పుడు 50 మందికిపైగా మహిళలకు ఉపాధినిస్తున్నాను. ఇదీ నాకు చాలా సంతోషాని స్తుంది. మదురైలో ఒక యూనిట్‌ను ప్రారంభించాం. గతేడాది మా వార్షికాదాయం రూ.3కోట్లు' అని ఉత్సాహంగా చెప్పుకొచ్చింది హేమప్రియ.

**ఉచిత వైద్యం...** తన బ్లాగులో ఇప్పటికీ పిల్లలకు శక్తినిచ్చే వంటకాలు, వీడియోలు వంటివి పెడుతోంది తను. వారి మానసికారోగ్యాన్ని పెంపొందించే ఆటలు, ఎదుగుదలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కలిగిస్తోంది. భర్తతో కలిసి 'లిటిల్ మోపెట్ హార్ట్ ఫౌండేషన్' ప్రారంభించిందిప. రాష్ట్రవ్యాప్తంగా వైద్యశిబిరాలు నిర్వహించి హృద్రోగ బాధిత చిన్నారులకు ఉచిత చికిత్సలు అందిస్తోంది. 'సౌందర్య' పేరుతో శిరోజాలు, చర్మ ఆరోగ్య సంబంధిత ఉత్పత్తులనూ తయారుచేసి విక్రయిస్తోంది. 'మనసులో ఏదైనా చేయాలని గట్టిగా అనుకుంటే చాలు. లక్ష్యాన్ని చేరుకోవచ్చు' అని చెబుతున్న డాక్టర్ హేమప్రియ ప్రస్థానం స్ఫూర్తిదాయకం ❑





# అందమైన కంచిపట్టు

పండగ వేళ హరివిల్లులోని వర్ణాలని అందిపుచ్చుకుని.. అంచుల్లో అందాలని అద్దుకున్న ఈ కంచిపట్టు చీరల సొగసుల చూసేయండి మరి..





## చెలి చిట్కా



గాజు సీసాలు మురికిపట్టి ఉంటే అందులో బంగాళదుంపలని ఉడికించిన నీటిని వేసి కడిగితే మెరిసి పోతాయి. ❑

## ఆరోగ్య భాగ్యం

# గ్యాస్ ట్రబుల్



డాక్టర్. కె.ఉమాదేవి, తిరుపతి

జీర్ణకోశ వ్యాధుల్లో ప్రధానమైనది గ్యాస్ ట్రబుల్. చిన్నపిల్లల నుంచి పెద్ద వారి వరకు అందర్ని ఇబ్బది పెట్టే సమస్య గ్యాస్ ట్రబుల్. దీన్నే కడుపుబ్బరం అని అంటారు.

**కారణాలు :** ఆధునిక కాలంలో మారిన జీవనశైలి, జంక్ ఫుడ్, వేళకు తినకపోవడం. తీవ్ర మానసిక వత్తిడి, కారణాలు లేకుండా మానసిక ఒత్తిళ్ళు, ఊరికనే కోపం రావడం, సరైన పోషకాహారం తీసుకోకపోవడం, అధిక కాఫీ, టీలు తీసుకోవడం. మత్తు పదార్థాల వాడకం ఎక్కువడం. రాత్రిళ్ళు మేల్కొని ఉడడం, చెడు తిరుగుళ్ల తిరగడం, ఇష్టం వచ్చినట్లు తినడం. టైమ్ ప్రకారం తినకపోవడం, కదలకుండా ఎక్కువ సేపు ఒక చోట ఉండడం, సరైన శారీరక వ్యాయామం లేకపోవడం, ఒత్తిడి, స్ట్రస్, మానసిక, శారీరక అలసట, మానిసిక ఆందోళన, దిగులు, క్రుంకుపాటు, నిర్లక్ష్యం, తెలియని తనం, ఆహారం సరిగా నమిలి మ్రింగకపోవడం, ప్రతిదానిని అధికంగా మందులు వాడడం, చిన్నదానికి తట్టుకోలేకపోవడం ఆలస్యంగా లేయడం. జీర్ణకోశంలో ఇన్ఫెక్షన్స్ మొదలైనవి గ్యాస్ ట్రబుల్ సోకడానికి మూలకారణాలు. వీటికి తోడు బీన్స్, చిక్కుళ్ళు, క్యాబేజి, కాలిఫ్లవర్ శనగపిండి, మైదా ఎక్కువగా తీసుకోవడం, పాలు, పాల ఉత్పత్తులు, స్వీట్స్ వంటి కార్బొహైడ్రేట్స్ ఉత్పత్తులు, చిప్స్, కారాలు, బజ్జీలు వంటి నూనెవస్తువులు ఎక్కువగా తీసుకోవడం, గాలిని ఎక్కువగా మ్రింగడం, మలబద్ధకం, ఇంటవెల్ అవర్ సిండ్రోమ్, హార్మోన్ల ఇంబాలెన్స్, ప్రేగుల కదలికల్లో మార్పులు కదలకపోవడం, ఫుడ్ ఎలర్జీలు, మితిమీరి ఆహారం తీసుకోవడం, కూల్ డ్రింక్స్, ఐస్‌క్రీమ్స్ ఎక్కువగా తినడం వల్ల కూడా గ్యాస్‌సమస్యలొస్తాయి. ప్రేగుల్లో ఉత్పత్తి అయ్యే గ్యాస్‌లో మిథేన్, హైడ్రోజన్ సల్ఫేడ్ వంటి వాయువులు ఎక్కువ తమారవుతాయి.

**లక్షణాలు :** దీనివల్ల కడుపునిండుగా ఉన్నట్లు అన్పించడం ఆకలి లేకపోవడం, పెద్ద శబ్దాలతో త్రేన్పులు రావడం రావడం, కడుపు ఉబ్బరం పోవడం, పెద్ద శబ్దాలతో త్రేన్పులు రావడం, కడుపు ఉబ్బరం వల్ల ఛాతీలో మంట, తేన్పులు వల్ల ఊపిరాడనట్లుండడం అపాన వాయువులు ఎక్కువగా పోవడం, కడుపులో మంటతో కుడిన నొప్పి రావడం, నోటిలో నీళ్ళు ఊరడం, వికారం, వాంతులు, అజీర్తి, పుల్లని త్రేన్పులు, ఆహారం సహించక పోవడం, ఆహారం వాసన, రుచి సహించకపోవడం, మలబద్ధకం విరోచనాలు, గ్యాస్ ట్రబుల్ లక్షణాలు. దీన్నే డిస్పెప్సియా అంటారు. ఊరగాయలు ఎక్కువగా తినడం చేయరాదు.

**నివారణ :** సరైన వేళకు ఆహారం తీసుకోవాలి. నీరు ఆహారం మితంగా తీసుకోవాలి. టైమ్ ప్రకారం ఆకలి ఉన్నా లేకపోయినా వచ్చి కాయకూరలు, పండ్లు, ప్రకారం ఆకలి ఉన్నా లేకపోయినా వచ్చి కాయకూరలు, పండ్లు, పండ్లరకాలు తీసుకోవచ్చు. మసాలాలు, ఆయిల్ ఫుడ్స్, ఫాస్ట్‌ఫుడ్, వేపుళ్ళు, చిప్స్, బిర్యానీలు, ఆల్కహాల్, నిల్వ ఉన్న ఆహారాన్ని తినడం చేయరాదు అతి అనర్థదాయకం, శరీరానికి సరిపడాని, మితిమీరిన ఆహారం తీసుకోరాదు. కొన్ని పదార్థాలు గ్యాస్‌ని ఎక్కువ చేస్తాయి (పప్పులు, జింక్ ఫుడ్) రాకింగ్, సూర్యనమస్కాలు, యోగా, బ్రీతింగ్, అబ్డామికల్ ఎక్సర్‌సైజ్‌లు, రన్నింగ్, స్కిప్పింగ్, జిమ్‌కి, పోవడం వంటివి చేయవచ్చు. అధిక శారీరక శ్రమ, మెంటల్ స్ట్రెస్ తగ్గించుకోవాలి. కడుపు నిండుగా ఒకేసారి ఆహారం తీసుకోరాదు. రోజువారి ఆహారాన్ని మితంగా కొద్దికొద్దిగా 2-3 గంటలకొకసారి తీసుకోవడం మంచిది. అంతేకాకుండా తినేటప్పుడు మాట్లాడకుండా నమిలి మ్రింగడం మంచిది. చూయింగ్ గమ్స్, కూల్‌డ్రింక్స్, సోడాలు తగ్గించాలి.

**హోమియో మందులు :** కార్బోవెజ్, చైనా, నక్స్‌రామికా, ఆర్జెంటమ్ నైట్రికం, ఫాస్పరస్, ఎనాకార్డియం, సల్ఫర్, ఆర్స్ మందుల్ని శారీరక మానసిక లక్షణాల్ని బట్టి వైద్యపర్యవేక్షణలో వాడాల్సి ఉంటుంది. మజ్జిగలో జిలకర్ర, ధనియాలు, మెంతిపొడి, కొత్తిమీర వేసుకుని త్రాగవచ్చు. ఎక్కువ గ్యాస్‌ట్రబుల్ ఉన్నవారు మజ్జిగలో శొంఠిపొడి, సోంపు పొడి వేసుకొని త్రాగిన మంచిది. కడుపునొప్పి, వికారం ఉండే మజ్జిగలో వాముపొడి, అల్లం ముక్కల్ని, పుదీనా ఆకుల్ని నిమ్మరసాన్ని కలిపి వాడుకుంటే మంచిది. గృహవైద్యానికి మజ్జిగ చాలా మంచిది రాత్రిళ్ళు పెరుగు వాడకుండా ఉంటే మంచిది. మధ్యాహ్నం పెరుగన్నంలో ద్రాక్ష, అరటి, ఆపిల్ పండ్ల ముక్కల్ని కలుపుకొని తినవచ్చు. మజ్జిగ పులుసు కూడా గ్యాస్ ట్రబుల్‌కి బాగా పనిచేస్తుంది. సాధ్యమైనంత వరకు శరీరానికి సరిపడే ఆహార పదార్థాల్ని తీసుకుంటూ సరైన మార్పులు చేసుకుంటే గ్యాస్ ట్రబుల్ సమస్య రానేరాదు. ❑

# అలసిన కళ్లకు ఉపశమనం



బయటకు వెళ్లే వీలులేక, ఇంట్లోనే కూర్చొని డిజిటల్ తెరలు చూసి చూసి కళ్లు బాగా అలసిపోయి ఉంటాయి. అలాంటి అలసిన నేత్రాలకు ఈ వ్యాయామంతో ఉపశమనం కలుగుతుంది. అలస్యమెందుకు? ఇక మొదలు పెట్టండి...

**బ్లింక్ స్లో..** కుర్చీలో కూర్చొని, మెడ, తల నిటారుగా పెట్టండి. భుజా లు రిలాక్స్‌డ్ మోడ్‌లో ఉండా లి. ఎదురుగా ఉన్న ఖాళీ గోడను చూడండి. ఓ క్షణం కళ్లు మూసి, తెరవండి. ఇలా పది లెక్కన రోజుకు రెండుసార్లు చేయాలి.

**నలు దిక్కులా:** నిటారుగా కూర్చొని, భుజాల రిలాక్స్‌డ్‌గా ఉంచండి. మెడ, తల కదిలించ కుండా కను బొమ్మలను కుడి వైపు తిప్పండి. నిదానంగా సీలింగ్ వై పు, ఎడమ వైపు, కిం దకి కదిలిం చండి. ఇలాగే వ్యతిరేక దిశలో కూడా చేయండి. ఇలా పది సెట్ల చొప్పున రోజుకు రెండు సార్లు చేస్తే మంచి ఫలితం ఉంటుంది.

**ఫోకస్ ఛేంజ్..** కుడి చేతి నాలుగు వేళ్లనూ మూసి, చూపుడు వేలిని మీ కళ్లకు పది అంగుళాల దూరంలో ఉంచండి. ఆ వేలుపైనే పూర్తి దృష్టి పెట్టండి. నెమ్మదిగా వేలిని పక్కకు కదిలించండి. కానీ మీ చూపు మారకూడదు. అదే డైరెక్షన్‌లో దూరంగా ఉన్న ఏదో ఒక వస్తువుపై దృష్టి కేంద్రీకరించండి. ఇప్పుడు మళ్లీ చూపుడు వేలుపై దృష్టి మరల్చండి. నిదానంగా వేలిని కళ్ల దగ్గరకు తీసుకువెళ్లండి. మరలా దూరంగా ఉన్న వస్తువు చూడండి. ఇలా మూడుసార్లు చేయాలి. ❑

# కైలాసం

శివుడు కైలాస పర్వతం మీద ఉంటాడని అం దరికీ తెలిసిందే. అయితే ఆ పరమేశ్వరుడు నివశించే ప్రాంతమంతా ఎంత శోభాయ మానంగా ఉంటుంది? దేవ కూట పర్వతం సువర్ణ సహిత వైఢూర్య, మాణిక్య నీల గోమేధిక కాంతులతో విరాజిల్లుతుంటుంది. భూత వనం ఎంతో ప్రశాంతంగా చంపక, అశోక, పున్నాగ, వకుళ పారి జాతాది వృక్షాలతో నిండి ఉంటుంది. ఆ వృక్షాల మీద అనేక రకాల పక్షులు మధుర ధ్వను లు చేస్తూ ఉంటాయి. సుగంధ భరిత పుష్పాలు నేలమీద రాలి కావాలని ఎవరో అలంకరించి నట్టుగా ఉంటాయి. అక్కడ క్కడ పుష్పాస నాలు కనిపి స్తాయి. చక్కటి సాధు జంతువులు ఆ వనమంతా స్వేచ్ఛ గా తిరుగుతుంటాయి. స్వచ్ఛ జలాలతో ప్రవ హించే నదులు, సెలయేళ్ల పరిసరా లకు శోభను కలిగిస్తూ ఉంటాయి. నున్నగా ఉండి పెద్ద పెద్ద మానుల తోనూ, విస్తరించిన కొమ్మ లతోనూ ఉండే వృక్షాలు దట్టమైన నీడను కల్పిస్తూఉంటాయి. దేవదేవుడైన శంకరుడి మందిరం మణి విభూషితం గానూ, బంగారు మయంగానూ, స్ఫటిక నిర్మితం గానూ ఉన్న గోపురాలతో అలరా రుతూ ఉం టుంది. అక్కడ పట్టు వస్త్రాలను కప్పి ఉన్న మణిమయ సింహాసనాలు ఉంటా యి. ఆ సింహాస నాలపైనే పరమేశ్వరుడు ఆసీనుడై ఉంటాడు. బ్రహ్మ, ఇంద్ర, ఉపేంద్రుల తో పూజలం దుకుంటున్న భూతేంద్రులు, ప్రమథ గణాలు అక్కడ ఉంటాయి. భూతేంద్రులు, సిద్ధులు, ప్రమథులు, రుషులు, గంధర్వులు, బ్రహ్మాది దేవ తలు మంగళ వాద్య రవళుల నడుమ నిత్యం పరమే శ్వరుడిని కొలుస్తూ ఉంటారు. అక్కడికి సమీపంలో యక్షేశ్వ రుడైన కుబేరుడు నివసిస్తూ ఉంటాడు. కుబేర నగరంలో కోటి సంఖ్యలో యక్షులతోపాటు పుణ్యాత్ములు నివసి స్తుంటారు. కేబుర శిఖరం నుంచి మందాకినీ నది ప్రవహి స్తూ ఉంటుం ది. ఆ నదిలోకి దిగేందు కు అనువుగా కావలసిన చోట్ల బంగారు మెట్లు నిర్మితమై ఉంటాయి. మందాకిని నదిలో సుగంధ భరిత పుష్పాలు వికసించి మనోహరంగా ఉం టాయి. యక్ష, గంధర్వ, అప్సర స్త్రీలు, దేవ, దానవ, కిన్నెరులు ఆ నదిలో ఆనందంగా సాన్న పానాలను చేస్తుంటారు. మందాకినీ నదికి ఉత్తరభాగం లోను, కనక నందానది కి తూర్పు భాగంలోనూ నందా నదికి నైరుతి దిక్కున ఉండే రుద్రపురిలో సాంబసదాశివుడు అమ్మవారితో హాయి గా విహరిస్తుంటాడు అని లింగ పురా ణం ఇలా శివనివాస స్థానాన్ని పేర్కొంటోంది. ❑

ఆధ్యాత్మికం

# రంగుల కోకోనట్ గుల్కండ్

**కావలసినవి :** తెలుసుకోసం, తాజా కొబ్బరి తురుము- 3 అర కప్పులు, స్వీట్ కండెన్స్‌డ్ మిల్క్ - 3 పావుకప్పులు, గుల్కండ్ రోజ్ పెటల్ ప్రిజర్వ్ - ఒక టేబుల్ స్పూను, నెయ్యి - మూడు టీ స్పూన్లు, ఎండు కొబ్బరి తురుము - రోలింగ్ కోసం తగినంత, క్యారట్ ముక్కలు - పావు కప్పు (మీక్సిలో వేసి మెత్తగా చేయాలి): ఆరెంజ్ ఫుడ్ కలర్ - కొద్దిగా, గ్రీన్ ఫుడ్‌కలర్ -కొద్దిగా.

**తయారీ ......** ▸ తెల్ల లడ్డు.. స్టౌ మీద బాణలిలో నెయ్యి వేసి కరిగాక క్యారట్ ముద్ద వేసి పచ్చివాసన పోయేవరకు వేయించి పక్కన ఉంచాలి. 2.అదే బాణలిలో మరి కాస్త నెయ్యి వేసి కరిగాక కొబ్బరి తురుము వేసి, సన్నటి మంట మీద దోరగా (రంగు మారకుండా) వేయించాలి. ▸ కండెన్స్‌డ్ మిల్క్ జత చేసి, ఆపకుండ కలపాలి. ▸ అంచులు విడుతుండగా, దింపి చల్లారనిచ్చాక మూడు భాగాలు చేయాలి. ▸ ఒక భాగం నుంచి కొద్దిగా చేతిలోకి తీసుకుని, మధ్యలో కొద్దిగా గుల్‌కండ్ ఉంచి లడ్డూ మాదిరిగా చేసి, ఎండుకొబ్బరి పొడిలో దొర్లించి పక్కన ఉంచాలి (ఇలా తెలుపు లడ్డు సిద్ధం చేసుకోవాలి) ▸ రెండో భాగా నికి క్యారట్ మిశ్రమం, కొద్దిగా ఆరెంజ్ ఫుడ్ కలర్ జత చేసి లడ్డు చేసి, కొబ్బరి పొడిలో దొర్లించితే కాషాయరంగు లడ్డు తయా రైనట్లే . ▸ మూడో భాగాని కి ఆకు పచ్చ ఫుడ్ కలర్ జత చేసి లడ్డు తయారుచేసుకుని, కొబ్బరి పొడిలో దొర్లించితే రంగు రంగుల కోకోనట్ గుల్‌కండ్ రెడీ. ❑



# గడప గడప కార్యక్రమంలో ప్రభుత్వ పథకాలకు ప్రజల నీరాజనాలు

## : మంత్రి విడదల రజిని

**చిలకలూరిపేట, ఆగస్టు28,ప్రభాతవార్త:** గడప గడపకు మన ప్రభుత్వం కార ్యక్రమంలో పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలకు వారు నీరాజనాలు పడుతున్నారని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని అన్నారు. పట్టణంలోని 15,16 వార్డులలో ఆదివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి విడదల రజనికి రెండు వార్డులకు చెందిన పార్టీనాయకులు, కార్యకర్తలు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న అన్ని వర్గాలకు కావలసిన సదుపాయాలను కల్పిస్తున్నార న్నారు. ముఖ్యంగా నవరత్నాలపట్ల పేద బడుగు, బలహీన, మైనారిటి వరా ్గలకు జగనన్న ఆర్ధికంగా ఆసరాగా నిలుస్తున్నారన్నారు. వీరంతా ఎల్లవేళలా జగనన్నకు అండదండలుగా ఉంటారని అమె తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, 16వ వార్డు కౌన్సిలర్ మస్తాన్‌వలి, చిలకలూరిపేట యంపిపి దేవినేని శంకరరావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, 10వ వార్డు కౌని ్సలర్ బేరింగ్ మౌలాలి పార్టీ నాయకులు పాల్గొన్నారు.


పసుమర్రు 15వ వార్డులో గడప గడప కార్యక్రమంలో మహిళతో మాట్లాడుతున్న మంత్రి విడదల రజిని

# అదనపు తరగతుల గదులకు శంకుస్థాపన

**చిలకలూరిపేట, ఆగస్టు28,ప్రభాతవార్త:** పసుమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో నాడూ నేడు రెండవ విడతలో అదనపు తరగతి గదులు మంజూరయ్యాయి. మొత్తం రూ 60లక్షలతో నిర్మించనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మార్కెట్ యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు, 16వ వార్డు కౌన్సిలర్ మస్తాన్‌వలి, చిలకలూరిపేట యంపిపి దేవినేని శంకరరావు, పట్టణ వైసిపి అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, 10వ వార్డు కౌని ్సలర్ బేరింగ్ మౌలాలి పార్టీ నాయకులు హైస్కూల్ ప్రధానోపాధ్యాయుడు యస్‌యం యాసిన్, పాఠశాల ఛైర్మన్ యర్రం సుబ్బయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


పసుమర్రు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో అదనపు తరగతుల గదులు శంకుస్థాపన చేస్తున్న మంత్రి విడదల రజిని

**సుగాలి కాలనీలోని మున్సిపల్ హైస్కూల్‌లో........**

సుగాలి కాలనీలోని మున్సిపల్ హైస్కూల్‌లో ఒక కోటి 68 లక్షల రూపాయిలతో నిర్మించనున్న అదనపు తరగతి గదులకు ఆదివారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖా మంత్రి విడదల రజిని శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ షేక్ రఫాని, మున్సిపల్ కమీషనర్ చక్కల గొవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, 15వ ఆర్ధిక సంఘం సభ్యుడు కోట్యానాయక్, మార్కెట్ యార్డు ఛైర్మన్ మద్దిరాల విశ్వనాధం, వార్డు కౌన్సిలర్ రమణిబాయి, పట్టణ పార్టీ అధ్యక్షుడు పఠాన్ తలహాఖాన్, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# పివి సుబ్బారావుకు పలువురు సత్కారం

**చిలకలూరిపేటటౌన్, ఆగస్టు28,ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం నుంచి నేడు గిడుగు రామమూర్తి సాహిత్య పురస్కారం అందుకోనున్న ప్రముఖ సాహితీవేత్త, చిలకలూరిపేట రోటరీక్లబ్ మాజీ


రాష్ట్ర ప్రభుత్వ పురస్కారం అందుకోనున్న డాక్టర్ పివి సుబ్బారావును సత్కరిస్తున్న రోటరీ సభ్యులు

అధ్యక్షుడు డాక్టర్ పివి సుబ్బారావును ఆదివారం చిలకలూరిపేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు తాళ్ల అంజిరెడ్డి, కార్యదర్శి హరిదాసుల శ్రీనివాసరావు, అసిస్టెంట్ గవర్నర్ గళ్లా సాంబశివరావు, రోటరీ డైరక్టర్లు ఈదర వెంకట గిరీష్‌బాబు, పరాంకుశం శ్రీనివాస రావు, డాక్టర్ పేర్ని కృష్ణమోహన్ పాల్గొన్నారు. అదేవిదంగా డాక్టర్ పివి సుబ్బారావును ఆయన నివాసంలో మురికిపూడి సొసైటి అధ్యక్షుడు సోమేపల్లి వెంకటసుబ్బయ్య, వైయస్ఆర్ సిపి యువనాయకుడు మర్రి శ్రీనాథ్, పట్టణ ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు మాజేటి నరేంద్ర, పెన్నా సాంబశివరావు కలసి సత్కరించారు.

# నేడు టిడిపి ఆధ్వర్యంలో నందమూరి హరికృష్ణ వర్ధంతి

**చిలకలూరిపేట, ఆగస్టు28,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ చైతన్యరథ సారధి, మాజీమంత్రి, మాజీ రాజ్యసభ సభ్యుడు, టిడిపి పొలిట్‌బ్యూరో మాజీ సభ్యులు నందమూరి హరికృష్ణ వర్ధంతి కార్యక్రమాన్ని పట్టణంలోని నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో సోమవారం ఉదయం 10గంటలకు నిర్వహిస్తున్నట్లు పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు ఆదివారం తెలిపారు. కావున నియోజకవర్గ పరిధిలోని పార్టీనాయకులు, కార్యకర్తలు, నందమూరి అభిమానులు పాల్గొని నివాళులు అర్పించవలసినదిగా ఆయన కోరారు.

# పలు గ్రామాలలో పంట నమోదు పరిశీలన

**చిలకలూరిపేట, ఆగస్టు28,ప్రభాతవార్త:**

మండలంలో పలు గ్రామాలలో ఆదివారం జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళి పర్యటించారు. ఈ సందర్భంగా లింగంగుంట్ల, మురికిపూడి, తాతపూడి గ్రామాలలో పంటనమోదును పరిశీలించారు. ఆయా గ్రామాల రైతులతో ఆయన మాట్లాడుతూ


మురికిపూడి గ్రామంలో పంటనమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి ఐ మురళి

గులాబిరంగు పురుగు ఉధృతిని తగ్గించుటకు లింగాకర్షణ బుట్టలు ఎర్పాటు చేసుకోవాలని తెలియచేశారు. అదేవిధంగా సింథటిక్, పెరిత్రాయిడ్స్ వంటి పురుగుమందులను వాడకూడదని రైతులకు వివరించారు. ఇప్పటివరకు జిల్లాలో 1,32,500 ఎకరాలు పంట నమోదు జరిగిందని ప్రతి గ్రామ వ్యవసాయ అసిస్టెంట్ రోజుకి వంద ఎకరాల చొప్పున పంట నమోదు చేసి త్వరితగతిన నూరుశాతం పంట నమోదు అయ్యేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నరసరావుపేట సహాయ వ్యవసాయ సంచాలకులు పి మస్తానమ్మ, చిలకలూరిపేట వ్యవసాయ అధికారి టి శ్రీలత, వ్యవసాయ విస్తరణ అధికారి శ్రీనివాసరావు, విఎఎలు, రైతులు పాల్గొన్నారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

# ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించే ఆలోచన గొప్పది

## : ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

ప్రజలకు ఉచిత వైద్యసేవలు అందించాలనే ఆలోచన, కార్యక్రమం ఎంతో గొప్పదని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. ఆదివారం వినుకొండ నియోజకవర్గంలోని మారుమూల గ్రామమైన రావులాపురం


కార్యక్రమంలో మంత్రి విడుదల రజనీ, ఎమ్మెల్యేలు బొల్లా బ్రహ్మనాయుడు, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, డిఐజీ త్రివిక్రమ్‌వర్మ, కలెక్టర్ శివశంకర్, ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ ఛైర్మన్ డాక్టర్ జగన్‌మోహన్‌రెడ్డి

గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని జిల్లా ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, రెడ్‌క్రాస్ సంస్థ ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. శిబిరానికి వైద్య ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజనీ, జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్‌లు హాజరయ్యారు. సుమారు 24 రకాల ఆరోగ్య సమస్యలకు సంబంధించి 40 మంది వైద్యులు వైద్య పరీక్షలను, చికిత్సను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి వైద్య పరీక్షల్లో పాల్గొని మాట్లాడారు. పోలీస్‌శాఖ, రెడ్‌క్రాస్ సంస్థ మారుమూల గ్రామంలో ఇటువంటి సేవలను అందించడం అభినందనీయమన్నారు. గత నెల రోజులుగా మెగా వైద్య శిబిరం నిర్వహణకు ప్రణాళికలు రూపొందించుకొని విజయవంతం చేయడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ జి.బిందుమాధవ్, పోలీస్‌శాఖ సి.ఐ.లు, ఎస్.ఐ.లు సిబ్బంది, రెడ్‌క్రాస్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణులకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** బ్రాహ్మణులకు అండగా సిఎం వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం కార్యక్రమాలను అమలు చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి అన్నారు. ఆదివారం పల్నాడు జిల్లా బ్రాహ్మణ సమాఖ్య ప్రమాణ స్వీకారం స్థానిక టౌన్‌హాల్లో నిర్వహించారు. కార్యక్రమాన్ని బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య నాయకులు ముత్తనపల్లి శివకృష్ణప్రసాద్, కె.వి.పురుషోత్తం,


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

రంగావఝుల సుబ్రహ్మణ్యంలు పర్యవేక్షించారు. ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిలు హాజరై మాట్లాడారు. నూతనంగా ఏర్పడిన జిల్లాలో బ్రాహ్మణులు ఐక్యంగా నిలిచేందుకు బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఏర్పాటు చేసుకోవడం సంతోషకరమన్నారు. బ్రాహ్మణ హక్కుల కొరకు దురదృష్టవశాత్తు అప్పుడప్పుడు జరిగే దాడులకు వ్యతిరేకంగా దేవాలయాల ఆస్తుల పరిరక్షణ కొరకు సమాఖ్య కృషి చేయాలని సూచించారు. మాజీ సిఎం వై.ఎస్.బ్రాహ్మణులకు సంబంధించి ఎన్నో కార్యక్రమాలను నిర్వహించారని గుర్తు చేశారు. ఆయన మార్గంలోనే ఆయన తనయుడు వై.ఎస్.జగన్ నడుస్తున్నారని తెలిపారు. దూపదీప నిర్వహణకు, అర్చకులకు సంబంధించి అవసరమైన సంక్షేమ కార్యక్రమాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అదే విధంగా నరసరావుపేట నియోజకవర్గంలో 108 మందికి ఇళ్ళ స్థలాలను అందించామన్నారు. కరోనా సమయంలో పేద బ్రాహ్మణ కుటుంబాలకు ఆర్థిక సహాయం అందించామని గుర్తు చేశారు. ప్రతి ఏడాది సెప్టెంబర్ 12వతేదీన 125 మంది పేద బ్రాహ్మణ కుటుంబాలకు నిత్యావసర సరుకులను అందజేయడం జరుగుతుందన్నారు. పట్టణంలో ఆంధ్ర కేసరి టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాన్ని అక్టోబర్ 1వతేదీన ఆవిష్కరిస్తామని ఎమ్మెల్యే గోపిరెడ్డి తెలియజేశారు. జిల్లా వ్యాప్తంగా బ్రాహ్మణ సంఘ నాయకులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదు

**రొంపిచర్ల, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

అక్రమ కేసులు బనాయిస్తే సహించేది లేదని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. మండలంలోని ఆరేపల్లి గ్రామంలో ఆదివారం ఆయన పర్యటించారు. ఇంటింటికి వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. నరసరావుపేటలో అధికంగా ఎస్.సి, ఎస్.టి.కేసులు నమోదు అవుతున్నట్లు తెలిపారు. అధికారపార్టీ నాయకుల ఒత్తిడితోనే కేసులు నమోదు అవుతున్నట్లు ఆరోపించారు. గ్రామాలలో పోలీస్ కేసుల వలన కక్ష్యలు పెరుగుతున్నాయన్నారు. అధికారపార్టీ నాయకులు ఎన్ని కుట్రలు చేసినా టిడిపి నాయకులను, కార్యకర్తలను ఏమి చేయలేరన్నారు. గ్రామాలలో ప్రశాంత వాతావరణం కోసం తాము సంయమనం పాటిస్తున్నామన్నారు. అధికారపార్టీ దాడులు రోజు రోజుకి పెరుగుతున్నాయన్నారు. పోలీసులు ఇటువంటి దాడుల్లో అధికారపార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తురుమెళ్ళ, సుబ్బయ్యపాలెం, విప్పర్ల తదితర గ్రామాలలో టిడిపి నాయకులపై అక్రమ కేసులు బనాయించారని ఈ సందర్భంగా డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


కార్యక్రమంలో డాక్టర్ అరవింద్‌బాబు

# మదర్‌థెరిస్సా జీవితం అందరికి ఆదర్శం

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** మదర్‌థెరిస్సా జీవితం అందరికి ఆదర్శమని స్థానిక మదర్‌థెరిస్సా మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ అధినేత డాక్టర్ నాగోతు ప్రకాష్ అన్నారు. ఆదివారం స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో మదర్‌థెరిస్సా 112వ జయంతి ముగింపు ఉత్సవాలు జరిగాయి. బాలికలకు డిబెట్, వ్యాసరచన, దేశభక్తి గీతాలాపన, డ్యాన్స్ పోటీలను నిర్వహించారు. విజేతలైన వారికి డాక్టర్ నాగోతు ప్రకాష్ బహుమతులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మదర్‌థెరిస్సా ప్రజలకు విశేషమైన సేవలు అందించారన్నారు. మహోన్నతమైన అటువంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. బాలికలు ఉన్నత చదువులను అభ్యసించి ఆయా రంగాలలో రాణించాలన్నారు. ఈ నెల 24 నుండి జయంతి ఉత్సవాలు ప్రారంభమైనట్లు డాక్టర్ నాగోతు ప్రకాష్ తెలిపారు. కార్యక్రమంలో గోదా రమేష్, డాక్టర్ సింగరాజు సాయికృష్ణ, రాయల శ్రీనివాసరావు, రవి తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న డాక్టర్ నాగోతు ప్రకాష్

# వైద్య శిబిరంకు భారీ స్పందన

**బొల్లాపల్లి, ఆగస్టు28, ప్రభాతవార్త:**

మండలంలోని రావులాపురం గ్రామంలో పోలీస్, రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖామంత్రి విడదల రజిని, డిఐజి త్రివిక్రమ వర్మ, జిల్లా కలెక్టర్ శివశంకర్, జిల్లా ఎస్పీ



రవిశంకర్‌రెడ్డి, అడిషనల్ ఎస్పీ బిందుమాధవ్, నర్సరావుపేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు తదితరులు పాల్గొన్నారు. శిబిరానికి సుమారుగా 3500 మంది ప్రజలు హాజరయ్యారు. వైద్యులు శిబిరంలో పాల్గొన్న సుమారు 3000 మంది ఉచితంగా వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు అనంతరం అవసరమైన వారందరికీ ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని మంత్రి విడదల రజిని, జిల్లా కలెక్టర్ శివశంకర్‌లు ప్రారంభించారు. వివిధ శాఖల అధికారులు, నియోజకవర్గ స్థాయి వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓటుకు ఆధార్ అనుసంధానం వేగవంతం చేయాలి

**వినుకొండ, ఆగస్టు28, ప్రభాతవార్త:** ఓటుకు ఆధార్ అనుసంధానం వేగవంతం చేయాలని శావల్యాపురం మండల తహశీల్దార్ షేక్ జాన్ సైదులు అన్నారు. మండలంలోని మతుకుమల్లి, కారుమంచి, శావల్యాపురం, పొట్లూరు, వేల్పూరు గ్రామాల సచివాలయాల్లో బీఎల్వోలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తహశీల్దార్ మండలంలోని ఓటరు జాబితాకు ఆధార్ అనుసంధాన ప్రక్రియ పరిశీలించారు. కార్యక్రమంలో డిప్యూటి తహశీల్దార్ వేముల వెంకటనాగరాజు, ఆర్ఐ నాసరయ్య, వీఆర్వో కరిముల్లా, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# వైకాపాలో పలువురు చేరిక

**క్రోసూరు ఆగష్టు 28 ప్రభాత వార్త :** క్రోసూరు మండలం 88 తాళ్ళూరు గ్రామానికి చెందిన ముఖ్యనాయకులు, మాజి సర్పంచ్ గారపాటి చిన్న కోటేశ్వరరావు ఆధ్వర్యంలో పలువురు తెదేపా నుండి వైసీపీలోకి ఆదివారం క్రోసూరులోని వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైసీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు


వైసీపీలో చేరుతున్న 88 తాళ్ళూరు గ్రామస్థులు

ఆకర్షితులై వైసీపీ లో చేరుతున్నట్లు తెలిపారు. అర్హులందరికి నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంటికి సుమారు లక్ష వరకు సంక్షేమ పథకాలు అందుతున్నట్లు తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పేదలందరూ సుఖ సంతోషాలతో ఉన్నారని మరళ వైసీపీ ప్రభుత్వాన్ని బలపరచాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి జమీలా గఫూర్, ఎంపిపి పెరుమాళ్ళపల్లి కోటయ్య, కంచేటి సాయిబాబు, అత్తోట అప్పారావు, తదితరులున్నారు.ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి,భారతీ పెళ్ళి రోజు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నంబూరు శంకరరావుముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, భారతీల పెళ్ళి రోజు సందర్భంగా మండల కేంద్రమైన క్రోసూరులోని పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో వైసీపీ నాయకులు కేక్ కట్ చేసి పెళ్ళిరోజు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం క్రోసూరు ఎస్టి కాలనీలో మహిళలకు చీరలు పంపిణీ చేసారు. . అదేవిధంగా సహృదయసేవా సంస్థ ఫౌండర్ పట్టీల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే నంబూరు శంకరరావు సమక్షంలో సినీ నటుడు సుమన్ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం మట్టి వినాయకుడి విగ్రహాలను పంపిణీ చేసారు.

# డంపు యార్డుకు తరలించే ప్రక్రియ ప్రారంభం

**అచ్చంపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

మండలంలోని కస్తల ఇసుక రీచ్‌లో ఫిషర్ మెన్ సొసైటీకి చెందిన పడవల ద్వారా నదిలో ఉన్న ఇసుకను తీసి డంపు యార్డుకు తరలించే ప్రక్రియను ఆదివారం ఎమ్మెల్యే నంబూరు శంకరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకరరావు మాట్లాడుతూ ప్రజలకు నిర్మాణాలకు అవసరమైన ఇసుకను ఇక్కడి నుండి తీసుకెళ్ళడం సులభంగా ఉంటుందన్నారు. అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే శంకరరావుకు మత్స్యకారులు కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లాపరిషత్ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఎంపిపి

**దుర్గి, ఆగస్టు 28, ప్రభాతవార్త :**గుంటూరు జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీమతి హెన్రీ క్రిస్టినాకు దుర్గి ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం ఆమె జన్మదిన వేడుకలలో పాల్గొని శుభాకాంక్షలు తెలియచేశారు.

# వైద్యశిబిరానికి 300 మంది తరలింపు

**దుర్గి, ఆగస్టు 28, ప్రభాతవార్త :**

బొల్లాపల్లి మండలం రాములాపురంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన మెగా ఉచిత వైద్యశిబిరానికి దుర్గి మండలం నుంచి 300 మంది రోగులు వైద్యపరీక్షలకు వెళ్లారు. దుర్గి యస్.ఐ పాల్ రవిందర్ దగ్గరుండి 10 బస్సులలో వివిధ గ్రామాల నుంచి 300 మందిని వైద్యశిబిరానికి తరలించారు. వీరికి వైద్య సేవలతో పాటు ఉచిత రవాణా, భోజన వసతి కల్పిస్తున్నట్లు యస్.ఐ పాల్ రవిందర్ తెలిపారు. అందరూ ఆరోగ్యంగా ఉండాలని వైద్యసేవలందించటం తమ భాగస్వామ్యం ఉండాలనే సదుద్దేశంతో పల్నాడు జిల్లా ఎస్పీ ఈ బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారన్నారు.



# స్పోర్ట్స్ డే సందర్భంగా ఆటల పోటీలు

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**

స్పోర్ట్స్ డే సందర్భంగా ఆటల పోటీలను జిల్లా క్రీడాభివృద్ధి అధికారి, చీఫ్ కోచ్ పి.నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్టేడియంలో ఆటల పోటీలు జరిగాయి. పల్నాడు జిల్లాకు సంబంధించిన బాలబాలికలు పోటీలలో పాల్గొన్నారు. కబడ్డీ, వాలీబాల్, బాస్కెట్ బాల్ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు నేషనల్ స్పోర్ట్స్ డే సందర్భంగా బహుమతులు ప్రధానం చేయడం జరుగుతుందని నరసింహారెడ్డి తెలియజేశారు.

# విద్యావేత్త వీరయ్యకు ఘన సత్కారం

**గుంటూరు విద్య, ఆగస్టు 28, ప్రభాతవార్త :**
ఆచార్య దేవోభవ అన్న ఆర్యోక్తిని గుర్తుచేసుకుంటూ ప్రముఖ విద్యావేత్త జి.వి.ఆర్.డైరెక్టర్ తురకా వీరయ్యకు ఘన సత్కారం నిర్వహించినట్లు వీరయ్య తెలిపారు.విద్యారంగంలో రాష్ట్రస్థాయిలో వివిధ ప్రవేశపరీక్షా ఫలితాల్లో ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రముఖ ఇంజనీరింగ్



కాలేజీల్లో విద్యార్థులు సీట్లు పొందటానికి చేసిన సేవలకు గాను,వివిధ ప్రభుత్వ ఉద్యోగుల సాధనలో అతి తక్కువ,నామమాత్రపు రుసుములతో ప్రతిభ గలిగిన పేద నిరుద్యోగులకు ఉద్యోగాల సాధనలో విశిష్ట సేవలకు గాను ఆయన సత్కరించినట్లు చెప్పారు.విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో వివిధ రంగాల్లో సేవలందించిన 8మందికి యునైటెడ్ యూత్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ మూడవ వార్షికోత్సవ సందర్భంగా ఈ సన్మానం జరిగినట్లు తెలియపారు.కార్యక్రమంలో యువైడబ్ల్యూఓ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు నీలం సురేష్,కార్యవర్గ సభ్యులు గుంటూరు యువైడబ్ల్యూఓ శాఖ ప్రెసిడెంట్ పి.బాలకృష్ణ తదితరులు పాల్గొన్నట్లు వీరయ్య తెలిపారు.సన్మాన గ్రహీతలు మాట్లాడుతూ నేటి స్వార్థపూరిత సమాజంలో అవసరమైన వారికి సేవచేయడం అభినందనీయమని నిర్వాహకులు కొనియాడారు.

# తెలుగుబాషా సాహిత్య పరీక్ష

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**
శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో విద్యార్థులకు తెలుగుభాష సాహిత్య పరీక్ష నిర్వహించారు. వాగ్దేవి విద్యాసంస్థల సహకారంతో స్థానిక డిగ్రీ కళాశాలలో తెలుగుభాషా దినోత్సవం సందర్భంగా పరీక్షను నిర్వహించినట్లు నిర్వాహకులు తెలిపారు. వంద ప్రశ్నలతో నిర్వహించిన పరీక్షలో 196 మంది విద్యార్థులు పాల్గొన్నట్లు తెలిపారు. ప్రథమ బహుమతిని సురేంద్ర, ద్వితీయ బహుమతిని జి.లక్ష్మి, తృతీయ బహుమతిని జి.స్వాతి, నాల్గవ బహుమతిని జి.అనూష, ఐదవ స్థానంలో ధనలక్ష్మి, ఆరవ స్థానంలో జె.ప్రియాంక నిలిచారని తెలిపారు. హైస్కూల్ స్థాయిలో వర్షిణి, వసంత్, ఫాకియా బహుమతులు గెలుచుకున్నట్లు నిర్వాహకులు స్వర్ణ చిన్నరామిరెడ్డి తెలిపారు. కార్యక్రమంలో రాజేంద్రప్రసాద్, చలమారెడ్డి, ఈదర గోపిచంద్, ఏఏ మధుకుమార్, ఈవూరి వెంకటరెడ్డి, సుబ్బారావు పాల్గొన్నారు.

# రాష్ట్ర బిసి మహిళా కార్యదర్శికి ఘనసత్కారం

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**
నరసరావుపేట బొందిలి సేవా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం బిసి రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమితులైన క్షత్రి పండరీబాయిని ఘనంగా సత్కరించారు. స్థానిక బొందిలి సేవా సంఘ కార్యాలయంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రాజ్యసభసభ్యులు ఆర్.కృష్ణయ్యకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎం.సాంబ, బి.రామ్‌బాలాజీ, విజయ్‌ప్రతాప్, బాబీ, హనుమాన్, రామ్‌సింగ్, బాలాజీ, కమలాబాయి, రీనా, ప్రియ, శరణ్య తదితరులు పాల్గొన్నారు.

# నాటక, సినీనటులు విద్యాసాగర్ మృతికి సంతాపం

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**
తెలుగు నాటకరంగ, సినీనటులు, రచయిత విద్యాసాగర్ రాజు మృతిచెందడం బాధాకరమని నరసరావుపేట రంగస్థలి కార్యవర్గ సభ్యులు ఆదివారం తెలిపారు. హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో విద్యాసాగర్ రాజు కన్ను మూశారని తెలిపారు. ఈ చదువులు మాకొద్దు, అగ్నిపుత్రుడు, ఆకర్షణం, అహనాపెళ్ళంట, మాయలోడు, బొబ్బిలిరాజా, శ్రీవారికి ప్రేమలేఖ, బుర్రిపాలెం బుల్లోడు, రాజేంద్రుడు గజేంద్రుడు వంటి దాదాపు వందకు పైగా చిత్రాలలో ఆయన వివిధ పాత్రలు పోషించినట్లు తెలిపారు. ఆయన మృతికి సంతాపాన్ని, కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని నరసరావుపేట రంగస్థలి తెలియజేసింది.

# కౌన్సిలర్ సంగెపు బుజ్జిబాబును ఘనంగా సన్మానించిన ఫోటోగ్రాఫర్లు

**జగ్గయ్యపేట/పెనుగంచిప్రోలు, ఆగస్టు 28, ప్రభాతవార్త :**
జగ్గయ్యపేట మున్సిపల్ కౌన్సిలర్, బిసం సంఘ నాయకులు సంగెపు బుజ్జిబాబును జగ్గయ్యపేట నియోజకవర్గ ఫోటోగ్రాఫర్లు గౌరవిస్తూ ఘనంగా సన్మానించారు. ఆదివారం పెనుగంచిప్రోలులో జరిగిన నియోజకవర్గ ఫోటోగ్రాఫర్ల ఆత్మీయ సమ్మేళనంలో మూడు దశాబ్దాల కాలంగా ఫోటోగ్రాఫర్‌గా వృత్తి నిర్వహణలో ఉంటూ ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి ప్రవేశించి కౌన్సిలర్‌గా విజయం సాధించి మంచిపేరు సంపాదించుకున్నారంటూ ఫోటోగ్రాఫర్లు అభినందించారు. కార్యక్రమానికి గాజర్ల ప్రభాకరరావు, గలపాడు సురేష్, చిట్టిప్రోలు శ్రీనివాసరావుల ఆధ్వర్యంలో ఈసన్మాన కార్యక్రమం జరిగింది.

# జగనన్న ఇళ్ళు... ఆనందాల లోగిళ్ళు

**జగ్గయ్యపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త :**
అర్హులైన ప్రతి ఒక్కరు సొంత ఇల్లు కలిగివుండాలనే సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నాయకత్వంలో స్థానిక ఎంఎల్ఏ, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో నియోజకవర్గంలో నిర్మాణమైన, అవుతున్న జగనన్న ఇళ్ళు ఆనందాల లోగిళ్ళు అంటూ వైఎస్ఆర్‌సిపి నాయకురాలు, ప్రభుత్వవిప్ సతీమణి, విమలాభాను ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు సామినేని విమలాభాను సంతోషం వ్యక్తంచేశారు. ఆదివారం బలుసుపాడు రోడ్‌లోని జగనన్న ఇండ్ల కాలనీలో లబ్ధిదారుల గృహప్రవేశ వేడుకలో ఆమె పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అంకితభావంతో నవరత్నాలు-పేదలందరికి ఇళ్ళు పథకంలో స్థలాలు మంజూరుచేసి ఇండ్ల నిర్మాణాలకు ప్రోత్సాహం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆదివారం ముగ్గురు లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలు పూర్తిచేసుకుని గృహ ప్రవేశాలు చేసుకోవటం ఆనందం కలిగిస్తుందన్నారు. తమకు ఇల్లులేదనే వేదన తొలగిపోయిందని, సిఎం జగన్మోహనరెడ్డి, ఎం ఎల్ఏ ఉదయభానుకు రుణపడి ఉంటామని లబ్ధిదారులు చింతల పిచ్చయ్య, చిక్కు సంధ్య, దేవనపల్లి వరలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. లబ్ధిదారులకు విమలాభాను నూతన వస్త్రాలు బహూకరించి శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమం-ఆనందం వెల్లివిరుస్తోంది

**జగ్గయ్యపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతి ఇంటా సంక్షేమం-ఆనందం వెల్లివిరుస్తోందని, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి చేపట్టిన నవరత్నాల పథకాలు ప్రజలకు ఎంతో మేలుచేస్తున్నాయని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్ఏ సామినేని ఉదయభాను అన్నారు. జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామంలో ఆదివారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఉదయభాను ప్రతి ఇంటికి వెళ్ళి ప్రజలతో మమేకమవుతూ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అంటూ విచారణ చేశారు. ప్రజలు తాము ఎదుర్కొంటున్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకురాగా వెంటనే సంబంధితశాఖ అధికారులకు అప్పటికప్పుడే పరిష్కారానికి సూచనలిస్తూ పాదయాత్ర కొనసాగించారు. గ్రామంలో ప్రధాన సమస్యగావున్న డ్రైనేజీ వ్యవస్థను త్వరలో శాశ్వతంగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు బత్తుల రామారావు, మోరె వినోద్, దర్శినాల కమలేష్‌రాజు, చలమల శ్రీను, గుర్రం నరసింహారావు, కాకనబోయిన ఆదినారాయణ, కాకనబోయిన చైతన్య, జొన్నభట్ల సతీష్‌కుమార్, షేక్ సైదా, చల్లా సుశీల, గడ్డం రామకృష్ణ, శరణం బాలయ్య, పెద్దిరెడ్డి స్వామి, షేక్ జాన్‌సైదా, సురేష్, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ముగిసిన శ్రీముత్యాలమ్మ వారి శ్రావణమాస ఉత్సవాలు

**జగ్గయ్యపేట, ఆగస్టు 28, ప్రభాతవార్త :** పట్టణంలోని శ్రీముత్యాలమ్మ శ్రావణమాస మహోత్సవాలు వైభవంగా నెల రోజులపాటు కొనసాగి ముగిసిన సందర్భంగా అన్నప్రసాదాలను అమ్మవారికి సంతర్పణచేసి భక్తులకు అన్నప్రసాద వితరణ నిర్వహించారు. పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఫంక్షన్ హాలులో ఆదివారం మధ్యాహ్నం ఆలయ కమిటి ప్రతినిధులు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర వ్వహించారు. ఆలయ కమిటి అధ్యక్షులు అప్పన మణికుమార్, ఉపాధ్యక్షులు నోముల శివకుమార్, కార్యదర్శి కొత్తా రమేష్‌కుమార్, సహాయ కార్యదర్శి కొంకిమళ్ళ సురేష్, కోశాధికారి అప్పన వెంకటపిచ్చయ్య, కమిటి సభ్యులు మొరిశెట్టి నాగేంద్రం, చేడే శ్రీరంగం, ఆలయ అర్చకులు మార్తి సాంబశివశాస్త్రి ఆధ్వర్యంలో ఈకార్యక్రమాలు ఘనంగా జరిగాయి.

# బాపట్ల జిల్లా వార్త



● వేమూరు ● రేపల్లె ● బాపట్ల ● పర్చూరు ● అద్దంకి ● చీరాల

# మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించండి

**పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త:** ప్రధానమంత్రి నరేంద్రమోడి మన్‌కీబాత్ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ వీక్షించి దేశాభివృద్ధికి భారతీయజనతాపార్టీ చేస్తున్న సేవను గుర్తించాలని పట్టణ బిజెపి





మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షిస్తున్న బిజెపి నాయకులు

అధ్యక్షుడు మొగిలిపువ్వు సాంబశివరావు కోరారు. ఆదివారం జరిగిన మన్‌కీబాత్ కార్యక్రమాన్ని బిజెపి నాయకుడు భట్టిప్రోలు రామకృష్ణ స్వగృహంలో నాయకులు వీక్షించారు. ప్రధానమంత్రి సందేశాన్ని కనులారా వీక్షించారు. ప్రజలంతా మన్‌కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించి ప్రధానమంత్రి నరేంద్రమోడి ఈ దేశానికి చేస్తున్న సేవలను ప్రజలకు వివరించాలని మొగిలిపువ్వు వివరించారు. ఈ కార్యక్రమంలో కలపాల శ్రీనివాసరావు, గోవాడ వెంకటకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

# పాల ఉత్పత్తిదారులకు మెరుగైన సేవలు అందిస్తున్నాం

**- సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు**

**పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త:** పాల ఉత్పత్తిదారులకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా సంగం డెయిరీ పనిచేస్తోందని సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు అన్నారు. మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం బోనస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామారావు



పాల ఉత్పత్తిదారులకు బోనస్ పంపిణీ చేస్తున్న సంగం డెయిరీ డైరెక్టర్ బొర్రు రామారావు, సంగం అధికారులు

మాట్లాడుతూ పాల ఉత్పితదారుల ప్రయోజనం కోసం వివిధ రాయితీలతో దాణా అందించడం, సబ్సిడీపై గేదెల కొనుగోలు తదితరాలను వర్తింపచేస్తున్నట్లు చెప్పారు. నిడుబ్రోలు ఉత్పిత్తిదారుల కేంద్రం ఆధ్వర్యంలో 88మంది పాడి రైతులకు రూ.3,48,137, పెద ఇటికంపాడు పాల కేంద్రం నేతృత్వంలో 44మంది రైతులకు రూ.1,55,002, వల్లభరావుపాలెం పాల ఉత్పత్తిదారుల సహకారం సంఘం ఆధ్వర్యంలో 30మంది రైతులకు రూ.55,032, సీతారామపురం పాల కేంద్రం ఆధ్వర్యంలో 16మంది రైతులకు రూ.33,381 పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సంగం డెయిరీ అధికారులు, పాల ఉత్పత్తిదారులు తదితరులు పాల్గొన్నారు.

# చెరువులో చేపలు మాయం

**- పంచాయితీ ఆదాయానికి గండి**


**పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెదపాలెం గ్రామంలోని మంచినీటి చెరువులో చేపలు మాయమయ్యాయని పలువురు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఎలాంటి పంచాయితీ తీర్మానం లేకుండా బహిరంగంగా చేపలు పట్టి విక్రయిస్తున్నప్పటికీ పంచాయితీ అధికారులు ఆ వైపు కన్నెత్తి చూడకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. పట్టిన చేపలను పట్టినట్లే అక్కడే ఒక కాటా ద్వారా విక్రయించి కొంతమంది సొమ్ము చేసుకొంటున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఈ విషయమై రూరల్ ఎస్సై బండ్ల భార్గవ్‌కు గ్రామస్తులు ఫోన్ చేసి చెప్పారు. ఎస్సై రాకను గుర్తించిన అక్కడ చేపలు పట్టి విక్రయించే కొందరు గుట్టుచప్పుడు కాకుండా మిన్నకుండిపోయారు. ఎస్సై ప్రశ్నిస్తే ఇది మంచినీటి చెరువని, నీటితో నింపేందుకు చెరువులోని తూటికాడ, చెత్తాచెదారాన్ని తొలగిస్తున్నట్లు చెప్పారు. అయితే వారు చెప్పే మాటలకు, చేసే చేష్టలు తేడా ఉన్నట్లు గ్రామస్తులు కొందరు వాపోతున్నారు. ఈ విషయమై 'ప్రభాతవార్త' ఎస్సైని ఫోన్లో సంప్రదించగా పై విధంగా చెప్పారు.



చెరువులో వలల సహాయంతో చేపలను పడుతున్న దృశ్యం

# సౌపాటి ప్రభాకర్‌కు సత్కారం

**పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త:** మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు గ్రామానికి చెందిన పౌపాటి ప్రభాకర్‌కు శ్రీశ్రీ కళా వేదిక ఆధ్వర్యంలో శతాధిక కవి సమ్మేళనంలో ఘనంగా సత్కరించారు. విజయవాడలోని మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో 'తెలుగు భాష బ్రహ్మ భాష రా' అనే కవితను చదివి సభికులను రంజింపచేశారు. ఈ సందర్భంగా కళావేదిక ఛైర్మన్ కత్తిమండ ప్రతాప్, రమాదేవి ప్రభాకర్‌ను శాలువా, ప్రశంసాపత్రం, మెమొంటోతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ప్రభాకర్‌ను పలువురు గ్రామస్తులు, ఆర్టీసి కార్మికులు అభినందించారు.



# వృద్ధాశ్రమానికి ఫ్రిజ్ బహూకరణ

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** వృద్ధాశ్రమానికి ఫ్రిజ్ బహూకరణ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు. పట్టణంలోని రైల్వేస్టేషన్ రోడ్డులో ఉన్న రాఘవేంద్ర ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమానికి ఎం.వెంకట రంగనాథశైలజా సహకారంతో ఫ్రిజ్ అందించారు. చల్లని నీరు, వేడి నీరు అందించే విధంగా ఫ్రిజ్ ఉంటుందని దాతలు తెలియేశారు. ఈ కార్యక్రమంలో ఎం.బాబు, పూనూరి కృష్ణకుమారి, సుబ్బారావు, కేశవరావు పాల్గొన్నారు.

# సత్యసాయి సేవా సంస్థ నూతన కార్యవర్గం

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :** సత్యసాయి సేవా సంస్థల పల్నాడు జిల్లా నూతన కార్యవర్గాన్ని ఆదివారం ఎన్నుకున్నారు. సేవాదళ్ సభ్యుల శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో 250 మంది సభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర అధ్యక్షులు ఆర్.లక్ష్మణరావు, కోఆర్డినేటర్లు వల్లీనాథ్, సాయికృష్ణ, సురేంద్ర, ప్రదీప్, అపర్ణలక్ష్మి, స్నేహలత పాల్గొన్నారు. పల్నాడు జిల్లా అధ్యక్షులుగా మాధవ్, కోఆర్డినేటర్లుగా సుబ్బారావు, బి.బాలాత్రిపురసుందరి, ఆర్.నాగరాజు, శివకుమారి, సువర్చల, నరేంద్ర తదితరులు ఎన్నికయ్యారు.

# ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతాం

**పొన్నూరు, ఆగస్టు 28,ప్రభాతవార్త:** ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేసి చైతన్య వంతులను చేసేందుకు వైఎస్ జగన్మోహనరెడ్డి బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ మండలాధ్యక్షుడు బండ్లమూడి బాబూరావు అన్నారు. మండల పరిధిలోని



గ్రామంలో మురుగునీటిని, అస్తవ్యస్తంగా ఉన్న రోడ్లను చూపిస్తున్న టిడిపి నాయకులు

నండూరు గ్రామంలో ఆదివారం బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రభుత్వ వైఫల్యాలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేశారు. వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుండి వివిధ రకాల పన్నులను వేసి సామాన్య మధ్య తరగతి కుటుంబాలను ఇబ్బందుల్లోకి నెట్టారన్నారు. ఇప్పటికైనా ప్రజానీకం జగన్మోహనరెడ్డి పరిపాలనపై ఆలోచన చేసి ఇంటికి సాగనంపాలని కోరారు. జగన్మోహనరెడ్డి పాలనలో రాష్ట్రం అభివృద్ధిలో వెనుకకు వెళ్ళిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పూర్తిగా పడకేసిందన్నారు. జగన్మోహనరెడ్డి చెప్పే మాటలకు, మంత్రులు చేసే ప్రక్రియకు పొంతన లేకుండా పోతుందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క సామాజిక వర్గం బాగుపడిన సందర్భాలు లేవన్నారు. ఇంటి నిర్మాణాలు అని చెప్పిన జగన్‌రెడ్డి ఎక్కడా ఆ ఆలోచన చేయడం లేదన్నారు. సెంటున్నర భూమిలో ఇంటి నిర్మాణం ఏ విధంగా జరుగుతుందన్నారు. ప్రభుత్వం ఇచ్చే రూ.1.80లక్షలు ఎక్కడ సరిపోతుందన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా ఆలోచన చేసి నిర్మాణానికి ఇచ్చే నగదును పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఏది ఏమైనా రాష్ట్ర ప్రజానీకం ప్రభుత్వంపై పూర్తి వ్యతిరేకతతో ఉన్నారని, రానున్న రోజుల్లో తగిన రీతిలో బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో పెండ్యాల శ్రీనివాసరావు, యన్నం వేణు, బుడ్డా వీరమ్మ, బొర్రు రామారావు, చలమశెట్టి సీతారామయ్య, మువ్వా వెంకటకృష్ణయ్య,ఫైరోజ్‌ఖాన్, ఎద్దు సోంబాబు, గరిగంటి సాయిబాబు, వడాలశెట్టి శ్రీనివాసరావు, వడ్రాణం హరిబాబు, ఆరె ప్రసాద్, ఏసుపాదం, సామ్రాజ్యం, అహమ్మద్‌ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# మన గ్రామం అనుకుంటే త్వరతగతిన గ్రామాభివృద్ధి

**కొల్లిపర, ఆగస్టు 28 ప్రభాతవార్త:**
ప్రతి ఒక్కరిలో మన గ్రామం..అనే భావన ఉన్నట్లయితే గ్రామాలు శుభ్రతతో పాటు త్వరితగతిన అభివృద్ధి చెందటానికి అవకాశం ఉందని కొల్లిపర గ్రామ కార్యదర్శి భార్గవ అన్నారు.ఆదివారం మండల కేంద్రం కొల్లిపర గ్రామంలో వీధి వీధినా తిరుగుతూ దోమల నివారణకు ఫాగింగ్ చేయించారు.సిబ్బందికి సూచనలు. .సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా భార్గవ మాట్లాడుతూ గ్రామం పరిశుభ్రతగా ఉండాలంటే ముందుగా గ్రామస్తుల సహకారం ఎంతో అవసరమన్నారు.ఇళ్ళ వద్ద ఉన్న చెత్తా చెదారాన్ని రోడ్ల ప్రక్కన వేయకుండా నిత్యం వీధి వీధినా వచ్చే పంచాయతీ వాహనాలలో మాత్రమే తడిచెత్త..పొడిచెత్తను విడివిడిగా చేసి వేయాలన్నారు.అనంతరం గ్రామంలో బ్లీచింగ్ పౌడర్‌ను చల్లించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.



ఫాగింగ్ చేస్తున్న పంచాయతీ కార్మికులు

# రైతులకు అందుబాటులో డీఏపీ..యూరియా..

**కొల్లిపర, అగస్టు 28 ప్రభాతవార్త:**
రైతాంగం సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం ఆర్‌బికే సెంటర్లలో డీఏపీ..యూరియాను అందుబాటులో ఉంచిదని మండల వ్యవసాయాధికారి వెంకట్రావు అన్నారు.ఆదివారం మండల పరిధిలోని చివలూరు ఆర్‌బికే సెంటర్‌కు యూడియా..డీఏపి ఎరువులు రావటంతో ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ చివలూరు రైతు భరోసా కేంద్రానికి 5 టన్నుల డీఏపీ,15 టన్నుల యూరియా వచ్చిందని రైతులు సద్వినియోగించుకోవాలన్నారు .డీఏపీ..యూరియా అధిక ధరలకు అమ్మితే అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఓ వెంట వ్యవసాయ విస్తరణాధికారులు,రైతులు పాల్గొన్నారు.



# జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య ఉపాధ్యక్షులుగా సుబ్రమణ్యం

**గురజాల, ఆగస్టు28, ప్రభాతవార్త,** పల్నాడు జిల్లా బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షులుగా గురజాల నియోజక వర్గం కు చెందిన గురజాల వాసి ఎన్.సుబ్రమణ్యం ను నియమించడం జరిగింది.ఆదివారం జిల్లా కేంద్రం నరసరావు పేట లో స్థానిక భవన చంద్ర టౌన్ హాల్ నందు ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది.ఈ కార్యక్రమంలో గౌరవ అతిధి గా విజయవాడ ఎమ్మెల్యే మల్లాది విష్ణు,ఆత్మీయ అతిధి గా నరసరావు పేట ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరావు హజరైనారు.ఈ కార్యక్రమంలో ఏడు నియోజక వర్గం నుండి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు పాల్గొని నూతన కమిటీ నియామకం చేపట్టారు. పల్నాడు జిల్లా అధ్యక్షులుగా నరసరావుపేట చెందిన యం.శివ కృష్ణ ప్రసాద్‌ను ,ఉపాధ్యక్షులుగా గురజాలకు చెందిన ఎన్.సుబ్రమణ్యం ను,కో ఆర్డినేటర్ గా గురజాల కు చెందిన తంగెడ లక్ష్మీ నారాయణ,దాచేపల్లి కి చెందిన దొంతరాజు.ప్రసాదరావు,పిడుగురాళ్ల కు చెందిన కె.పూర్ణ చంద్ర రాజు,లకు నియామక పత్రం అందుకున్నారు.ఈ సందర్భంగా తనను జిల్లా ఉపాధ్యక్షులుగా నియామానికి సహకరించిన సమాఖ్య బ్రహ్మణ్య సేవా సంఘానికి సుబ్రమణ్యం కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మద్దాలి. రాంబాబు,డివిఆర్‌కె మూర్తి,టి.నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



నియాయక పత్రం అందుకుంటున్న సుబ్రమణ్యం

# క్రీడాకారులకు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో భోజన వసతి

**నరసరావుపేట, ఆగస్టు 28 ప్రభాతవార్త :**జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా స్థానిక సత్తెనపల్లిరోడ్డులోని స్టేడియంలో జరుగుతున్న క్రీడా పోటీలలో పాల్గొంటున్న క్రీడాకారులకు ఇండియన్ రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు చేశారు. పల్నాడు జిల్లా ఛైర్మన్ డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి, ఆర్.శ్రీనివాసరావు, బత్తుల మురళి తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. క్రీడాకారులకు భోజన వసతి ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెలిపారు. అండర్-16 బాల బాలికల జూడో పోటీలలో పాల్గొనేందుకు వంద మందికి పైగా క్రీడాకారులు జిల్లా నలుమూలల నుండి రావడం జరిగిందని రెడ్‌క్రాస్ ప్రతినిధి బత్తుల మురళి తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్, ఎస్పీ కార్యాలయాల ఆవరణలో జరిగే స్పందన కార్యక్రమాలతో పాటు ఇటువంటి ప్రత్యేక దినోత్సవాలకు రెడ్‌క్రాస్ తనవంతు చేయూత, సహాయ సహకారాలను అందజేస్తుందని బత్తుల మురళి తెలిపారు.

# ఆటో యూనియన్ నాయకుడు ప్రభుకుమార్ ఆకస్మిక మృతి

**చిలకలూరిపేట, ఆగస్టు28,ప్రభాతవార్త:** ఆటో యూనియన్ నాయకుడు పల్లా ప్రభుకుమార్ శనివారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగా మరణించారు. కాగా ఆదివారం ఉదయం ప్రభుకుమార్ స్వగ్రామమైన వేలూరు గ్రామంలో ఆయన భౌతికకాయాన్ని ఎఐటియుసి ఏరియా అధ్యక్షుడు పేలూరి రామారావు సందర్శించి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుకుమార్ ఆటో యూనియన్ కార్మికుల సమస్యలపై ఎంతో చొరవగా ఉంటూ, మంచి వ్యక్తిత్వం కలిగిన వ్యక్తిగా పేరు సంపాదించిన ఆయన అకస్మాత్తుగా మరణించడం భాదాకరమని రామారావు అన్నారు. రామారావుతో పాటు వేలూరు గ్రామ సర్పంచ్ బొంతా తిరుపతయ్య, సిపిఐ కార్యదర్శి బొంతా భగత్‌తసింగ్, ఆటో యూనియన్ నాయకుడు డి యాసిన్, శ్రీను, రామాంజినాయక్, లింగారావు, కుమార్, ప్రభుదాస్, ఉమామహేశ్వరరావు, కోటయ్య తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## పోషకాహార లోపం నివారణకు

# సెప్టెంబర్ మొత్తం పోషకాహారమాసం



### వరంగల్‌జిల్లా తాండాలో అమృత్‌సరోవర్‌పై ప్రధాని ప్రశంసలు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** దేశంలో పోషకాహార లోపం నివారించేందుకుప్రజలు కృషిచేయాలని ప్రధాని నరేంద్రమోడీ పిలుపునిచ్చారు. మన్‌కీబాత్ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆదివారం రేడియోలో ప్రసంగించారు. స్వాతంత్ర్యం సిద్ధించి 75 వసంతలు పూర్తయిన సందర్భంగా నిర్వహించిన అమృత్‌మహోత్సవ్ అమృతధారలు దేశం నలుమూలలా ప్రవహించాయని పేర్కొన్నారు. పోషకాహారలోపం రూపుమాపడాన్ని సామాజిక అవగాహన ఒక్కటే కీలకంగా పనిచేస్తుందన్నారు. ప్రజలందరూ ఈ ఉద్యమంలో కలిసిరావాలన్నారు. పండుగలతోపాటు ఈసారి సెప్టెంబరు నెలను పోషకాహారంపై ప్రచారానికి అంకితం చేద్దామని, మనం సెప్టెంబరు ఒకటినుంచి 30వ తేదీవరకూ పోషన్‌మాహ్(పోషకాహారమాసం)గా పాటిద్దామని పిలుపునిచ్చారు. పోషకాహారలోపాన్ని నివారించడంలో జల్‌జీవన్ మిషన్ ఎంతో ప్రభావం చూపిస్తుందని దూరదర్శన్‌లో స్వతంత్ర సమరయోదుల త్యాగాలపై వచ్చే స్వరాజ్ సీరియల్‌ను అందరూ చూడాలని ఆయన ప్రజలను కోరారు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్న యోధుల కృషిని యువతరానికి తెలియజేయడానికి ఇదొక గొప్ప ప్రయత్నం అన్నారు. ఇక మన్‌కీ బాత్‌కార్యక్రమంలో వరంగల్‌జిల్లాలోని ఒక గొప్ప ప్రయత్నాన్ని మోడీ గుర్తించారు. వరంగల్‌జిల్లా మంగ్యా వాల్యా తాండాపేరుతో ఏర్పడిన కొత్తగ్రామ పంచాయితీలో ఇటీవల జరిగిన మార్పును ప్రధాని వెల్లడించారు. అటవీప్రాంతానికి సమీపంలో ఉన్న ఈ పంచాయితీ నీరు నిల్వచేసుకునేందుకు అనుకూలంగా ఉండటంతో గ్రామస్తులు అమృత్‌సరోవర్ అభియాన్‌కింద అభివృద్ధి చేసారని ఇటీవలి వర్షాలకు ఈ సరోవర్ పూర్తిగా నీటితో నిండిపోయిందని ప్రధాని హర్షం వ్యక్తంచేస్తూ గ్రామస్తుల కృషిని ప్రశంసించారు. మన్‌కీబాత్‌లో అమృత్‌సరోవర్ గురించి చెప్పగానే వివిధ జిల్లాల్లో స్థానిక పరిపాలన జతగూడిందని అన్నారు. స్వచ్ఛంద సంస్థలు తోడయ్యాయని, స్థానిక ప్రజలు భాగస్వాములుకాగా చూస్తుండగానే అమృత్‌సరోవర్ నిర్మాణం ప్రజా ఉద్యమంగా మారిందని అన్నారు. వరంగల్‌జిల్లా ఈ కొత్త తాండా ఇపుడు దేశానికి ఆదర్శంగా నిలుస్తోందన్నారు. దేశం కోసం ఏదైనా చేయాలన్న భావన ఉన్నపుడు తన కర్తవ్యాన్ని గుర్తించినపుడు రాబోయే తరాలపట్ల ఆలోచనలతో ఉంటే సామర్థ్యం కూడా తోడవుతుందని, సంకల్పం ఉదాత్తంగా పనిచేస్తుందని ప్రధాని అన్నారు. నీటిగురించి, నీటిసంరోణ ప్రాముఖ్యత గురించి వేల సంవత్సరాలక్రితమే మన సంస్కృతిలో వెల్లడించారని, ఈ జ్ఞానాన్ని తన శక్తిగా స్వీకరించినపుడే దేశ సామర్థ్యం అనేకరెట్లు పెరుగుతుందని ప్రధాని అన్నారు.

# పాకిస్థాన్ వరదల్లో 1033 మంది మృతి

## మూడు లక్షలకుపైగా ఇళ్లు ధ్వంసం



**ఇస్లామాబాద్, ఆగస్టు 28:** పాకిస్తాన్‌లో సంభవించిన భారీ వర్షాలు వరదలకు ఇప్పటివరకూ 1033 మంది మృతిచెందారు. లక్షల్లో ప్రజలు నిరాశ్రయులయ్యారు. వీరందరినీ సురక్షిత ప్రాంతాలకు తరలించి ఆహారం వసతి, తాగునీరు వైద్యసౌకర్యాలు ఏర్పాటుచేస్తున్నట్లు పాకిస్థాన్ ప్రభుత్వం ప్రకటించింది. గ్రామాలకు గ్రామాలే వరదనీటికి మునిగిపోగా పంటలన్నీ కొట్టుకుని పోయాయి. సైనికులు, స్థానిక పోలీసులు సహాయ కార్యక్రమాల్లో పాల్గొని వరదనీటిలో చిక్కుకున్న ప్రజలను సురక్షితప్రాంతాలకు తరలిస్తున్నారు. పాకిస్తాన్ జాతీయ ఉపద్రవ నిర్వహణ అథారిటీ ఈసీజన్‌లో ఇదే పెద్ద ఉపద్రవంగా వెల్లడించింది. సహజంగా జూన్‌మద్యస్థంనుంచి ప్రారంబం అయిన వర్షాకాలం రానురాను భారీ వర్షాలు వరదలకు కారణమయిందని, ఇప్పటివరకూ 1033 మంది చనిపోయినట్లుప్రకటించింది. ఎక్కువగా ఖైబర్‌ఫక్తూన్‌క్వా, దక్షిణ సింధు ప్రావిన్స్‌ల్లోనే మరణాలు ఎక్కువ సంభవించాయి. సెనేటర్ షెరీ రెహమాన్ మాట్లాడుతూ పాకిస్తాన్ ఇపుడు తీవ్ర స్థాయి ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కొంటున్నదని, ఈదశాబ్దంలోనే ఎన్నడూలేని ప్రకృతి వైపరీత్యాలు చవిచూసినట్లు వెల్లడించారు. వేసవి వడగాడ్పులు, అడవుల దగ్ధం, ఆకస్మిక వరదలు, హిమనీనదాల వెల్లువ, ప్రకృతి తైపరీత్యాలు వంటివి పాకిస్తాన్‌ను అతలాకుతలంచేసాయని షెరీ తెలిపారు. స్వాత్ నదికి వరదలతో వాయవ్య ఖైబర్‌ఫక్తూన్‌క్వా ప్రావిన్స్ మొత్తం దెబ్బతిన్నది. చార్‌సద్దా, నౌషేరా జిల్లాలు మరింతగా దెబ్బతిన్నాయని తెలిపారు. ఎక్కువశాతంప్రజలు రోడ్లపక్కన ఏర్పాటుచేసిన షెల్టర్లలోనే కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

కనీసం మూడు లక్షల ఇళ్లు దెబ్బతి న్నాయని, అనేకరోడ్లు ధ్వంసం అయ్యాయని, విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని దీనివల్ల మిలియన్లకొద్దీ ప్రజలకు నిత్యం కష్టాలే ఎదుర య్యాయని అన్నారు. పాకిస్తాన్ భూభాగంలో మూడోవంతు భాగం వరదనీటిలోనే ఉన్నట్లు రెహమాన్ తెలిపారు.

# అన్నిరాష్ట్రాల్లో ఎన్‌ఐఎ కేంద్రాలు

### ఫెడరల్‌క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీగా ఎన్‌ఐఎ: కేంద్ర హోంమంత్రి అమిత్‌షా



రాయ్‌పూర్‌లో ఎన్‌ఐఎ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి అమిత్‌షా

**రాయ్‌పూర్(ఛత్తీస్‌ఘర్), ఆగస్టు 28:** సార్వత్రిక ఎన్నికలకు ముందే అన్ని రాష్ట్రాల్లో జాతీయ దర్యాప్తుసంస్థ (ఎన్‌ఐఎ) కార్యాలయాలను ఏర్పాటుచేస్తామని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ప్రకటించారు. ఈచర్యలో ఎన్‌ఐఎను ఫెడరల్ క్రైమ్ ఇన్వెస్టిగేషన్ ఏజెన్సీగా మార్చాలని ప్రభుత్వం కోరుతున్నదని అన్నారు. రాయ్‌పూర్‌లో ఎన్‌ఐఎ కార్యాలయాన్ని షా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి భూపేష్ భాగెల్, మాజీ సిఎం రమణ్‌సింగ్, కేంద్ర మంత్రి రేణుకాసింగ్ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అమిత్‌షా మాట్లాడుతూ ఎన్‌ఐఎ ఇపుడు అంతర్జాతీయంగా ఒక ప్రధాన దర్యాప్తు సంస్థగా గుర్తింపు పొందిందన్నారు. ఒక చిన్న పతనం తర్వాత ఏజెన్సీ తన లక్ష్యాలన్నింటినీ సాధించగలిగిందని అన్నారు. ఉగ్రవాదం, సంబంధిత నేరాలను మోడీ ప్రభుత్వం ఉపేక్షించడంలేదని ఉగ్రవాద దర్యాప్తులోపేరుగైన సమన్వయం కోసం విదేశీయులకు చెందిన దర్యాప్తు సంస్థలతో సంబంధాలు ఏర్పరుచుకునేదిశగా ఎన్‌ఐఎ పనిచేస్తోందన్నారు. అనంతరం బిజెపి ఏర్పాటుచేసిన సెమినార్‌లో షా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో బిజెపిని మళ్లీ గెలిపిస్తే రాష్ట్రంలో నక్సలిజం అంతమైపోతుందన్నారు. మోడీ ఎట్‌దిరేట్20 డ్రీమ్స్ మీట్ డెలివరీ అనే పుస్తకంపై జరిగిన ఈసెమినార్‌లో ఆయన ప్రసంగించారు. బంధుప్రీతితో పోరాడి మోడీ ప్రధాని అయ్యారని, ఆయన పేద కుటుంబంనుంచి వచ్చారని, అణగారిన వర్గాల సంక్షేమంపై దృష్టిపెట్టారని షా అచెప్పారు. అంతకుముందు కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన భాగెల్ ఎన్‌ఐఎ చేసిన పనిని అభినందించారు. రాష్ట్రంలతో వారసత్వంగా వచ్చిన నక్సలిజం కారణంగా చాలా మందిని పోగొట్టుకున్నామన్నారు. కానీ ఇపుడు నక్సలిజం శరవేగంగా పతనం అవుతోందని చెప్పారు.

# గుజరాత్ ప్రతిష్ట దెబ్బతీసేందుకు ఎన్నోకుట్రలు జరిగాయి

## భుజ్ పట్టణంలో ప్రధానిమోడీ



**అహ్మదాబాద్, ఆగస్టు 28:** గుజరాత్‌రాష్ట్రం ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రలుచేస్తున్నారని, తన సొంత రాష్ట్రంలో పెట్టుబడులు నిలిపివేసేందుకు వీలుగా అడ్డంకులు సృష్టిస్తున్నారని ప్రధాని నరేంద్రమోడీ ఆదివారం ఆరోపించారు. అయినా కూడా గుజరాత్ వాటన్నింటినీ అధిగమించి కొత్తప్రగతి పథంలో వెళుతోందన్నారు. ఈ ఏడాదిచివరిలో జరిగే గుజరాత్ ఎన్నికలకు ముందు భుజ్ జిల్లాలో అభివృద్ధిపనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపన చేసిన అనంతరం జరిగిన ర్యాలీలో మోడీ ప్రసంగించారు. గుజరాత్ ప్రకృతి వైపరీత్యాలు ఎదుర్కొంటుండగా కుట్రలకాలం ప్రారంభం అయిందని, దేశంలోను, ప్రపంచంలోను గుజరాత్ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్రలుచేసారని అన్నారు. రాష్ట్రానికివచ్చే పెట్టుబడులు ఆపేందుకు పదేపదే ప్రయత్నాలుజరిగాయని కానీ రాష్ట్రం మరింతప్రగతిపథంలోముందుకువెళ్లిందన్నారు. ఇపుడు గుజరాత్ కొత్తపారిశ్రామిక విధానం రూపొందించిందని కచ్ ప్రాంతం ఈ విధానంలో అతిపెద్ద ప్రయోజనాలు పొందుతుందని అన్నారు. విపత్తునిర్వహణ చట్టాన్ని రూపొందించిన మొట్టమొదటి రాష్ట్రంగా గుజరాత్ నిలిచిందని, ఈ చట్టం స్ఫూర్తితో దేశం మొత్తానికి ఇలాంటి చట్టం రూపొందించామని, మహమ్మారి సమయంలో ఈచట్టం దేశంలోని ప్రతి రాష్ట్రానికి సహాయకారిగా నిలిచిందన్నారు. 2001 కచ్‌భూకంపం తర్వాత విధ్వంసమధ్య తాను కచ్‌ప్రాంత పునరాభివృద్ధిపై మాట్లాడానని, దానికోసం ఎంతో కష్టపడాల్సి వచ్చిందన్నారు. భూకంపం ప్రభావంనుంచి కచ్ కోలుకోలేదని చాలామంది చెప్పారని, కానీ ఆ ప్రజలు ఆపరిస్థితిని పూర్తిగా రూపుమాపి అభివృద్ధి చేసారని అన్నారు. 2047 నాటికి భారత్ అభివృద్ధిచెందిన దేశంగా మారుతుందని ఎర్రకోట ప్రాకారంనుంచి చెపితే పరిహసించారని, ప్రకృతి వైపరీత్యాలకోసం కొన్ని తీర్మానాలుకూడా చేసామని, ఈరోజు మనం వాటిని అమలుచేసామని మోడీ పేర్కొన్నారు. 2001లో పూర్తి విధ్వంసానికి గురైన తర్వాత అపురూపమైన అభివృద్ధి నేడు కచ్ జిల్లాలో నెలకొందని, ప్రపంచంలోనే అతిపెద్ద సిమెంట్‌ప్లాంట్లు ఇక్కడ ఉన్నాయన్నారు. వెల్డింగ్ పైపుల తయారీ కచ్‌ప్రాంతం ప్రపంచంలో రెండోస్థానంలో ఉందని, ప్రపంచంలోని రెండో అతిపెద్ద టెక్స్‌టైల్‌పార్కు కచ్‌లో ఉందని, ఆసియాలోనే మొట్టమొదటిసెజ్ ఇక్కడే ఏర్పడిందన్నారు. కచ్‌కాండ్లా, ముంద్రా ఓడరేవులు భారత్ సరుకురవాణాలో 30శాతం వాటాతో ఉన్నాయని, ఈప్రాంతం మనదేశానికి 30శాతం ఉప్పును అందిస్తోందన్నారు. కచ్‌లోని సౌర, పవనశక్తిద్వారా 2500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతోందని, కచ్‌లో అతిపెద్ద సోలార్ హైబ్రిడ్‌పార్కు ఏర్పాటు అవుతోందని మోడీ తెలిపారు. దేశంలో అమలవుతున్న గ్రీన్‌హౌస్ కార్యాచరణలో గుజరాత్ కీలకపాత్రపోషి స్తోందన్నారు. గుజరాత్‌గ్రీన్‌హౌస్ క్యాపిటల్‌ఆఫ్ వరల్డ్‌గా తన ముద్రవేసుకునేందుకు కచ్‌ప్రాంతం ఎంతో దోహదంచేస్తుందన్నారు. ఈ ప్రాంతంలోని కచ్‌బుజ్ కాలువ ఈ ప్రాంత ప్రజలకు రైతులకు ఎంతో మేలుచేస్తుందని అన్నారు. గుజరాత్‌లో పండ్ల ఉత్పత్తిలోప్రథమస్థానంలో ఉన్నందుకు కచ్‌ని అభినందించారు. పశువుల పెంపకం, పాల ఉత్పత్తిలో ప్రజలు గతంలో ఎన్నడూ లేనివిధంగా ముందుకు సాగుతున్నా రన్నారు. కచ్‌ప్రాంతంలోని భుజ్‌పట్టణంలో 2001 భూకంప బాధితుల స్మారకార్థం నిర్మించిన స్మృతి వనాన్ని కూడా మోడీ ప్రారంభించారు.

## జాతీయ పతాకానికి చైనా పాలిస్టర్ విధానం

### పొంతనలేని ప్రధానిమోడీ మాటలు చేతలు

### ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ ధ్వజం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చెప్పేమాటలకు చేపట్టే చర్యలకు ఏమాత్రం సంబంధం ఉండదని కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు వాయనాడు ఎంపి రాహుల్‌గాంధీ ధ్వజమెత్తారు. ఖాదీపై మరోసారి రాహుల్‌ప్రధాని మాటలను గుర్తుకుతెచ్చారు. దేశం కోసం ఖాదీ అని స్వదేశీ కార్యాచరణ అమలుచేయాలని చెపుతున్న ప్రధానిమోడీ జాతీయ పతాకానికి మాత్రం చైనా పాలిస్టర్‌ను తెచ్చారని ఆరోపించారు. దీన్నిబట్టే ప్రధానిమోడీ మాటలకు,చేతలకు పొంతన ఉండదని ఆయన ధనుమాడారు.చేతితో వడికిన నూలు వస్త్రంతోను, చేనేత వస్త్రంతోనే జాతీయ పతాకాన్ని తయారుచేసే సాంప్రదాయం భారత్‌లో ఉందని, పత్తి, పాలిస్టర్, వూలు, సిల్క్ వస్త్రాలు కాకుండా, ఎలాంటి యంత్రాల సాయంతో చేయకుండా ఉండేవిధంగా చేనేత జాతీయ పతాకాన్ని మాత్రమే రూపొందించేవారని కానీ ఇపుడు ఆ సాంప్రదాయం మోడీ హయాంలో ఎక్కడైనా కనిపిస్తున్నదా అని ప్రశ్నించారు. సబర్మతి నది ఒడ్డున అహ్మదాబాద్‌లో ప్రధానిమోడీ మాట్లాడుతూ స్వదేశీ తయారీ దుస్తులు, ఖాదీ మన ఆత్మగౌరవానికి చిహ్నామని వెల్లడించారు.

# సూపర్‌టెక్ ట్విన్‌టవర్ల కేసులో 26 మందిపై సిట్ దర్యాప్తు

### ప్రస్తుతం సర్వీసులో నలుగురు మాత్రమే..!

### ఏ ఒక్కరిపైనా ఇప్పటివరకూ చర్యలు నిల్



**నోయిడా, ఆగస్టు 28:** గ్రేటర్‌నోయిడాలోని సెక్టార్ 93లో నిర్మించిన సూపర్‌టెక్ ట్విన్‌టవర్లపరంగా యాజమాన్యం అక్కడి యుపి అధికారులతో కుమ్మక్కయిందన్న ఆరోపణలపై సిట్ దర్యాప్తుచేసి నివేదిక అందించింది. పైగా మొత్తం 11 మంది నోయిడా అధికారులు నిందితులుగా తేలారు. సిట్ విచారణ నివేదికలో నోయిడా అథారిటీకి చెందిన 26 మంది అధికారులు నిర్మాణసంస్థతో కుమ్మక్కయినట్లు కూడా నివేదికలో పొందుపరిచింది. గత ఏడాది ఆగస్టులోనే సుప్రీంకోర్టు రియాల్టీ సంస్థపై భారీ ఎత్తున ఆగ్రహం వ్యక్తంచేసింది. నోయిడా అధికారులతో కుమ్మక్కయి ట్విన్‌టవర్లను నిబంధనలను అతిక్రమించి నిర్మించిందని వెల్లడించింది. ఇందుకు అధికారులపై విభిన్న దర్యాప్తుసంస్థలు విచారణలుచేసాయి. పోలీసులు ఎఫ్ఐఆర్‌కూడా నమోదుచేసారు. అయితే ఇప్పటివరకూ సూపర్‌టెక్‌సంస్థ యాజమాన్యం, నోయిడా అధికారులు లేదా అగ్నిమాపక సిబ్బంది ఏ ఒక్కరూ నిందితులుగా తేలినా, వారిపై చర్యలు తీసుకున్నా ఏ ఒక్కరూ జైలుకువెళ్లిన దాఖలాలులేవు. ప్రస్తుతం 11 మంది నోయిడా అధికారులు నిఘారాడార్‌లో ఉన్నారు. వీరిలో కొందరు అధికారులు కూడా ఉన్నారు. ఇప్పటివరకూ సస్పెండ్ అయినవారు ప్లానింగ్‌మేనేజర్‌ముకేష్ గోయల్, ప్లానింగ్ అసిస్టెంట్ విమలా సింగ్, యుపి రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధిసంస్థ ప్లానింగ్ అసిస్టెంట్ అనిత, యమునా అథారిటీ జనరల్‌మేనేజర్ రితురాజ్‌లు సస్పెండ్‌కాగా మరో ఏడుగురిపై చర్యలు తీసుకున్నారు. సిపిఎ తివ్‌హువార్‌సింగ్, వియె దేవ్‌పురాజీ, సీనియర్ టౌన్‌ప్లానర్ రాజ్‌పాల్ కౌశిక్,టౌన్‌ప్లానర్ అశోక్‌కుమార్ మిశ్రా, ప్రాజెక్టు ఇంజనీర్ బాబురామ్, ఎజిఎంగ్రూప్ హౌసింగ్ విభాగం శైలేంద్ర కైరే, ఫనాన్స్ కంట్రోలర్ ఎసిసింగ్ వంటివారిపేర్లుఛార్జిషీట్‌లో ఉన్నాయి. గత ఏడాదే ఈ సంఘటనపై సిట్ నియమించి దర్యాప్తుచేయించాలని సుప్రీం ఆదేశించింది. సూపర్‌టెక్, నోయిడా అథారిటీ కుమ్మక్కయ్యారన్న అభియోగాలపై సిట్ 26 మంది అధికారులు బాధ్యులని తేల్చింది. వీరిలో ఇప్పటికే 20 మంది రిటైర్ అయ్యారు. ఇద్దరుచనిపోయారు. కేవలం నలుగురు మాత్రమే ప్రస్తుతం సర్వీసులో ఉన్నారు. ఎఫ్ఐఆర్‌లో ముగ్గురు మాజీ ఫైర్ చీఫ్ అధికారులు ఎఫ్ఐఆర్‌లో ఉన్నారు. రాజ్‌పాల్ త్యాగి, ఐఎస్ సోని,మహావీర్‌సింగ్ అయితే వీరు ఇప్పటికే రిటైర్ అయ్యారు. తర్వాత ఫైర్ సర్వీసెస్ డిఐజి ఆకాశ్ కుల్‌హరి, డైరెక్టర్ జెకెసింగ్, అనిమేష్‌కుమార్‌లు తమ శాఖాపరమైన విచారణ నివేదికను అందచేసారు.

# గోధుమపిండి, మైదా ఎగుమతులపై డిజిఎఫ్టీ నిషేధం



**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** కేంద్ర ప్రభుత్వం మరోసారి అనూహ్య నిర్ణయం వెల్లడించింది. దేశ ఆహార భద్రత ధరల నియంత్రణ కోసం గోధుమపిండి మైదాపిండి హోల్‌మీల్ ఆటా, సెమోలినా ఎగుమతులను నిషేధిస్తున్నట్లు ప్రకటించింది. కొన్ని కేసుల్లో అదికూడా కేంద్ర ప్రభుత్వం అనుమతి మేరకు మాత్రమే వీటి ఎగుమతులకు అవకాశం ఉంటుందని డైరెక్టరేట్‌జనరల్ ఆఫ్ ఫారిన్‌ట్రేడ్ డిజిఎఫ్టీ వెల్లడించింది. స్వేఛ్ఛాఎగుమతులనుంచి నిషేధిత జాబితాలోకి ఈఉత్పత్తులను చేర్చామని, ఈ ఏడాదిమేనెలలోనే కేంద్రం గోధుమల ఎగుమతులను నిషేధించిందని సంస్థ తెలిపింది. తిరిగి అంతర్జాతీయంగా ఆహార ధాన్యాలకొరత కారణంగారేట్లుపెరుగుతుండటంతో మళ్లీ నిషేధం విధించేనిర్ణయం ప్రకటించింది. ఆర్థికవ్యవహారాల కేబినెట్‌కమిటీ డిజిఎఫ్టీ నిర్ణయాన్ని ఆమోదించింది. ఈ విడత గోధుమలపై కాకుండా గోధుమపిండికి మాత్రమే నిషేధాన్ని పరిమితంచేసింది. అంతర్జాతీయ మార్కెట్‌కు గోధుమల ఎగుమతిలో ఉక్రెయిన్, రష్యా రెండు పెద్దదేశాలుగా ఉన్నాయి. ఈరెండూ ఈ ఏడాదిఫిబ్రవరి చివరినుంచి యుద్ధానికి దిగడంతో గోధుమలకు కొరత ఏర్పడింది.

# అమెరికా డ్రోన్లకు గగనతలం ఇస్తున్న పాకిస్థాన్

## అఫ్ఘాన్ రక్షణ మంత్రి యాకూబ్ ముజాహిద్



**కాబూల్, ఆగస్టు 28:** అమెరికాకు పాకిస్తాన్ గగనతలాన్ని అనుమతించడంపై ఆఫ్ఘనిస్తాన్ రక్షణ మంత్రి యాకూబ్ ముజాహిద్ మండిపడ్డారు. అమెరికా డ్రోన్లు తమ దేశంలో ప్రయోగించేందుకువీలుగా పాకిస్థాన్ గగనతలాన్ని ఇస్తోందని ఆయన ఆరోపించారు. ఇప్పటికీ అమెరికా ఆఫ్ఘనిస్తాన్‌పై దండయాత్ర కొనసాగిస్తున్నదనడానికి ఇదే నిదర్శనమని అన్నారు. అల్‌ఖైదా చీఫ్ అయ్‌మన్ ఆల్‌జవహరిని డ్రోన్‌దాడిద్వారా కాబూల్‌లో హతమార్చామని అమెరికా అద్యక్షుడు జోబైడెన్ ప్రకటించిన సందర్భాన్ని పురస్కరించుకుని అమెరికా డ్రోన్లు ఇప్పటికీ కాబుల్ గగనతలంలో కనిపిస్తున్నాయని ముజాహిద్ ఆరోపించారు. మా నిఘా సమాచారం ప్రకారం ఈ డ్రోన్లుఅనీన కూడా పాకిస్థాన్‌వైపునుంచి మాదేశంలోకి వస్తున్నాయని ముజాహిక్ మీడియాకు తెలిపారు. ఇకనుంచి అయినా పాకిస్థాన్ తమ గగన తలాన్ని అమెరికాకు అనుమతించడం మానుకోవాలని, ఆఫ్ఘనిస్తాన్‌కు వ్యతిరేకంగా జరిగే దాడులకు పాకిస్థాన్ సహకరిస్తే మూల్యం చెల్లించుకుంటుందని పేర్కొన్నారు. 2001నుంచి ఆఫ్ఘనిస్తాన్‌పై దండయాత్రచేసిన అమెరికా తాలిబన్‌ప్రభుత్వాన్ని కూల్చివేసిందని, అందుకు కారణం ఇస్లామిస్ట్ ఉగ్రవాదసంస్థ అధినేత ఇస్లామ్‌నేత ల్‌ఖైదా వ్యవస్థాపకుడు ఒసామా బిన్ లాడెన్‌ను అప్పగించేందుకు నిరాకరించడంవల్లనే దాడులుచేసిందని ఆయన పేర్కొన్నారు. ఆ తర్వాత జులైలోనే ఆల్‌జవహరిని డ్రోన్‌దాడిద్వారా హతమార్చారని అమెరికా సేనలు ఉపసంహారించుకున్నప్పటికీ ఆఫ్ఘనిస్తాన్‌పై అమెరికా నిఘా నేత్రం కొనసాగుతూనే ఉందని ఆరోపించారు. అయితే ఆఫ్ఘన్ అధికారులు ఇప్పటికీ అల్‌జవహరి ఆఫ్ఘనిస్తాన్‌లో నివసించినట్లు కానీ, లేదా ఆతడు అమెరికా డ్రోన్‌దాడిలో చనిపోయినట్లుగానీ నిర్ధారించలేదు. తాలిబన్లు అధికారం చేపట్టినప్పటినుంచి పాకిస్థాన్ ఆఫ్ఘనిస్తాన్‌లమధ్య వివాదాలుపెరుగుతున్నాయి. పాకిస్థాన్ తరచూ తమపై జరుగుతున్న దాడులు పొరుగుదేశంలోని మిలిటెంట్‌గ్రూపుల పనేనని వాదిస్తోంది. దురంద్‌లైన్‌లో కంచెనవేస్తున్న పాకిస్తాన్ తమ దేశంతో సరిహద్దు 2700 కిలోమీటర్ల మేర కంచెవేసుకుంటున్నదని ముజాహిద్ స్పష్టంచేసారు. అలాగే పాకిస్థాన్ మిలిటరీ వైమానికి దాడులు జరుపుతోందని, తూర్పు ఆఫ్ఘనిస్తాన్‌లో జరిపిన దాడుల్లో డజన్లకొద్దీ పౌరులు మృతిచెందారని ఆరోపించారు.

# రూ.10వేలకోట్ల లాటరీ గెలిచినా ముందుకురాని విజేతలు




**ఇల్లినాయిస్(అమెరికా), ఆగస్టు 28:** లాటరీ టికెట్ కొన్న తర్వాత డ్రాతీసే తేదీకోసం ఎంతో ఆతృతగా ఎదురుచూస్తుండటం మానవనైజం. అయితే అమెరికాలో కొన్న ఒక టికెట్‌కు పదివేలకోట్లకుపైగా లాటరీ తగిలితే ఇప్పటికీ ఆ డ్రావిజేత లాటరీ కంపెనీని సంప్రదించలేదు. 134కోట్ల డాలర్ల మొత్తం అంటే భారత కరెన్సీలో 10,716.18 కోట్లు ఒక వ్యక్తి గెలుచుకున్నాడు. ఒకటి రెండు కాదు ఏకంగా నెలరోజులవుతున్నా ఎవ్వరూ ముందుకురాలేదు. దీనితో లాటరీ గెలుచుకున్నవారు త్వరగా ముందుకురావాలని కంపెనీ ప్రకటన కూడా జారీ చేసింది. అమెరికాలోని ఇల్లినాయిస్ రాష్ట్రంలో మెగా మిలియన్స్ లాటరీ నిర్వహిస్తుం టారు. జులై 29న ఏకంగా 134కోట్ల డాలర్ల విలువైన లాటరీని తీసారు. బహుమతి గెలు చుకున్న లాటరీ టికెట్ల నంబర్లను ప్రకటించారు. ఈ లాటరీ గెలుచుకున్న నంబర్ల సిరీస్ 13,36,45,57,67,14 అని ప్రకటించారు. చికాగో నగర శివార్లలోని ఓ పెట్రోలు బంక్‌లో ఈ లాటరీ టికెట్ విక్రయించారని, వెంటనే విజేతలు తమను సంప్రదించాలని లాటరీ డైరెక్టర్ హరో ల్డ్‌మేస్ ప్రకటించారు. సాధారణంగా అమెరికాలో ఏ లాటరీలో అయినా విజేతలు బహుమతిని క్లెయిమ్‌చేసుకోడానికి రెండునెలలు గడువు మాత్రమే ఉంటుంది. విజేతలు భారీ మొత్తం గెలుచుకున్న విషయం తెలిసినా కావాలనే ఆలస్యం చేస్తూ ఉండవచ్చని నిర్వాహకులుచెపుతున్నారు. భారీ మొత్తంకావడంతో తమ ప్రైవసీకి భంగం కలగడంతోపాటు భద్రత సమస్యకూడా ఉంటుందని వారి భయపడి ఉండవచ్చని లాటరీ కంపెనీ పేర్కొంటోంది. అమెరికా చరిత్రలోనే అత్యంత విలువైన లాటరీల్లో ఇది మూడోది అని లాటరీ కంపెనీ ప్రకటించింది.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9,436, మృతులు 157

## దేశంలో మొత్తం బాధితులు 4,44,08,132

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు28:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9,436కేసులు నమోదయ్యాయి.157మంది మరణించారు.ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,44,08,132కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,37,93,787మంది కోలుకోగా 86,591 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,27,754కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి (రికవరీ రేటు) 98.62 శాతంగా ఉంది.దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది.మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 80,94,845కి చేరగా, 79,34,878 మంది వరకు కోలుకున్నారు.1,48,224మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 67,51,095కి చేరింది.అందులో 66,71,741మంది కోలుకున్నారు.70,791మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,48,482కి చేరింది.అందులో 40,00,331మంది కోలుకున్నారు. 40,229 మంది మరణించారు.తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,66,635కి చేరింది.అందులో 35,23,262మంది కోలుకున్నారు. 38,034 మంది మరణించారు.

# ప్రపంచదేశాల్లో 60.57 కోట్లకు పెరిగిన వైరస్ కేసులు

### 64.87 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, ఆగస్టు 28:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు ఒక్కోరోజు తగ్గుతున్నాయి మరోరోజు పెరుగుతూ పోతున్నాయి. గడచిన 24 గంటల్లో 3.62 లక్షల మందికి కరోనాసోకింది. ప్రతి పదిలక్షల జనాభాలో 77,705 మందికి కరోనాసోకి 832.3 మంది చనిపోతున్నట్లు సర్వేలు చెపుతున్నాయి. ప్రపంచంలో ఆదివారం నాటికి మొత్తం 60.57 కోట్ల మందికి కరోనాసోకితే వారిలో 64.87 లక్షల మంది చనిపోయారు. మరో 43,585 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 58.08 కోట్లమందివరకూ ఉంటే మరో 1.83 కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 22.09 కోట్లమందికి కరోనాసోకి వారిలో 19 లక్షలమంది చనిపోయారు. మరో 9335 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 21.44 కోట్లకుపైగా నమోదుకాగా మరో 46.76 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 11.40 కోట్లమందికి కరోనాసోకి 15.21 లక్షల మంది చనిపోయారు. మరో 9506 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 10.74 కోట్లకుపైగా నమోదుకాగా మరో 49.74 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరాడుతున్నారు.

ఆసియా దేశాల్లో మొత్తం 18.25 కోట్లకుపైగా కరోనాకేసులు వెలుగులోకిరాగా 14.64 లక్షల మంది చనిపోయారు. మరో 13,018 మంది పరిస్థితి విషమించింది. రికవరీలు 17.37 కోట్లకుపైగా నమోదుకాగా మరో 73.20 లక్షలమంది ఇప్పటికీ వైరస్‌తో పోరా టంచేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.35 కోట్లమందికి కరోనాసోకి వారిలో 13.24 లక్షలమంది చనిపోయారు. మరో 10,539 మంది పరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 6.14కోట్లకు పైగా నమోదుకాగా మరో 7.24 లక్షలమంది ఇప్ప టికీ మృత్యువుతోపోరాడుతున్నారు.

ఆఫ్రికా దేశాల్లో మొత్తం కరోనా బాధితులు 1.26 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 2.57 లక్షల మంది చనిపో యారు. రికవరీలు 1.19 కోట్లకుపైగా నమోదయ్యాయి. మరో 4.09 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. ఇక 19 ద్వీప కల్పదేశాల్లో కరోనా కేసులు మొత్తం 1.21 కోట్లకుపైగా నమోదు కాగా వారిలో 19,234 మంది చనిపోయారు. రికవరీలు 1.18 కోట్ల కుపైగా నమోదయ్యాయి. మరో 2,34,337 మం ది ఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తున్నట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థకు నివేదికలందాయి.







సూర్యోపాసన చేస్తున్న వేద పండితులు, ధర్మపదంలో నృత్యకేళి

# లోకరక్షణకు సూర్యారాధన

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 28, ప్రభాతవార్త :** దుర్గమ్మ ఆలయంలో ప్రతి ఆదివారం నిర్వహించే సూర్యోపాసన వేదోక్తంగా అర్చకస్వాములు నిర్వహించారు. సూర్యనమస్కారాలు, సౌర, అరుణ పారాయణ, ఆదిత్య హృదయం పఠించిన వేదపండితులు సూర్యునికి ప్రీతిపాత్రమైన ఎర్రనిపూలు,పొంగలి నైవేద్యాల సమర్పించి ధూప,దీప అర్చనలు నిర్వహించి, అన్న,గోధుమ పాయసాలు సూర్యునకు నివేదన చేసి భక్తులకు ప్రసాదంఅందచేశారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. రాజగోపురం ఎదురుగా వేదికపై ధర్మపదంలో భాగంగా తాడిపత్రికి చెందిన పి.వందన బృందం కూచిపూడి నృత్యకేళితో భక్తజనులను అలరించారు.



విన్నర్స్‌కు కప్‌ను అందిస్తున్న చిరంజీవిరెడ్డి

## అంగరంగ వైభవంగా జరిగిన రాష్ట్రస్థాయి రోల్‌బాల్ క్రీడ

### ఎరా ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా పోటీలు

**అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త బ్యూరో:** నగర శివారులోని ఎరా ఇంటర్నేషనల్ స్కూల్ వేదికగా రాష్ట్రస్థాయి రోల్ బాల్ పోటీలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ పోటీల్లో 21 జిల్లాల నుంచి బాలబాలికలు పాల్గొన్నారు. హోరాహోరీగా జరిగిన రాష్ట్ర రోల్‌బాల్ పోటీల్లో 252 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల అధినేత కె.చిరంజీవిరెడ్డి హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ రోల్‌బాల్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ జి.ప్రసాద్, సెక్రెటరీ అనిల్‌కుమార్‌రెడ్డి, రోల్ బాల్ ఇంటర్నేషనల్ ప్లేయర్, మణికంఠ, టెక్నికల్ బాడీ మెంబర్ వి.జి.ప్రేమ్నాద్, సంతోష్, ఒక్కింతగా జరిగిన తిరుపతి డిస్ట్రిక్ట్ చిత్తూరు డిస్ట్రిక్ట్ హేమ పోరాడుతూ అందరిని మైమరపించిన ఈ రెండు జిల్లాలు కాంస్య పతకం సాధించిన తిరుపతి జిల్లా, స్వర్ణం సాధించిన నెల్లూరు డిస్ట్రిక్ట్. అనంతపురం డిస్ట్రిక్ట్ రజిత పతకం సాధించారు. బాలికల విభాగంలో మొదటి స్థానం విశాఖపట్నం, రెండో స్థానం ఎన్టీఆర్ జిల్లా, మూడో స్థానం తిరుపతి జిల్లాలు నిలిచాయి.

# వైఎస్సార్సీ కార్యకర్తల జోలికి వస్తే తామే ముందుంటాం

## అరాచకమే పరిటాల కుటుంబ నైజం: రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్తబ్యూరో :** వైసీపీ కార్యకర్తల జోలికి వస్తే తామే ముందుంటామని, అరాచకమే పరిటాల కుటుంబ నైజమని, రాప్తాడు నియోజకవర్గంలో అభివృద్ధి, శాంతి భద్రతల పరిరక్షణే మా నినాదమని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పేర్కొన్నారు. అనంతపురం నగరంలోని తన కార్యాలయంలో ఆదివారం రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి విలేకర్ల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి సహకారంతో తాము సాగుతుంటేని అందించడంతోపాటు ప్రజలకు మేలు చేసేలా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు. అయితే అందుకు భిన్నంగా పరిటాల కుటుంబం నియోజకవర్గంలో అశాంతి రేగేలా తమ ఉనికి చాటుకునేందుకు దౌర్జన్య కర కార్యక్రమాలకు పాల్పడుతోందని విమర్శించారు. అందులో భాగంగానే రాప్తాడు నియోజకవర్గంలో రెండు రోజుల క్రితం చెన్నేకొత్తపల్లి ఉపసర్పంచును కిడ్నాప్ చేయించి హత్య చేయించే ప్రయత్నానికి తమ అనుయాయి లచేత పరిటాల కుటుంబం ప్రయత్నించిందని ఆరోపించారు. చెన్నేకొత్తపల్లి ఉప సర్పంచును కిడ్నాప్ చేసుకుని తీసుకెళ్తుండగా తమ సోదరుడు రాజశేఖర్‌రెడ్డి దృష్టికి స్థానికులు తీసుకొచ్చారని, వెంటనే ఆయన పోలీసులకు సమాచారం అందించగా రామగిరిలో టీడీపీ నేతల ధర్నాలో తాము ఉన్నామని వెళ్లేదుకు కొద్దిగా ఆలస్యం అవుతుందని తెలుపగా స్వయంగా తన సోదరుడు రాజశేఖర్‌రెడ్డి అక్కడికి వెళ్లి తమ నాయకుడిని కాపాడుకున్నారన్నారు. తమ పార్టీ నేతల జోలికి వస్తే ఉపేక్షించమని, వారిని కాపాడుకునేందుకు తామే ముందుంటామని ఆయన స్పష్టం చేశారు. పరిటాల కుటుంబం తొలి నుంచి దౌర్జన్యాలు, హత్యా కాండలతోనే రాజకీయంగా మనుగడ సాగి స్తోందని ఆయన ఆరోపించారు.

అంతేకాకుండా తమ కుటిల ప్రయత్నాలను అడ్డుకుంటున్నారన్న నెపంతో పోలీసులపై సైతం విమర్శలు, దౌర్జన్యాలకు సైతం పాల్పడుతున్నారని, పోలీసులు లేకుండా ఇంటి నుంచి బయటికి అడుగు వేయలేని పరిటాల కుటుంబీకులు పోలీసులపై ఏ విధంగా విమర్శలు చేస్తారని ఆయన విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న రాప్తాడు నియోజకవర్గంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే పోలీసులు ఉపేక్షించరని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా పరిటాల కుటుంబీకులు తమ వైఖరి మార్చుకోవాలని సూచించారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి

# పట్టపగలే రెచ్చిపోయిన చైన్‌స్నాచర్లు

### బంగారు గొలుసు లాక్కెళ్లిన దుండగులు

### స్పందించిన పోలీసు అధికారులు

### అనుమానితుల గుర్తింపు

**అనంతపురం, ఆగస్టు 28 ప్రభాతవార్త బ్యూరో:** పట్ట పగలే చైన్‌స్నాచర్లు రెచ్చిపోయి ఒక అపార్ట్‌మెంట్ ఆవరణంలోకి దూరి మహిళమెడలోని బంగారు గొలుసును లాక్కెల్లిన సంఘటన అనంతపురం నగరంలోని శ్రీనివాస్‌నగర్‌లో ఆదివారం చోటు చేసుకుంది. బంగారు గొలుసు లాక్కెల్లేందుకు దుండగుడు గట్టిగా యత్నించినపుడు ఆ మహిళ గట్టిగా ప్రతిఘటించినప్పటికీ చివరికి ఆ దుండగుడు ఆ మహిళను తోసివేసి గొలుసును లాక్కెల్లాడు. పక్కా పథకం ప్రకారం చైన్‌స్నాకర్స్ ఈ దోపిడికి పాల్పడినట్లు అర్థం అవుతోంది. వివరాల్లోకి వెళితే.. అనంతపురం నగరంలోని శ్రీనివాస్ నగర్‌లో మహారాజ అపార్ట్‌మెంట్‌లోని ఫ్లాట్ నెంబర్ 202లో ఎ.బ్రహ్మానందరెడ్డి నివాసం ఉంటున్నాడు. పెద్దవడుగూరు మండలం కదినగుట్టపల్లికి చెందిన ఎ.బ్రహ్మానందరెడ్డి అనంతపురంలో ఒక సినిమాహాల్‌లో మేనేజర్‌గా పనిచేస్తూ మహారాజ అపార్ట్‌మెంట్‌లోని 202లో నివాసం ఉంటున్నాడు.



ఎ.బ్రహ్మానందరెడ్డి భార్య అంకిరెడ్డి గారి ప్రమీళ మెడలో నుంచే చైన్‌స్నాకర్స్ బంగారు గొలుసును లాక్కెల్లారు. ఆదివారం ఉదయమే తన భర్త బ్రహ్మానందరెడ్డితో ప్రమీళ ద్విచక్ర వాహనంపై అపార్ట్‌మెంట్ నుంచి బయటికి వెళ్లింది. పని ముగించుకుని మళ్లీ అపార్ట్‌మెంట్ దగ్గరకు వచ్చి తన భార్య ప్రమీళను అపార్ట్‌మెంట్ వద్ద విడిచిపెట్టి బ్రహ్మానందరెడ్డి బయటికి వెళ్లిపోయాడు. అదే సమయంలో ఒక గుర్తు తెలియని వ్యక్తం ప్రమీళ అనే మహిళ అపార్ట్‌మెంట్‌లోకి వస్తున్న సమయంలో లిఫ్ట్ దగ్గరకు వచ్చేలోపు వెనుకవైపు నుంచి పరిగెత్తుకు వచ్చి బంగారు గొలుసును లాగేందుకు యత్నించాడు. ఆ సమయంలో ప్రమీళ ఆ దుండగులతో కొద్ది సేపు ప్రతిగటించింది. చివరకు తాళిబొట్టుతో సహా 3.50 తులాల బంగారు గొలుసును లాక్కుని అపార్ట్‌మెంట్ నుంచి బయటికి పారిపోయారు. అప్పటికే పల్సర్ బండిలో స్టార్ట్ చేసుకుని సిద్దంగా ఉన్న ఒక యువకుడి బండిలో పారిపోయారు. ఆ ఇద్దరు శ్రీకంతం సర్కిల్ వైపు పరారయ్యారు. ఆ మహిళతోపాటు మరో ఇద్దరు యువకులు వెంబడించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ సంఘటన జరిగిన వెంటనే బాధిత ప్రమీళ కుటుంబ సభ్యులు అపార్ట్‌మెంట్ వెల్ఫేర్ అసోషియేషన్ వారు 3 ట్రౌన్ పోలీస్ స్టేషన్‌కు ఫిర్యాదు చేశారు. వెంటనే 3 టౌన్ సిఐ కత్తి శ్రీనివాసులు, ఎస్ఐ సి.వెంకటేశ్వర్లు, తదితర పోలీసు సిబ్బంది సంఘటనా స్థలానికి వచ్చి గాలింపుచర్యలు చేపట్టారు. అపార్ట్‌మెంట్‌లోని సిసి కెమెరాలతోపాటు చుట్టుపక్కల ఉన్న బ్యాంకుల సిసి కెమెరాలను కూడా పోలీసు అధికారులు పరిశీలించి చైన్‌స్నాకర్స్ ఫోటోలను అనుమానితులుగా గుర్తించారు. వారి ఆచూకీ కోసం అన్ని పోలీస్‌స్టేషన్లకు సమాచారం ఇచ్చారు. ఈ చైన్‌స్నాకర్స్ ఎవరై ఉంటారని ఆరా తీసే పనిలో పోలీసులు ఉన్నారు. ఈ సంఘటనపై బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఐపిసి 379 సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇదిలా ఉండగా పట్టపగలే అనంతపురం నడిబొడ్డున ఉన్న శ్రీనివాస్‌నగర్‌లో చైన్‌స్నాకర్స్ తెగబడి మహిళ మెడలోని బంగారు గొలుసు లాక్కుని చర్చనీయాంశంగా మారింది. జనం రద్దీగా ఉండే ప్రాంతంలోనే ఈ సంఘటన జరగడం బాధితురాలు కేకలు వేసినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఇలాంటి చైన్‌స్నాకర్స్‌ను పట్టుకునేందుకు పోలీసులు పెద్ద ఎత్తున నిఘా చర్యలు చేపట్టాల్సి ఉంది. ఇలాంటి చైన్‌స్నాకర్స్‌పై పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందులో భాగంగా అనంతపురం నగరంలోని ప్రధాన కూడళ్లతోపాటు వీధుల్లో కూడా సిసి కెమెరాలను ఏర్పాటు చేసేందుకు పోలీస్‌శాఖ, మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు సంయుక్తంగా చర్యలు చేపట్టాలి. అనంతపురం నగరం రోజురోజుకు విస్తరిస్తోంది. శివారు ప్రాంతాల్లో కాలనీలు పెరిగిపోతున్నాయి. కాలనీల్లో ఎవరు కొత్తవారో.. ఎవరు చైన్‌స్నాకర్స్, ఎవరు ముఠా కక్ష దారులు తెలుసుకోలేని పరిస్థితులు నెలకొంటున్నాయి. ఇందులో భాగంగా శివారు కాలనీల పైన నిఘా పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పవచ్చు.

# జనవరిలోగా షిప్పింగ్ హార్బర్ పనులను పూర్తి చేయాలి

## మత్స్యశాఖ జాయింట్ సెక్రటరీ బాలాజీ

**బిట్రగుంట, ఆగస్టు 28 ప్రభాతవార్త:** బోగోలు మండలం జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ పనులను వచ్చే ఏడాది జనవరి కల్లా పూర్తి చేసి ప్రారంభించేందుకు పనులు వేగవంతం చేయాలని కేంద్ర మత్స్యశాఖ జాయింట్ సెక్రటరీ బాలాజీ అధికారులను ఆదేశించారు. జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ నిర్మాణానికి సుమారు 350 కోట్ల రూపాయలతో చేపడుతున్న పనులను ఆదివారం కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి, జిల్లా జాయింట్ కలెక్టర్ కూర్మానాధ్, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ యం.నాగేశ్వరరావు, ఆర్డీవో శీనానాయక్‌తో కలిసి ఆయన పరిశీలించారు. ఇప్పటి వరకు షిపింగ్ హార్బర్ అభివృద్ధికి చేస్తున్న నిర్మాణ పనులను ఎపి మారటైమ్ బోర్డు సిఇవో షణ్ముఖం ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా కేంద్ర మత్స్యశాఖ సెక్రటరీ డైరెక్టర్ బాలాజీకి వివరించారు. అనంతరం జాయింట్ సెక్రటరీ ఎమ్మెల్యే, అధికారులతో కలిసి షిపింగ్ హార్బర్ పరిసరాలను పరిశీలించి జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మత్స్యకారులకు ఆర్థికంగా ఉపయోగపడేలా అత్యాధునిక వసతులతో సమీకృత హార్బర్‌గా షిపింగ్ హార్బర్‌ని తీర్చిదిద్దుతున్నట్లు తెలిపారు. ఇందులో మత్స్య సంపద ప్రాససింగ్ యూనిట్లు, కోల్డ్ మార్కెటింగ్ హాళ్లు, బోట్లు నిలిచేందుకు పటిష్టమైన గట్టి నిర్మాణాలు చేపడుతున్నామన్నారు. మత్స్య సంపద ఎగుమతులు సులభతరమైన మార్కెటింగ్ సౌకర్యాలకు అనువుగా వుండి స్థానిక మత్స్య కారులకు లాభం చేకూరేలా ప్రణాళికబద్ధంగా హార్బర్ నిర్మాణం వుండేలా చూడాలని సూచించారు.

కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మంజూరైన షిపింగ్ హార్బర్‌లలో మొట్ట మొదటి సారిగా జువ్వలదిన్నె షిపింగ్ హార్బర్ నిర్మాణ పనులు యుద్ధప్రాతిపదికపై పూర్తయి అందుబాటులోకి రానున్నాయన్నారు. దీంతో ఈ ప్రాంత వాసుల, మత్స్యకారుల కలలు సాకరమై వారు వలసలకు వెళ్ళకుండా జీవనోపాధికి మార్గం సుగం కానుందని తెలిపారు.



ఇక్కడ నిర్మించే హార్బర్ ఒక రోల్ మోడల్‌గా తయారై ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు. వీరి వెంట మత్స్యశాఖ ఎడి ప్రసాద్, శ్రీనివాసులు, మండల తహశీల్దార్ లక్ష్మీనారాయణ, పలువురు మత్స్య శాఖ అధికారులు, మండల వైసిపి కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, ఆపార్టీకి చెందిన కావలి, బోగోలు, అల్లూరు మండల నేతలు పాల్గొన్నారు.

# వినాయక చవితి ఉత్సవాల నిర్వహణపై నిబంధనలకు వ్యతిరేకంగా నేడు రాష్ట్రవ్యాప్తంగా బిజెపి నిరసనలు



### బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు

**విజయవాడ,ఆగస్టు28,ప్రభాతవార్తప్రతినిధి:** వినాయక చవితి ఉత్స వాలకు రాష్ట్ర ప్రభుత్వం ఇబ్బంది పెడుతుందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు ఆరోపించారు.ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాల విషయంలో నిర్వాహకులను నిబంధనల పేరిట ఇబ్బంది పెట్టడం దారుణమన్నారు.ఈ విషయం పూర్తి అభ్యంతరకరమనా న్నరు,రాష్ట్ర వా ్యప్తంగా వినాయక ఉత్సవాల విషయంలో ప్రభుత్వ తీరును ఎండగడుతూ ఈ నెల29 సోమవారం నుంచి ఆందోళనలను నిర్వహిస్తామన్నారు. నిబంధనల పేరుతో వినాయక చవితి ఉత్సవాలకు పరోక్ష ఆటంకాలను కలిగిస్తోం దన్నారు.ఉత్సవ పందిళ్ళు,మండపాలు సంఖ్యను తగి ్గంచాలనడం సరికాదన్నారు.ఇలా చేయడం ద్వారా ఉత్సవాల ప్రాధాన్యతను తగ్గించడమే కాకుండా భక్తుల మనోభావలకు ఇబ్బంది కలిగిస్తోందన్నారు.సోమవారం రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మండలాల్లో ్లని తహశీల్దార్ కార్యాలయాల ఎదుట నిరసన నిర్వహిస్తామన్నారు.అనంతరం తహశీల్దార్లకు వినతి పత్రాలు అందిస్తామన్నారు.ఈ విషయంలో ఇబ్బందులు పెట్టాలని చూస్తే తీవ్ర స్థాయిలో స్పందిస్తామన్నారు.సీఎం జగన్ ఈ విషయంలో నిద్రలేచి వెంటనే ఉత్సవాల నిర్వాహణపై ఉన్న నిబంధనలను తొలిగించాలన్నారు. ఉత్సవాల నిర్వహణకు సహకరించాలన్నారు.వెంటనే ప్రస్తుతం అధికారులు చెబుతున్న నిబందనలను అన్నింటిని తొలిగించాలన్నారు.

# సిపిఎస్‌కు వ్యతిరేకంగా రేపు నల్లబ్యాడ్జీలతో విధులకు హాజరు

## మూడు రోజుల నిరసనకు టిసిపిఎస్ఇఎ కార్యవర్గం నిర్ణయం

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలో 2004 నుంచి ప్రవేశపెట్టిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్(సీపీఎస్)కు వ్యతిరేకంగా రాష్ట్రంలో 3 రోజులపాటు నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని తెలంగాణ సీపీఎస్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (టీసీపీఎస్ఈఏ) రాష్ట్ర కార్యవర్గం నిర్ణయించింది. అందులో భాగంగా ఈ నెల 30న సీపీఎస్ ఉద్యోగులందరూ నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరు కావాలని నిర్ణయించినట్టు అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పుప్పాల కృష్ణ కుమార్, ప్రధాన కార్యదర్శి హన్మండ్ల భాస్కర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడానికి వినాయకచవితి పండుగ రోజైన ఆగస్టు 31న ప్రతి సీపీఎస్ ఉద్యోగి కుటుంబంతో కలిసి ప్లకార్డులు ప్రదర్శిస్తూ ఇంటి వద్దనే నిరసన వ్యక్తం చేయాలని నిర్ణయించినట్టు తెలిపారు. సీపీఎస్‌ను 2004 సెప్టెంబర్ 1 నుంచి అమలు చేసిన నేపథ్యంలో సెప్టెంబర్ 1న చీకిటి రోజుగా పరిగణిస్తూ తమ తమ కార్యాలయాల్లో సీపీఎస్ ఉద్యోగులందరూ.. ఓపీఎస్ ఉద్యో గులను కలుపుకొని వారి కార్యాలయాలకు చెందిన హెచ్‌వోడీలకు సీపీఎస్ రద్దు కోరుతూ వినతి పత్రాలు ఇవ్వాలని నిర్ణయించినట్టు తెలిపారు. రాష్ట్రంలో ఉన్న ఓపీఎస్ ఉద్యోగులు కూడా తమకు సహకరించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. కొన్ని రాష్ట్రాల్లో సీపీఎస్‌ను రాష్ట్ర ప్రభుత్వాలు రద్దు చేసి.. పాత పెన్షన్ స్కీమ్‌ను అమలు చేస్తున్నాయని కృష్ణ కుమార్ గుర్తు చేశారు.

# తెలుగుజాతికి విశ్వవ్యాప్త ఆత్మగౌరవం అందించిన తెలుగుతేజం ఎన్టీఆర్

## ● తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి




ఎన్.టి.ఆర్ శతజయంతి పురస్కారంతో ఎం.మురళీమోహన్‌ను సత్కరిస్తున్న రమణాచారి, రంగారావు, దైవజ్ఞశర్మ తదితరులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 28, ప్రభాతవార్త :** తెలుగువారికి ఆత్మగౌరవాన్ని అందించిన తెలుగుతేజం నందమూరి తారక రామారావు శతజయంతిని అద్భుతంగా జరుపుతూ ఆయన పేరున పలువురు ప్రముఖ కళాకారులకు ఎన్టీఆర్ శతజయంతి పురస్కారాలు అందించడం ఎంతో ముదావహమని నిర్వాహకులను అభినందించిన తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి ఎన్టీఆర్ మనస్సు ఎంతో గొప్పదని, తెలుగుదేశం పేరున పార్టీపెట్టి మాతృభాష తెలుగుకి, యావత్ తెలుగుజాతికి దేశవిదేశాల్లో ప్రాచుర్యంలోకి తీసుకొచ్చిన మహానుభావుడని, దైవాంశసంభూతుడైన ఆయనకు మనం ఎల్లకాలం రుణపడి ఉండాలన్నారు. ప్రజలే దేవుళ్లు, ఈ సమాజమే దేవాలయం అని చెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి గొప్ప ప్రజానాయకుడని కొనియాడారు. చిన్నపిల్లవాడి మనస్తత్వం, మనస్సులో దైవభక్తి, హృదయంలో దేశభక్తి, ప్రజలంటే ప్రేమాభిమానా లున్నాయని, సమైక్య ఆంధ్రప్రదేశ్ రెండురాష్ట్రా లుగా విడిపోయిన తర్వాత ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు నారా చంద్రబాబు నాయుడు, కల్వకుంట్ల చంద్రశేఖరరావులు ముఖ్యమంత్రులు కావడం ఎన్టీఆర్ వల్లేనని స్పష్టం చేస్తూ పురస్కార గ్రహీతలను అభినందించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, కళాదర్బార్ హైదరాబాద్ సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో పొత్తూరు రంగారావు సభాధ్యక్షతన జరిగిన ఎన్.టి.ఆర్. శతజయంతి పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రభుత్వ సలహాదారు డా. కె.వి.రమణాచారి, విశిష్ట అతిథులుగా ప్రముఖ సినీనటుడు, మాజీ పార్లమెంటు సభ్యుడు మాగంటి మురళీమోహన్, సినీనటి రోజారమణి, ప్రముఖ నాట్యగురువు అలేఖ్య పుంజల, శిరోమణి వంశీరామరాజు, డా. ఎ.నరేంద్రకుమార్, డా. కేతవరపు రాజ్యశ్రీ, వి.ఆర్.పద్మజ, తాతాజీ, సరస్వతీ ఉపాసకుడు దైవజ్ఞశర్మ, సినీదర్శకుడు రేలంగి నరసింహారావు, ఆర్.వెంకటేశ్వరరావు, ఎన్.సత్యనారాయణరెడ్డి, గీతసింగ్, జయానాయుడు తదితరులు పాల్గొని ముందుగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను పురస్కరించుకొని చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించారు. అనంతరం ముఖ్యఅతిథి డా. కె.వి.రమణాచారి చేతులమీదుగా పుస్కార గ్రహీతలు ఎం.మురళీమోహన్, రోజారమణి, అలేఖ్య పుంజల, వంశీరామరాజు, ఎ.నరేంద్ర కుమార్, రాజ్యశ్రీ, దంపతులు తాతాజీ, పద్మజ తదితరులను ఘనంగా సత్కరించి ప్రతిష్టాత్మక ఎన్.టి.ఆర్. శతజయంతి పురస్కారం కింద శాలువాతోపాటు కిరీటం, జ్ఞాపిక, ప్రశంసా పత్రాలను ప్రదానం చేశారు. అనంతరం డా. రమణాచారి, మురళీమోహన్ చేతులమీదుగా వినాయక చవితి ప్రత్యేక పుస్తకాన్ని ఆవిష్కరించారు. సభకుముందు వర్ధమాన గాయనీగాయకులచే ఎన్.టి.ఆర్ నటించిన సినిమాల్లోని ఆణిముత్యాల్లాంటి పాటలను అద్భుతం, సుమధురంగా ఆలపించి ఆహుతులను తన్మయుల్ని చేశారు. చివరిగా నటులు మురళీమోహన్, రోజారమణి చేతులమీదుగా ప్రముఖ గాయనీ గాయకులు 10మందిని కూడా ఘనంగా సత్కరించి ఎన్.టి.ఆర్ శతజయంతి పురస్కారాలను ప్రదానం చేశారు. అనంతరం పురస్కార గ్రహీతలు ప్రసంగించారు.

# కరీంనగర్ జైల్లో కెసిఆర్ కోసం సిద్ధం చేసిన గదిని పరిశీలిస్తాం!

## కాంగ్రెస్ సీనియర్ నేత పొన్నం ప్రభాకర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 28:** కరీంనగర్ జైల్లో సిఎం కెసిఆర్ కోసం బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ సిద్ధం చేసిన గదిని సందర్శిస్తామని కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ తెలిపారు.సోమవారం ఉదయం 10-30 గంటలకు కాంగ్రెస్ ప్రతినిధి బృందం కరీంనగర్ జైలుకు వెళ్లి గదిని పరిశీలించనున్నట్లు చెప్పారు. ప్రజలకు వాస్తవాలను వివరించేందుకే ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. గత రెండేళ్లుగా సిఎం కెసిఆర్‌ను జైలుకు పంపుతామని బిజెపి నేతలు మాటలు చెప్పడం తప్ప చేసేందేమీ లేదని విమర్శించారు. హన్మకొండలోని ఆర్ట్స్, సైన్స్ కాలేజీ మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన బండి సంజయ్.... సిఎం కెసిఆర్‌ను వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన కోసం కరీంనగర్,ఆదిలాబాద్,చర్లపల్లి జైళ్లలో గదులు సిద్దంగా ఉన్నాయన్నారు. కేంద్రం ఇచ్చిన నిధులను రాష్ట్రసర్కార్ పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. లిక్కర్‌స్కాం అంశాన్ని పక్కదారి పట్టించేందుకు హైదరాబాద్ అల్లర్లనుతెరపైకి తెచ్చారని తెలిపారు.

# విద్యుత్ సంస్థల్లో మెరిట్‌తోనే పదోన్నతులు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణ విద్యుత్ సంస్థల్లో మెరిట్ ఆధారంగా పదోన్నతి ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. దీంతో ఇంతకాలం విద్యుత్ ఉద్యోగుల పదోన్నతులపై నెలకొన్న వివాదానికి ఫుల్‌స్టాప్ పడినట్లయింది. దీనికి సంబంధించి విద్యుత్ శాఖ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. విద్యుత్ సంస్థల్లోని వివిధ విభాగాల్లో నేరుగా నియామకం చేయబడిన వారికి మెరిట్ కీలకం కానుంది. ఎంపిక సమయంలో రాత పరీక్షలో పొందిన ర్యాంకు మెరిట్ ఆధారంగా వారికి పదోన్నతి ఇవ్వాలని ఈ ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. ఈ పదోన్నతులకు సంబంధించి ఇప్పటికే ఉద్యోగుల మధ్య వివాదం నడుస్తోంది. రోస్టర్ పాయింట్ల ఆధారంగా పదోన్నతి ఇవ్వాలి కొందరు ఉద్యోగులు పట్టుబడుతుండటంతో ఈ వ్యవహారం వివాదాస్పదంగా తయారైంది. ఈ విషయమై తెలంగాణ ట్రాన్స్‌కో అధికారులు గత జూన్ నెల 4వ తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. దీన్ని పరిశీలించిన ప్రభుత్వం సుప్రీంకోర్టు తీర్పు ననుసరించి ఉద్యోగ ఎంపికకు ముందు నిర్వహించే పరీక్షలో వచ్చిన ర్యాంకుకు సంబంధించిన మెరిట్‌ను ప్రాతిపదికగా చేసుకుని ఉద్యోగులకు పదోన్నతి ఇవ్వాలని వివరణ ఇచ్చింది. దీంతో విద్యుత్ ఉద్యోగుల మధ్య పదోన్నతుల వివాదం ఒక కొలిక్కి వచ్చినట్లయింది.

# విత్తన పరీక్షా కేంద్రాలను బలోపేతం చేయాలి

## కేంద్ర వ్యవసాయ కార్యదర్శి మనోజ్ అహూజా

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా ఉన్న అన్ని విత్తన పరీక్షా ప్రయోగశాలలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యదర్శి మనోజ్ అహూజా అభిప్రాయం వ్యక్తం చేశారు. తద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించేందుకు సహాయపడుతుందన్నారు. హైదరాబాద్‌లోని తెలంగా విత్తన పరీక్షా కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశంలో నాణ్యమైన విత్తనాల సరఫరాను పెంపొందించే విధంగా తెలంగాణలో అంతర్జాతీయ స్థాయి విత్తన పరీక్షా కేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచి పరిణామమన్నారు. విత్తన శక్తి, సాధ్యత, ఆరోగ్యత వంటి అధునాతన విత్తన పరీక్ష సేవలను అందిస్తోందని చెప్పారు. డిఎన్ఎ, ప్రోటీన్ ఆధారిత పరమాణు పరీక్షలు, అంకురోత్పత్తి, భౌతిక స్వచ్ఛత, తేమ అంచనా వంటి సాధారణ పరీక్షలతోపాటు, అధునాతన పరికరాలు, అర్హత కలిగిన సాంకేతిక నైపుణ్యం, సమర్థులైన సిబ్బందితో పరీక్షా కేంద్రం బలోపేతం చేయబడిందని పేర్కొన్నారు. దేశీయ, అంతర్జాతీయ ఎగుమతుల కోసం ప్రయోగశాల విత్తన పరీక్ష సేవలను అందిస్తోందని తెలిపారు. అనంతరం ప్రైవేటు విత్తన పరిశ్రమకు సంబంధించిన వాటాదారులతో కేంద్ర వ్యవసాయ మంత్రిత్వ శాఖ కార్యాదర్శి అహూజా సమావేశమయ్యారు. ఈ సమావేశంలో వ్యవసాయ పరిశోధన, విస్తరణ, ప్రభుత్వ, ప్రైవేటు కన్సార్టియం, ప్రయోగ శాలలకు ఇస్టా గుర్తింపు, విత్తన ఆరోగ్యం, విత్తన ఎగుమతులను సులభతరం చేయడానికి డ్రై పోర్టులు తదితర వాటిపై చర్చించారు. ఈ కార్యక్రమాల్లో ఇంటర్నేషనల్ సీడ్ టెస్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ కేశవులు, తెలంగాణ వ్యవసాయ శాఖ కార్యదర్శి రఘునందన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# నమ్మిన సిద్ధాంతం కోసమే పోరాటం



రైతుల అభినందన సభలో మాట్లాడుతున్న వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

## ఖాన్‌చెరువు కొత్త కాలువ నిర్మాణానికి రూ.18.66 కోట్లు మంజూరు

## రైతుల కృతజ్ఞత సభలో మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 28, ప్రభాతవార్త:** తెలంగాణ కోసం యేళ్ల తరబడి చేసిన సుదీర్ఘ పోరాటంలో ఈ ప్రాంత ప్రజల వలసలు, రైతుల గోసలు నేరుగా చూసి చలించిపోయాం. నాటి పోరాటంలో సాగునీరే లక్ష్యంగా కృషిచేసి నమ్మిన సిద్ధాంతం కోసం పోరాటం చేసి రాష్ట్రాన్ని సాధించు కున్నామని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పేర్కొ న్నారు. వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ఖాన్‌చెరువు కొత్తకాలువ నిర్మాణానికి ప్రభుత్వం రూ.18.66 కోట్లు మంజూరు చేసిన నేపథ్యంలో ఆదివారం కిష్టగిరి దగ్గర రైతులు కృత జ్ఞత అభినందన సభను ఏర్పాటు చేశారు.

ఈ కార్యక్రమానికి మంత్రి నిరంజన్‌రెడ్డి హాజరై రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రజల జీవితాల్లో మార్పు కోసమే నిరంతరం పని చేస్తున్నామని గత పాలకులు మోరీ కాలువలు, కమ్యూనిటీ హాళ్లు నిర్మించి ఇదే అభివృద్ధి అంటూ ప్రజలను మభ్య పెట్టారని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో రూ.25 కోట్లతో చెక్ డ్యాంలు నిర్మాణం చేయడం జరిగిందని ప్రతి ఊరికి పట్టుబట్టి సాగు నీరు తెచ్చి సస్యశ్యామలం చేయడం జరిగిందని రాష్ట్రంలో అత్యధికంగా భూగర్భజలాలు పెరిగిన ప్రాంతంగా వనపర్తి చరిత్రలో నిలిచిందని దశాబ్దాల కాలంగా అదృశ్యమైన పిట్టలు, పక్షులు, జీవరాశులు సాగు నీటి రాకతో తిరిగి కనిపిస్తున్నాయని అభివృద్ధి విషయంలో ఎలాంటి వివక్ష లేకుండా పని చేస్తున్నానని అందరు బాగుండాలి..అందులో మనం ఉండాలి అన్నదే తన ఆలోచన అని ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గంలో 216 ఆవాసాలు ఉండగా దాదాపు అన్ని గ్రామాలకు సాగు నీరు ఇవ్వడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. దత్తాయిపల్లి నిండి ఖాన్ చెరువు వరకు కాల్వను తెచ్చేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి తీసుకువెళ్లి ఇరిగేషన్ శాఖలను ఒప్పించడం జరిగిందన్నారు.

ఖాన్ చెరువు కాల్వను తవ్వే విషయంలో రైతులందరు సహకరించాలని వచ్చే యాసంగి నాటికి సవాయిగూడెం, కిష్టగిరి, పెద్దగూడెం, దత్తాయిపల్లి, దవాజిపల్లి, గ్రామాల పరిధిలోని 5 వేల ఎకరాలకు సాగు నీరు అందించడమే లక్ష్యం అని అన్నారు. ఇవి పూర్తి అయితే ఒక అంజనగిరి గ్రామమే సాగు నీరు అందని గ్రామంగా ఉంటుందని ఎత్తిపోతల ఏర్పాటు చేసి వచ్చే వానాకాలం నాటికి అంజనగిరికి సాగు నీరు అందించేందుకు ప్రయత్నిస్తానని ఆయన పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి కేసీఆర్ సహకారంతో 6 చెక్ డ్యాం లను తీసుకువచ్చి కేవలం 45 రోజుల్లోనే నిర్మించారని మంత్రి రైతులకు తెలిపారు. పనిచేసే నాయకులను ప్రజలు గుండెలో దాచుకుంటారని సమయం వచ్చినప్పుడు వారి అభిమా నాన్ని చూపిస్తారని మంత్రి తెలిపారు. నాయకుడు బతికి ఉన్నప్పుడే కాకుండా చనిపో యాక కూడా జీవించేలా అభివృద్ధి చేయాలని ఆయన పేర్కొన్నారు. తిరుమలాయ గుట్ట అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని ఆలయ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామన్నారు.



మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

## బిజెపి అధికారంలోకి రావడం ఖాయం

### పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

**హైదరాబాద్ (వివేకానందనగర్‌కాలనీ), ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాబోయే రోజుల్లో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ ధీమా వ్యక్తం చేశారు. ఆదివారం కూకట్‌పల్లి ఎన్‌కెఎన్‌ఆర్ గార్డెన్‌లో తెలంగాణ బిజెపి అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో కూకట్‌పల్లి బిజెపి అసెంబ్లీ ఇన్‌చార్జ మాధవరం కాంతారావు ఆధ్వర్యంలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు భారతీయ జనతా పార్టీలో పెద్ద ఎత్తున చేరారు. ఈ సందర్భంగా బండి సంజయ్ మాట్లాడుతూ కూకట్‌పల్లి, శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి యువతీ, యువకులు పెద్దఎత్తున చేరడం చాలా సంతోషంగా ఉందన్నారు. సీఎం కెసిఆర్ ఎన్నికల ముందు ఒక మాట ఎన్నికల తరువాత ఒకమాట చెప్తూ నిరుద్యోగులను మోసం చేస్తున్నారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీ గద్దె దించేందుకు యువకులు చాలా కసిగా ఉన్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ అధికారం చేపడుతుందని తెలిపారు. తెలంగాణాలో కుటుంబ పాలనలు ఇక కొనసాగవని టిఆర్ఎస్ నేతల బెదిరింపులకు భయపడేదిలేదని అన్నారు. వచ్చే ఎన్నికల్లో యువతి యువకులు టిఆర్ఎస్‌ను ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూకట్‌పల్లి ఇన్‌చార్జ మాధవరం కాంతారావు, మల్కాజగిరి మేడ్చల్ జిల్లా అధ్యక్షులు హరీష్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సూర్యారావు, సామ రంగారెడ్డి, మురళీధర్‌రావు, వినోద్, వేణుయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎనిమిదేళ్లలో రాష్ట్రానికి పిఎం మోడీ ఇచ్చింది గుండు సున్నా

### ట్విట్టర్‌లో మంత్రి కెటిఆర్



**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** గడిచిన ఎనిమిది సంవత్సరాలలో కేంద్ర ఎన్ని మెడికల్ కళాశాలలను మంజూరు చేసిందో ప్రధానమంత్రి నరేంద్రమోడీ సమాధానం చెప్పాలంటూ మంత్రి కెటిఆర్ ప్రశ్నించారు. గడిచిన 67 సంవత్సరాల కాలంలో ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలు మా త్రమే తెలంగాణాలో ఏర్పాటు అయ్యాయన్నారు. వైద్య విద్యలో ముఖ్య మంత్రి కెసిఆర్ గొప్ప చరిత్ర లిఖించారన్నారు. అధికారంలోకి వచ్చిన ఎని మిది సంవత్సరాలలో 16 మెడికల్ కళాశాలలను మంజూరు చేసినట్లు వెల్ల డించారు. రాష్ట్రంలో ప్రతి జిల్లాకు ఒక ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రకారం ప్రభుత్వం మరో 13 కళాశాలలను ఏర్పాటు చేయనున్నట్లు కెటిఆర్ గుర్తు చేశారు. ఇప్పటికే సంగారెడ్డిలో వైద్య కళాశాల నిర్మాణం దాదాపుగా పూర్తి కావొచ్చిందన్నారు. అదేవిధంగా మహబూబ్‌నగర్‌లో కూడా వైద్య కళాశాల నిర్మాణం కూడా దాదాపు చివరి దశకు చేరిందన్నారు. ఇక వనపర్తి, రామ గుండం, జగిత్యాల వైద్య కళాశాలలు సైతం దాదాపు పూర్తయినట్లు వెల్లడిం చారు. నాగర్‌కర్నూల్ మెడికల్ కళాశాల నిర్మాణం పూర్తయిం దన్నారు. సూర్యాపేట, మహబూబ్‌నగర్, సిద్దిపేట, నల్గొండ వైద్య కళాశాలలు పనిచేయడం ప్రారంభం అయ్యా యని, త్వరలో కొత్తగూడెం వైద్య కళాశాల ప్రారంభోత్సవం చేసుకోబోతున్నట్లు మంత్రి కెటిఆర్ వెల్లడించారు. ఈ మేరకు సున్నా ఫొటోతోపాటు కళాశాలల ఫొటోలను ట్వీట్ చేశారు.

## త్వరలోనే మెడికల్ టూరిజం పాలసీ

### వచ్చే బడ్జెట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెడతాం: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

### ఆయుష్మాన్ భారత్ పేదలకు సంజీవని: హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

**హైదరాబాద్ (చిక్కడపల్లి), ఆగస్టు 28, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం త్వరలోనే మెడికల్ టూరిజం పాలసీని ప్రవేశపెట్టబోతున్నట్లు కేంద్ర పర్యాటక, సాంస్కృతి, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి అన్నారు. ఇదే విషయంలో రాబోయే బడ్జెట్ సమావేశాల్లో ఇందుకు సంబంధించిన బిల్లులను లోకసభలో ప్రవేశపెట్టడం జరుగుతుందని అన్నారు. ఆదివారం ఆర్టీసి క్రాస్‌రోడ్స్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఆసుపత్రిని బండారు దత్తా త్రేయ, కిషన్‌రెడ్డి, మంత్రులు మహమూద్ ఆలీ, హరీశ్‌రావు ప్రారం భించారు. కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పాలసీ ద్వారా కేంద్రం రోగులకు వైద్య సేవలు అందించే ధరల విషయంలో పారదర్శకతలో ఎలాంటి పొరపాటు జరగకుండా విదేశీ రోగులకు ఉత్తమ వైద్య సేవలు అందించే దిశగా చర్యలు శ్రీకారం తీసు కునే అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

ఆరోగ్యం విషయంలో కేంద్ర ప్రభు త్వం అనేక ప్రోత్సా హకాలను అందిస్తోందని అన్నారు. హైదరాబాద్ నగరం అంతర్జాతీయ మెడికల్ హబ్‌గా కేంద్రం సహకారంతో తీర్చదిద్దడం జరిగిందని అన్నారు. ప్రపంచంలో ఇతర దేశాల నుంచి మన దేశానికి వచ్చే వారికి హెల్త్ టూరిజం ఎంతో మేలు చేస్తుందని, ఉత్తమ వైద్యసేవల ద్వారా ఆరోగ్యంగా తమ దేశాలకు తిరిగివెళ్లేలా పాలసీ ఉంటుందని అన్నారు. ఈ విధంగా హెల్త్‌టూరిజంను బలోపేతం చేయడం ద్వారా ప్రపంచ దేశాల సరసన భారత్ కూడా చేరే అవకాశం ఉంటుందని అన్నారు. ఈ టూరిజం హెల్త్‌పాలసీని ఇండియన్ టూరిజం డెలవప్‌మెంట్ కార్పొరేషన్ (ఐటిడిఏ) అనుసంధానం ద్వారా ముందుకు తీసుకెళ్లడం జరుగుతుందని, అన్ని వ్యాధులకు తోడుగా ఎయిడ్స్ వ్యాధిని కూడా ఈ పాలసీలో పొందు పరిచేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని అన్నారు. హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఆరోగ్య సంజీవిని 'ఆయుష్మాన్ భారత్' అని అన్నారు. ఇది ఆ వర్గాలకు ఎంతో మేలు చేస్తోందని, కార్పొరేట్ ఆసుపత్రులో సరైన వైద్య సేవలు అందనివారికి ఈ పథకం ద్వారా వారికి అన్నివిధాలుగా సదుపాయాలను ఆరోగ్యపరంగా ఆయా ఆసుపత్రుల్లో కల్పించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హోం శాఖ మంత్రి మహ మూద్ ఆలీ, రాష్ట్రవైద్య ఆరోగ్య శాఖ మంత్రి టి.హరీశ్‌రావు, శాసనసభ ఉపసభాపతి టి.పద్మా రావుగౌడ్, ముషీరాబాద్, తెలం గాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కె.సురేందర్, అంబర్‌పేట ఎమ్మెల్యేలు ముఠాగోపాల్, కాలేరు వెంకటేశ్, మాజీ ఎమ్మెల్సీ ఎన్.రామచంద్రరావు, గాంధీనగర్ కార్పొ రేటర్ ఎ.పావనీ వినయ్‌కుమార్, శ్రీకర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ అఃల్ దాడి, రమా సరస్వతి, ఉపాధ్యక్షుడు నిఖిల తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు నేడు ఎన్‌ఎంఎంఎస్ పరీక్షపై లైవ్ ప్రోగ్రామ్

### టి-శాట్ సిఇఒ శైలేష్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాల్లో చదివే విద్యా ర్థులకు నేషనల్ మీన్స్ కమ్ మెరిట్ స్కాలర్‌షిప్(ఎన్ఎంఎంఎస్) పరీక్షపై టీ-శాట్ నెట్‌వర్క్ ప్రత్యేక లైవ్ కార్యక్రమాన్ని అందిస్తోందని సీఈవో శైలేష్ రెడ్డి తెలిపారు. నేడు (సోమవారం) ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షపై ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని ప్రసారం చేస్తున్నట్టు శైలేష్ రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌సీఈఆర్‌టీ అందించే ఈ ఉపకార వేతనాలు తెలంగాణలోని ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని సీఈవో తెలిపారు. 2022 విద్యా సంవత్సరానికి నవంబర్‌లో జరిగే పరీక్షకు అర్హత కలిగిన విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ విద్యార్థులను సిద్ధం చేసేందుకు టీ-శాట్ నెట్‌వర్క్ ప్రత్యేక ప్రత్యక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. టీ-శాట్ అధ్వర్యంలో జరిగే స్పెషల్ లైవ్ కార్యక్రమంలో తెలంగాణ విద్యాశాఖ పరిధిలోని ఎస్‌సీఈఆర్‌టీ, సైట్(ఎస్ఐటీఈ) భాగస్వాములు అవుతున్నాయని తెలిపారు. లైవ్ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొని ఎన్ఎంఎంఎస్ పోటీ పరీక్షకు సంబంధించిన పరీక్ష విధానం, మెరిట్ సాధించే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తామని శైలేష్ రెడ్డి తెలిపారు. పోటీ పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతి నెలా రూ. 1000 చొప్పున నాలుగు సంవత్సరాల పాటు రూ. 48,000 ఎస్‌సీఈఆర్‌టీ అందించ నుందని తెలిపారు. టీ-శాట్ అందించే లైవ్ కార్యక్రమాన్ని వీక్షించి ఫోన్ ద్వారా విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అనుమానాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు. గత ఏడాది 2,921 మంది తెలంగాణ ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల విద్యార్థులకు అవకాశం కల్పించినా విద్యార్థులు పూర్తిస్థాయిలో వినియోగించుకోలేకపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. లైవ్ కార్యక్రమాన్ని సోమవారం సాయంత్రం 5 గంటల నుంచి 6 గంటల వరకు నిపుణ ఛానల్‌లో పునఃప్రసారం అవుతుందని చెప్పారు. లైవ్‌లో పాల్గొనేలా విద్యార్థులు, తల్లి దండ్రులు 040-23540726 టోల్‌ఫ్రీ నంబర్ 1800 425 4039 ఫోన్లకు కాల్ చేయాలని టీ-శాట్ సీఈవో శైలేష్ రెడ్డి తెలిపారు. టీ-శాట్ సోషల్ మీడియాలోనూ లైవ్ కార్యక్రమాన్ని వీక్షించవచ్చని ఆయన గుర్తు చేశారు.

## పిల్లి అరుపులకు చికాకుపడిన బాలుడు..

## పక్క గదిలోని యువకుడ్ని తగలబెట్టేశాడు!

### నిందితుడుసహా మరో యువకుడి అరెస్టు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** పిల్లి విషయంలో మొదలైన వివాదం ఏకంగా ఓ యువకుడి ప్రాణాలు తీసింది. పిల్లి అరుపులకు చికాకుపడి పక్కగదిలో ఉండే యువ కుడిపై కిరోసిన్‌పోసి తగలబెట్టేశారు. దాన్ని ఆత్మహత్యగా చిత్రీకరించారు. మొదట అను మానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్న పోలీసుల విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగుచూశాయి. ఈ ఘటన హైదరాబాద్‌లోని బంజారాహిల్స్‌లో జరిగింది. బంజారా హిల్స్ రోడ్ నెంబర్-10లోని మిథిలానగర్‌లో నివసించే వ్యాపారి మీనన్ ఇంట్లో రంగా రెడ్డి జిల్లా పాలమాకులకు చెందిన బాలుడు (17) వంట పనుల్లో సాయంగా, రంగారెడ్డి జిల్లా కొత్తూరు మండలం మల్లాపూర్‌కు చెందిన హరీశ్వర్‌రెడ్డి అలియాస్ చింటు (20) డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. యజమాని ఇంట్లోనే మొదటి అంతస్తులో ఓ గదిలో వీళ్లిద్దరూ ఉంటున్నారు. దాని పక్కనే ఉన్న మరో గదిని అసోంలోని శివసాగర్‌కు చెందిన ఎజాజ్ హుస్సేన్ (20), ట్రాన్‌స్టిల్లింగ్ (20)కి అద్దెకిచ్చారు. వీరద్దరూ బసవ తారకం కేన్సర్ ఆసుపత్రిలో కాపలాదారులుగా పనిచేస్తున్నారు. ఈ నెల 20న రాత్రి ఇద్దరూ ఇంటికి వెళ్తుండగా ట్రాన్‌స్టిల్లింగ్‌కు పిల్లి పిల్ల కనిపించగా దాన్ని గదికి తీసుకెళ్లాడు. అది అరు స్తుండటంతో పక్కగదిలో ఉండే బాలుడు ఏమిటి ఈ గోల అని గొడవకు దిగాడు. 25వ తేదీరాత్రి ఇదే విషయంలో ఎజాజ్, ఆ బాలుడు మళ్లీ గొడవపడ్డారు. అంతటితో ఆగక ఎజాజ్ మీద ఆ బాలుడు కిరోసిన్‌పోసి నిప్పటించాడు. గమనించిన హరీశ్వర్‌రెడ్డి, స్టిల్లింగ్ వెంటనే మంటలు ఆర్పారు. విద్యుదాఘాతం జరిగిందని చెప్పాలని, లేదంటే చంపేస్తానంటూ స్టిల్లింగ్‌ను బెదిరించడంతో భయపడ్డాడు. విద్యు దాఘాతం జరిగిందని ఇంటి యజమానికి చెప్పి కారు తీసుకున్నారు. ముగ్గురు కలిసి క్షతగాత్రుణ్ని కారులో ఉస్మా నియా ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిస్థితి విషమించి గురువారంరాత్రి అతను మృతి చెందా డు. శుక్రవారం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. ముగ్గురిని వేర్వేరుగా విచారింగా అసలు విషయం తెలిసింది. దీంతో బాలుడితోపాటు హరీశ్వర్‌రెడ్డిని అరెస్ట్ చేశారు.

## 'కాళేశ్వరం' సందర్శనకు బిజెపి బృందానికి అనుమతి ఇవ్వండి

### ● ప్రభుత్వ ప్రధానకార్యదర్శి సోమేశ్‌కుమార్‌కు బండి సంజయ్ లేఖ

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించేందుకు బిజెపి బృందానికి అనుమతి ఇవ్వాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేష్‌కుమార్‌ను కోరారు. ఈమేరకు బండి సంజయ్ లేఖ రాసారు. కాళేశ్వరం ప్రాజెక్టు సందర్శనలో బిజెపి పార్టీకి చెందిన ఎంపిలు, ఎమ్మెల్యేలు, మాజీ ప్రజాప్రతినిధులు, ఇరిగేషన్ నిపుణులు మొత్తం 30 మంది ముఖ్యమైన బిజెపి నాయకులు ఉంటారన్నారు.

కాళేశ్వరం ప్రాజెక్టును సెప్టెంబరు మొదటి వారంలో బిజెపి బృందం సందర్శిస్తుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో వరదలలో మునకపై సమాచారం తెలుసుకోవా లనుకుంటామన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంపై మాకున్న అనుమా నాలను నివృత్తి చేసుకోవాల నుకుంటున్నా మన్నారు. భారీ వరదలతో కాళేశ్వరం ఎత్తిపోతల ప్రాజెక్టులో మోటార్లకు ఏర్పడిన నష్టాన్ని పరిశీలించడానికి బిజెపి బృందం పర్యటన లక్ష్యం అన్నారు. 1998 వరదలతో శ్రీశైలం టర్బైన్స్ దెబ్బతిన్నప్పుడు ప్రతిపక్షాలు ప్రాజెక్టును సందర్శిం చాయన్నారు. 2004-2009లో జరిగిన జలయజ్ఞం పనులపై వచ్చిన విమర్శలకు ప్రతిపక్షాలను అప్పటి ప్రభుత్వం ఆహ్వానించి అనుమానాలను నివృత్తి చేసిందన్నారు. ప్రభుత్వంవైపు నుంచి కూడా ఇరిగేషన్ అధికారులను పంపి మా సందేహాలను నివృత్తి చేయాలన్నారు.

## కాంగ్రెస్‌లో అంతా నిశ్శబ్దం

### ఆవేశాలతో ఢిల్లీకి.. సైలెంట్‌గా తిరిగొస్తున్నారు

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** రాష్ట్ర కాంగ్రెస్ నేతలకు ఏమైంది? ఎవరు ఏం మాట్లాడటం లేదు...పార్టీలో ఉన్నామా? అంటే ఉన్నామన్నట్లుగా వ్యవహరిస్తున్నారన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. ఒకవైపు మునుగోడు ఉప ఎన్నిక, పార్టీ బలోపేతం తదితర అంశాలపై ఎవరు కూడా స్పందించడం లేదు. పార్టీలో ఒకరిద్దరు నాయకులు, కీలక నేతలు మినహాయిస్తే ఎవరు కూడా నోరు మెదపడం లేదు. మరోవైపు ఎప్పుడు హల్‌చల్ చేసే జగ్గారెడ్డి ఏమయ్యారు? ఎందుకు మాట్లాడటం లేదన్న ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. గతంలో ఏ కార్యక్రమం నిర్వహించినా జగ్గారెడ్డి కనిపించే వారు. కానీ గత కొంత కాలంగా జగ్గారెడ్డి కనిపించడం లేదు. అసలు గాంధీభవన్ మెట్లు సైతం ఎక్కడ లేదు. మరోవైపు నియోజకవర్గంలో కూడా రోజూ పర్యటనలు చేస్తూ కనిపించే వారు. కానీ ఇప్పుడు చాలా తక్కువగా కనిపిస్తున్నారు. అసలు జగ్గారెడ్డికి ఏమైంది? ఎందుకు గప్‌చుప్‌గా ఉన్నారు? అన్న అనుమానాలు ప్రజలు, పార్టీ వర్గాల్లో రేకెత్తుతున్నాయి.

మరోవైపు సీనియర్‌లు పరిస్థితి దారుణంగా మారింది. రాష్ట్రంలో ఆగ్రహం వ్యక్తం చేయడంతో పాటు ఆవేశంతో ఢిల్లీకి వెళ్తున్నారు. అక్కడి వెళ్లి వచ్చిన నేతలు సైలెంట్‌గా ఉంటున్నారు. ఎలాంటి వ్యాఖ్యలు చేయడం లేదు. అసలు ఢిల్లీలో ఏం జరుగుతుందిని పార్టీలో నేతల గుసగుసలు వినిపిస్తున్నాయి. ఢిల్లీకి వచ్చే నేతలపై అగ్రనాయకత్వం ప్రశ్నల వర్షం కురిపించడంతో పాటు వారు వేసే ప్రశ్నలకు, తిరిగి అవే ప్రశ్నలు వేస్తుండడంతో ఏ మాట్లాడో తెలియక వచ్చేస్తున్నారు. ఆవేశంతో వెళ్లిన నేతలు రాష్ట్రానికి వచ్చి సైలెంట్ అయిపోతున్నారు.

## ప్రశాంతంగా ముగిసిన జెఇఇ అడ్వాన్స్‌డ్

### 3న ప్రాథమిక కీ విడుదల

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** దేశంలోని ఐఐటీల్లో ఇంజనీరింగ్ సీట్ల కోసం నిర్వహించే జాయింట్ ఎంట్రన్స్ ఎగ్జామ్(జేఇఇ) అడ్వాన్స్‌డ్-2022 పరీక్ష ఆదివారం దేశవ్యాప్తంగా నిర్వహించారు. జేఇఇ అడ్వాన్స్‌డ్-2022 పరీక్షలో గణితం కఠినంగానూ.. ఫిజిక్స్, కెమిస్ట్రీ సాధారణంగా ఉన్నట్టు పరీక్షకు హాజరైన విద్యార్థులు, జేఇఇ నిపుణులు తెలిపారు. జేఇఇ అడ్వాన్స్‌డ్ పరీక్షను ఐఐటీ బాంబే నిర్వహించిన సంగతి తెలిసిందే. పరీక్షకు సంబంధించి ప్రాథమిక కీని సెప్టెంబర్ 3న విడుదల చేయను న్నారు. సెప్టెంబర్ 4 వరకు అభ్యంతరాలను స్వీకరిస్తారు. సెప్టెంబర్ 11న ఫైనల్ కీతోపాటు ఫలితాలను విడుదల చేయనున్నారు. ఐఐటీల్లో సీట్ల కేటాయింపు కోసం నిర్వహించే జాయింట్ సీట్ అలకేషన్(జోసా) ప్రాసెస్‌ను సెప్టెంబర్ 12 నుంచి ప్రారంభించనున్నారు.

## లిక్కర్ స్కాం, ఫీనిక్స్ దాడుల నుంచి దృష్టి మరల్చేందుకు కుట్ర

### పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్‌రెడ్డి



**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మునుగోడు ఉప ఎన్నికలలో బిజెపిని గెలిపి చేందుకు నగరంలో జరుగుతున్న అల్లర్లు కారణం అని పిసిసి ప్రధాన కార్యదర్శి వినోద్ రెడ్డి ధ్వజమెత్తారు. ఆదివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గత వారం రోజులుగా హైదరాబాద్‌లో జరుగుతున్న పరిణామాలను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేంకిస్తుందన్నారు. బిజెపిని గెలిపించేందుకు ఎందుకు ఇంత తాపత్రయ పడుతున్నారో అర్థం కావడం లేదన్నారు. మంత్రి కెటిఆర్ మునావర్ షోకు శాంతిభద్రతలకు విఘాతం జరుగుతుందన్నప్పుడు అవకాశం ఇవ్వడం దురదృష్టకరం అన్నారు. మేము మునావర్ షోకు వ్యతిరేకం కాదన్నారు. లిక్కర్ స్కాం, ఫినిక్స్ దాడుల నుంచి దృష్టి మరల్చేందుకు కుట్ర జరుగుతుందన్నారు. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ ఎకనామిక్స్ ప్రొజెక్షన్ ప్రకారం జిడిపి వేగంగా పెరుగుతున్న దాంట్లో రెండవ స్థానంలో హైదరాబాద్ ఉందన్నారు. ప్రజల దృష్టి మరల్చి బిజెపిని గెలిపించేందుకు కుట్ర అన్నారు. రాజాసింగ్ ముందే అడ్డుకుంటానని ప్రకటించనందున ముందే చర్యలు తీసుకోవాల్సి ఉందన్నారు. కానీ అలా తీసుకో లేదన్నారు. రాజకీయ ఒత్తిడికి తలొగ్గకుండా నగరంలో ప్రశాంత వాతావరణం కల్పించేం దుకు చర్యలు తీసుకోవాలని సిపి డిజిపిలను కోరుతున్నానన్నారు.



చిరుత దాడిలో చనిపోయిన లేగదూడ

## లేగదూడపై చిరుత దాడి

### భయం గుప్పిట్లో చంద్రాయిన్‌పల్లి, కలకొండ ప్రజలు

**మాడ్గుల, ఆగస్టు 28, ప్రభాతవార్త:** మాడ్గుల మండలంలో చిరుత మారోమారు కలకలం సృష్టించింది. శనివారంరాత్రి మండలంలో చంద్రాయిన్‌పల్లి గ్రామానికి చెందిన దానాల నర్సిరెడ్డి పశువుల దొడ్డిలో ఉన్న లేగదూడపై దాడిచేసి చంపిన సంఘటణ చోటు చేసుకుంది. దీంతో స్థానికులు తీవ్రభయాందోళన చెందుతున్నారు. గతంలోనూ మండలంలో పలుమారు చిరుత మేకలపై, లేగదూడలపై దాడులు చేసిన సంఘటనలు ఉన్నాయి. మండలంలోని నాగిళ్ల, అప్పారెడ్డిపల్లి, దొడ్లపహాడ్, మాడ్గుల గ్రామాలలో గతంలో మూగ జీవలపై చిరుత దాడి చేసింది. శనివారంరాత్రి దాడి చేసింది చిరుత అనావాలు కాకుండ హైనా అయివుంటుందని అడవిశాఖ అధికారి రాఘవేంద్ర అన్నారు. ఆదివారం అడవిశాఖ అధికారులు చంద్రాయిన్‌పల్లిలో సంఘటన స్థలాన్ని, చిరుతనా, హైనా అని అడుగులు పరిశీలించారు.

## విద్యుత్ ఉద్యమ అమరవీరులకు ఘననివాళులు

### సంస్కరణలకు వ్యతిరేకంగా ఉద్యమిస్తాం: వామపక్షాలు

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 28, ప్రభాతవార్త :** బషీర్‌బాగ్‌లోని విద్యుత్ ఉద్యమ అమర వీరుల 22వ సంస్మరణ దినోత్సవ కార్యక్రమం ఆదివారం నాడు ఘనంగా జరిగింది. అమర వీరుల స్మారక స్థూపం వద్ద వామపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పొలిట్ బ్యూరో సభ్యుడు బి.వి. రాఘవులు, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు సయ్యద్ అజీజ్‌పాషా, సిపిఐ (ఎం-ఎల్) న్యూ డెమొక్రసీ నాయకుడు చలపతిరావు, ఎస్‌యుసిఐ నాయకుడు సి.హెచ్.మురహరి, ఎంసిపిఐ నాయకుడు సుధాకర్, కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు మండడి అంజన్‌కుమార్‌యాద వ్, నాయకులు కుమార్‌రావు, సి.బాబు తదిరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బి.వి.రాఘ వులు, సయ్యద్ అజీజ్‌పాషా మాట్లాడుతూ నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కర ణలకు వ్యతిరేకంగా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమం నిర్వహించామని ముగ్గురు కార్యకర్తలు అమరులైనారని ఆందోళన వ్యక్తం చేశారు. వారి త్యాగాలు వృథా పోవని, వారి స్ఫూర్తితో ఏలాంటి పోరాటాలకైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పార్లమెంట్‌లో విద్యుత్ బిల్లును అమోదించిందని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ బిల్లులను ఆనేక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయని, ఈ బిల్లులతో రైతులకు తీరని నష్టం జరుగు తుందన్నారు. అమర వీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమిస్తామని హెచ్చరిం చారు. దేశ సంపదను అదాని, అంబానిలకు దోచిపెడుతున్న ప్రధాని నరేంద్రమోదీ సంపదను సృష్టిస్తున్న పేదలకు మాత్రం ఉచితాలు ఇవ్వరాదని అడ్డుపడుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో వామపక్ష పార్టీల నేతలు వి.సంధ్య, టి.సాగర్, అన్వేష్, డి.జె. నర్సింగ్‌రావు, పిఎస్ఎన్ మూర్తి, అనురాధ, ఎస్ఎల్ పద్మ, ఎం.శ్రీనివాస్, బాలమల్లేష్, ఇ.టి.నర్సింహ, పశ్యపద్మ, ఆర్.మల్లేష్, చంద్రమౌళిగౌడ్, జంగయ్య, కృపా రంనాయక్, శ్రీరాంనాయక్, సుకన్య, పురుషోత్తం, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



విద్యుత్ అమరవీరులకు నివాళులు అర్పిస్తున్న మండడి అంజన్‌కుమార్‌యాదవ్

## విద్యార్థులకు వసతులు.. ఖైదీలకు ఇచ్చేవాటికన్నా హీనం

### బిజెపి నాయకురాలు విజయశాంతి

**హైదరాబాద్, ఆగస్టు 28, ప్రభాతవార్త:** సాంఘీక సంక్షేమ గురుకుల హాస్టల్స్‌ని సిఎం కెసిఆర్ పట్టించుకోవడం లేదని బిజెపి నేత విజయశాంతి ఆరోపించారు. విద్యార్థులకున్న వసతులు ఖైదీలకు ఇచ్చే వసతుల కంటే హీనంగా ఉన్నాయన్నారు. ప్రతి గురుకులంలోనూ నిర్లక్ష్యమే తాండవం చేస్తుందని సిఎం కెసిఆర్‌పై ద్వజమెత్తారు. తాజాగా నారాయణఖేడ్, జూకల్ శివారులోని సాంఘీక సంక్షేమ స్కూల్‌లో ఫుడ్ పాయిజన్ కావడంతో 11 మంది విద్యార్థులు అస్వస్తతకు గురయ్యారని, ఈ విషయాన్ని టిఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. అస్వస్థతకు గురైన విద్యార్థులను ఎవరికి తెలియకుండా చికిత్స అందించారన్నారు. మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని తల్లిదండ్రులకు తన బాధను చెప్పుకుంటూ పిల్లలు వాపోతున్నారన్నారు. ఇంత జరుగుతున్న అధికారులు మాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదన్నారు. తెలంగాణ వ్యాప్తంగా ఎక్కడో ఒకచోట ఇలాంటి ఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు. అయినా సిఎం కెసిఆర్ కెసిఆర్ సారు? మీ మనవడు కూడా కప్పల భోజనమే తింటున్నాడా? అంటూ ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రతి గురుకులానికి సరైన వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. బంగారం లాంటి విద్యార్థుల భవిష్యత్తులో ఆడుకుంటున్న కెసిఆర్ సర్కారుకు తెలంగాణ విద్యార్థి లోకం తగిన బుద్ధి చెప్పడం ఖాయం అన్నారు.




# అదరగొట్టిన భారత్

## ఉత్కంఠ పోరులో పాక్‌పై టీమిండియా విజయం

### ప్లేయర్ ఆఫ్ దిమ్యాచ్ హార్ధిక్ పాండ్యా.. ఐదు వికెట్ల తేడాతో ఇండియా విక్టరీ

### చివరి ఓవర్‌లో జట్టులో చెలరేగిన హార్ధిక్ పాండ్యా

**దుబాయి:** ఆసియా కప్ 2022లో హోరాహోరీగా జరిగిన మ్యాచ్‌లో పాకిస్థాన్‌పై భారత్ జట్టు ఐదు వికెట్ల తేడాతో ఘనవిజయం సాధించింది. భారత బౌలర్ల దెబ్బకు మొదట బ్యాటింగ్‌చేసిన పాకిస్థాన్ టీమ్ 19.5 ఓవర్లలో 147 పరుగులకే ఆలౌట్ అయింది. రెండుదేశాల క్రికెట్ అభిమానులేకాకుండాప్రపంచ వ్యాప్తంగా కూడా క్రికెట్‌ఫాన్స్ ఈమ్యాచ్‌పై ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసారు. మాజీక్రికెటర్లు, సీనియర్లు భారత్‌కే ఛాన్స్ అంటూ పలువురు విశ్లేషణలు కూడా చేసారు. అందరూ అనుకున్నట్లుగానే ఈ హోరాహోరీ మ్యాచ్‌లో భారత్ పాకిస్థాన్‌పై విజయం సాధించింది.భారత్ జట్టులో చివరి మూడు బంతుల్లో ఆరుపరుగులు అవసరమైన దశలో కళ్లుచెదిరే సిక్స్ బాది హార్ధిక్ పాండ్యా జట్టును గెలిపించాడు. మరో రెండుబంతులు మిగిలి ఉండగానే లక్ష్యాన్ని టీమిండియా ఛేదించింది. 2021 టి20 ప్రపంచకప్‌లోభారత్ జట్టుఙని పది వికెట్ల తేడాతో పాక్ ఓడించగా తాజా గెలుపుతో దాయాది లెక్కని టీమిండియా సరిచేసింది. పాక్‌జట్టులో ఓపెనర్ మహ్మద్ రిజ్వాన్ 43 పరుగులుచేసి ఆతడు ఒక్కటే చెప్పుకోదగిన మార్కును సాధించాడు. భారత బౌలర్లలో భువనేశ్వర్‌కుమార్ నాలుగు వికెట్లు తీసాడు. హార్ధిక్ పాండ్య మూడు, అర్షదీప్‌సింగ్‌రెండు, ఆవేశ్‌ఖాన్ ఒక వికెట్ తీసారు. తొలుత టాస్ గెలిచిన భారత కెప్టెన్ రోహిత్ శర్మ మరో ఆలోచనలేకుండా ఫీల్డింగ్ ఎంచుకున్నాడు. దాంతో మహ్మద్ రిజ్వాన్ తోకలిసి పాకిస్థాన్ ఇన్నింగ్స్‌ను ప్రారంభించిన కెప్టెన్ బాబర్ ఆజమ్ పదిపరుగులుచేసాడు. ఇన్నింగ్స్ మూడో ఓవర్‌లోనే ఔట్ అయ్యాడు. టి20 ప్రపంచకప్ తర్వాత భారత పాకిస్థాన్ జట్లు తలపడిన తొలిమ్యాచ్ ఇదే కావడంతో ఉత్కంఠభరితంగా సాగింది. బ్యాటింగ్ చేపట్టినభారత్ 148 పరుగుల ఛేదనకు దిగింది. 16 ఓవర్లు ముగిసేసరికే 4 వికెట్ల నష్టానికి 107 పరుగులుచేసింది. జడేజా 21, పాండ్యాలే జట్టును విజయంవైపు నడిపించారు. పాండ్యా 11 పరుగులతోను కొనసాగారు. కెరీర్‌లో వందో టి20 మ్యాచ్ ఆడుతున్న విరాట్‌కోహ్లీ మరోసారి నిరాశపరిచాడు. సెంచరీ చేస్తాడని అందరూ ఎంతో ఆశగాచూస్తే 34 బంతుల్లో 35పరుగులుచేసి మహ్మద్‌నవాజ్ బౌలింగ్‌లో ఇఫ్తికర్ అహ్మద్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఇక టీమ్ కెప్టెన్ రోహిత్‌శర్మ 12పరుగులకే ఔట్ అయ్యాడు. రోహిత్‌కూడా నవాజ్‌బౌలింగ్‌లోనే ఇఫ్తికర్ అహ్మద్‌కు క్యాచ్ ఇచ్చి క్రీజును వీడాడు. మ్యాచ్‌ప్రారంభంలోనే టీమిండియాకు షాక్ తగిలింది. నసీమ్‌షా బౌలింగ్‌లో కెఎల్‌రాహుల్ క్లీన్ బౌల్డ్ అయ్యాడు. దీనితో గోల్డెన్ డక్‌గా వెనుదిరగాల్సివచ్చింది. బ్యాటింగ్ కష్టంగా ఉన్న పిచ్‌పై కోహ్లీ 35 పరుగులతో పర్వాలేదనిపించినా జడేజా 35 పరుగులతో ఆకట్టుకున్నాడు. సూర్యకుమార్ యాదవ్ 18 పరుగులుమాత్రమేచేసి అంతగా ఆకట్టుకోలేదు. ఇలాంటి క్లిష్టసమయంలోనే హార్ధిక్ పాండ్యా 33 పరుగులతో





నిలిచి చివరి మూడు బంతుల్లోనే ఒక బంతికి సిక్సర్‌బాది జట్టును అవలీలగా గెలిపించాడు. సూర్య ఔట్ అయిన తర్వాత వచ్చిన ఆతడు జడేజాతో కలిసి మంచి భాగస్వామ్యం ఇచ్చాడు. చివరిలో జడేజా ఔట్ అయినా దినేశ్‌కార్తిక్ ఒకే ఒక్కపరుగుచేసి సింగిల్‌తీసి నాటౌట్‌గా నిలిచాడు. హార్ధిక్ సిక్సర్‌తో భారత్‌కు విజయం నమోదు చేసాడుపాక్ బౌలర్లలో మహ్మద్ నవాజ్ మూడు వికెట్లు తీయగా నసీమ్‌షా రెండు వికెట్లు తనఖాతాలో వేసుకున్నాడు. ప్రత్యేకించి చివరి ఓవర్‌లో భారత్ విజయానికి ఏడు పరుగులు అవసరం అయ్యాయి. స్పిన్నర్ నవాజ్ బౌలింగ్‌లో తొలి బంతికే జడేజా ఔట్ కాగా హార్ధిక్ పాండ్యా ఏకైక సిక్సర్‌తో మ్యాచ్‌ను ముగించేసాడు. భారత్ ఆసియాకప్‌లో తన తర్వాత మ్యాచ్‌ను ఈనెల 31న హాంకాంగ్ జట్టుతో ఆడాల్సి ఉంది.



## ఒలింపిక్ సంఘం అధ్యక్షుడిగా సమారివాలా

**న్యూఢిల్లీ:** భారత ఒలింపిక్ సంఘం తాత్కాలిక అధ్యక్షుడుగా అథ్లెటిక్స్ సమాఖ్య అధ్యక్షుడు మాజి ఒలింపియన్ ఆదిల్ సమారివాలా ఎన్నికయ్యారు. వ్యక్తిగత కారణాలచేత మాజీ అధ్యక్షుడు నరీందర్‌బాత్రా రాజీనామా చేయడంతో ఆస్థానాన్ని సమారివాలాభర్తీ చేయనున్నారు. ఎన్నికలు జరిగేవరకూ సమారివాలా ఈ పదవిలో కొనసాగుతారు. కార్యనిర్వాహక మండలిలో మెజార్టీ సభ్యులు సమారివాలా అభ్యర్థిత్వానికి మద్దతు తెలపడంతో ఈ నియామకం జరిగిందని ఐఒఎ తెలిపింది. భారత ఒలింపిక్‌సంఘం చరిత్రలో ఓ ఒలింపియన్ అధ్యక్షుడుగా బాధ్యతలు చేపట్టడం ఇదే తొలిసారి. ఆదిల్ సమారివాలా 1980 మాస్కో ఒలింపిక్స్‌లో భారత్ తరపున అథ్లెటిక్స్‌లో 100 మీటర్ల రన్నింగ్‌లో పాల్గొన్న రికార్డు ఉంది.

## మమ్మల్నికూడా రహస్యాలు దాచుకోనీయండి భాయ్!


### పాక్ జర్నలిస్టుకు రోహిత్ సుతిమెత్తని కౌంటర్



**దుబాయి:** క్రికెట్ టోర్నీల్లో మ్యాచ్‌లు ప్రారంభం కావడానికి ముందు నిర్వహించే మీడియా సమావేశంలో క్రికెటర్లు ఒత్తిడితోపాటు మీడియా ప్రతినిధులు వేసే ప్రశ్నలకు సైతం ఓర్పుతో జవాబులివ్వాల్సి ఉంటుంది. కొందరు సీరియస్‌గా ఉంటే మరికొందరు నవ్వుతూ కూల్‌గా కౌంటర్లు ఇస్తుంటారు. భారత సారథి రోహిత్ శర్మ ఈ కోవకే చెందుతాడు. మీడియాపై పంచ్‌లు వేస్తూ నవ్వులు కూడా పూయిస్తాడు. మ్యాచ్‌సందర్భంగా పాకిస్థాన్ జర్నలిస్టునుంచి భారత ఓపెనింగ్‌పై ప్రశ్న ఎదురయింది. గత కొన్ని సిరీస్‌లనుంచి భారత్ కొత్త కాంబినేషన్లను ప్రవేశపెడుతోందని, కొన్నిసార్లు పంత్ వస్తే, మరికొన్ని సార్లు సూర్యకుమార్ యాదవ్ వస్తున్నాడు. కెఎల్‌రాహుల్ లేకపోవడంతోనే ఇలాచేస్తున్నారా ఇపుడు వచ్చేసాడుగా ఆతడిస్థానంలోనే వస్తాడా లేదా రేపు మీతోపాటు కొత్త ఓపెనింగ్ భాగస్వామిని చూపిస్తారా అని ప్రశ్నించాడు. సహజంగానే మ్యాచ్ వ్యూహం వెల్లడించేందుకు ఇష్టంలేని రోహిత్ సరదాగా ఆప్రశ్నను దాటేసాడు. టాస్ వేశాక మీరేచూడండి ఎవరు వస్తారో. మమ్మల్ని కూడా కొన్ని రహస్యాలు దాచుకోనీయండి భాయ్. మేం కొత్తవి ప్రయత్నించాలనినిర్ణయించుకున్నాం. వాటిల్లో కొన్ని పనిచేస్తే మరికొన్ని ఫలితాలివ్వవు. అవకాశం వచ్చినపుడల్లా కొత్తవి ప్రయత్నిస్తాం అని రోహిత్ నవ్వుతూ సమాధానం దాటవేసి పాక్ జర్నలిస్టుకు సరైన కౌంటర్ ఇచ్చాడు. ఈమ్యాచ్‌లో పదిపరుగులుచేస్తే అంతర్జాతీయ టి20ల్లో అత్యధికపరుగులుచేసిన బ్యాటర్‌గా రోహిత్‌శర్మ అవతరిస్తాడు. ప్రస్తుతం 3487 పరుగులతో రెండోస్థానంలో ఉన్నాడు. న్యూజిలాండ్ బ్యాటర్ మార్టిన్ గప్టిల్ 3497పరుగులతో నంబర్‌వన్ ప్లేస్‌లో ఉన్నాడు.

## భారత్‌పాక్ మ్యాచ్‌చూస్తే రూ.5వేలు జరిమానా!

**న్యూఢిల్లీ:** భారత్ పాక్ మ్యాచ్‌లంటే ఎంతో దేశభక్తి ఉప్పొంగే మ్యాచ్‌లుగానే అభిమానులుచూస్తుంటారు. అందులోనూ ఈ రెండుదేశాలమధ్య జరిగే మ్యాచ్‌కు టికెట్లు కూడా హాట్‌కేకుల్లో అమ్ముడుపోతాయి. అలాంటి మ్యాచ్‌చూసినా, సోషల్‌మీడియాలో పోస్టులు పెట్టినా ఐదువేల రూపాయలు జరిమానా అని ప్రకటించింది జమ్ముకాశ్మీర్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ. ఎన్నైటీ విద్యార్థులకు సంస్థ డీన్ అనూహ్యంగా షాక్ ఇచ్చాడు. గత ఏడాది ఇదే మ్యాచ్‌ను వీక్షించిన విద్యార్థులు రెండుగ్రూపులుగా విడిపోయి కొట్టుకోవడం, ఆపై ఉద్రిక్తతలు చెలరేగడంతో ఈసారి అలాంటి వాటికి తావులేకుండా డీన్ ముందస్తు జాగ్రత్తలుప్రకటించారు. భారత్ పాక్ మ్యాచ్‌ని ఎనఐటిలో ఎవ్వరూ చూడకూడదని ఆదేశాలు జారీచేసాడు. హాస్టల్‌లో గుంపులుగాచేరి మ్యాచ్ అసలే చూడవద్దని సోషల్‌మీడియాలో పోస్టులు కూడా ఎవ్వరూ పెట్టకూడదని ఆదేశించారు. ఒకవేళెవరైనా విద్యార్థులు నిబంధనలు అతిక్రమిస్తే వారిని హాస్టల్‌నుంచి పంపించివేయడమేకాకుండా రూ.5 వేలు జరిమానా విధిస్తామని ప్రకటించాడు. దీనితో ఇపుడు శ్రీనగర్ ఎన్నైటి విద్యార్థులకు భారత్ పాక్ మ్యాచ్‌చూసే అవకాశం లేకుండాపోయింది. 2016లో ఈ రెండుదేశాలమధ్య జరిగినమ్యాచ్‌సందర్భంగా కళాశాలలో విద్యార్థులు రెండుగ్రూపులుగా ఏర్పడి కొట్టుకున్నారు. మళ్లీ ఆసంఘటనలు పునరావృతంకాకుండా ఎన్నైటీ డీన్ ఈచర్యలు తీసుకున్నట్లుప్రకటించారు.



## బంగ్లా టైగర్స్‌మెంటార్‌గా శ్రీశాంత్ కొత్త ఇన్నింగ్స్

**ముంబయి:** టీమిండియా మాజీ బౌలర్, వివాదాస్పద క్రికెటర్ శాంతకుమారన్ శ్రీశాంత్ కొత్త ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నాడు. ఈ ఏడాదిచివరిలోప్రారంభం అయ్యే అబుదాబి టి10 లీగ్‌నుంచి మెంటార్‌గా కెరీర్‌ప్రారంబిస్తున్నాడు. బంగ్లా స్టార్ ఆల్‌రౌండర్ షకీబ్ అల్‌హసన్ సారథ్యం వహించే బంగ్లా టైగర్స్‌కు శ్రీశాంత్ తన సేవలందిస్తున్నాడు.జట్టుకు హెడ్‌కోచ్‌గా బంగ్లా మాజీ ఆల్‌రౌండర్ ఆఫ్తాబ్ అహ్మద్ వ్యవహరిస్తుండగా అదేదేశానికి చెందిననజ్ముల్ అబెదిన్ ఫహీమ్ అసిస్టెంట్‌కోచ్‌గా పనిచేస్తున్నాడు. ఈ ఇద్దరితోకలిసి శ్రీశాంత్‌కోచింగ్ టీమ్‌లో ఉంటాడని బంగ్లా టైగర్స్ యాజమాన్యం వెల్లడించింది. అబుదాబి ఐదోసీజన్‌కోసం బంగ్లా టైగర్స్ కీలకమార్పులుచేసింది. ఐకాన్ ప్లేయర్ కోటాలో షకీబ్‌ను కెప్టెన్‌గా ఎంచుకోడంతోపాటు విధ్వంసకర ఆటగాళ్లు వెస్టిండీస్ ఎవిస్ లూయిస్, న్యూజిలాండ్‌నుంచి కొలిన్ మన్రో, పాకిస్థాన్ నుంచి స్టార్‌పేసర్ మహ్మద్ అమీర్, శ్రీలంక యువక్రికెటర్ మతీశ పతిరణను చేర్చుకున్నారు. సఫారీ స్టార్ ఆటగాడు డుప్లెసిస్ సారథ్యంలో గత సీజన్‌లో బరిలోనిలిచిన బంగ్లా టైగర్స్ మూడోస్థానంలో నిలిచింది. గత మార్చిలో అన్ని ఫార్మాట్లకు రిటైర్మెంట్‌ప్రకటించిన శ్రీశాంత్‌తొలిసారి కోచింగ్ విభాగంలో చేరాడు. టీమిండియా క్రికెటర్‌గా, సినామాల్లోను హీరోగా నటించిన కేరళ స్పీడ్‌స్టర్ కొత్త అవతారంతో ఫాన్స్‌ముందుకు వస్తున్నాడు. స్పాట్ ఫిక్సింగ్‌కేసులో దోషిగా తేలి కెరీర్‌కు అర్ధాంతరంగా ముగింపుపలకాల్సి వచ్చింది. 2022 ఐపిఎల్ వేలంలో కనీసధ 50 లక్షలకు తన పేరును నమోదుచేసుకున్న శ్రీశాంత్‌ను ఎవ్వరూ కొనుగోలుచేయలేదు.

# దేశంలో 10వేల కొత్త పోస్టాఫీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ప్రస్తుతం పోస్టల్ శాఖ తన కస్టమర్లకు మెరుగైన సేవలు అందిస్తోంది. గతంలో లెటర్లకే పరిమితమైన పోస్టాఫీసులు,



ఇప్పుడు ప్రభుత్వ పథకాలతో పాటు ఇతర స్కీమ్‌లు కూడా అందిస్తున్నాయి. బ్యాంకుల వల్ల పలు సదుపాయాలను అందుబాటులోకి తీసుకు వస్తున్నాయి. ఇక ఇండియన్ పోస్టల్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ యేడాది మరో 10వేల పోస్టాఫీసులను ఏర్పాటు చేసేందుకు ఇండియా పోస్ట్ ఆమోదం తెలిపింది. ఇదికాకుండా, ప్రభుత్వ సేవలను ప్రజల ఇంటి వద్దకు తీసుకెళ్ల డానికి ప్రాజెక్టులు, సాంకేతికతలపై కూడా కృషి చేస్తోంది. సిఐఐ సదస్సులో తపాలా శాఖ కార్యదర్శి అమన్ శర్మ మాట్లాడుతూ, ఈ శాఖకు ప్రభుత్వం రూ.5,200 కోట్లు కేటాయించిందని తెలిపారు. సాంకేతికతను ఉపయోగించి పోస్టాఫీసులను ఆధునీకరించేందుకు ఈ మొత్తాన్ని వినియోగించనున్నారు. సాంకేతికత ఉపయోగించి ఇటీవల గుజరాత్‌లో డ్రోన్ల ద్వారా డెలివరీ పూర్తిచేశామని శర్మ తెలిపారు. 2012లో ప్రారంభించిన ఐటి ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లాలని ప్రభుత్వం కోరిందని తెలిపారు. తపాలా, వివిధ ప్రభుత్వ సేవలను త్వరలో ప్రజల ఇంటింటికీ అందేలా చర్యలు చేపడుతున్నామన్నారు. ప్రజలు పోస్టాఫీసుల వద్దకు రావాల్సిన అవసరం లేదన్నారు. అలాకాకుండా సాంకేతికత సహాయంతో, వారి డోర్‌స్టెప్ సేవలను కూడా అందించనున్నట్లు తెలిపారు. ఇండియా పోస్ట్ తన పరిధిని విస్తరించడానికి, మరిన్ని పోస్టాఫీసులను ఓపెన్ చేసేందుకు ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని, దేశవ్యాప్తంగా 10వేల పోస్టాఫీసులను ప్రారంభించేందుకు ఇండియా పోస్ట్ ఆమోదం పొందిందని ఆయన తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తం 10వేల కొత్త పోస్టాఫీసులను ప్రారంభించాలని యోచిస్తున్నారు. దీని తర్వాత మొత్తం పోస్టాఫీసుల సంఖ్య దాదాపు 1.7 లక్షలకు పెరగనుంది. ఇండియా పోస్ట్ మెయిల్ డెలివరీ, చిన్న పొదుపు పథకాల కింద డిపాజిట్లు, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్, రూరల్ పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ కింద జీవిత బీమా రక్షణను అందించడం, బిల్లుల సేకరణ, ఫారమ్‌ల విక్రయం మొదలైన రిటైల్ సేవలను అందిస్తుంది.

## స్టూడెంట్ క్రెడిట్ కార్డుల ఇష్యూ షురూ

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ప్రస్తుత కాలంలో ప్రతి ఒక్కరూ క్రెడిట్ కార్డులు వినియోగించడానికి మొగ్గుచూపుతున్నారు. క్రెడిట్ కార్డులతో అనేక ప్రయోజనాలను అందుకుంటున్న కారణంగా ప్రతి ఒక్కరూ వీటిని వినియోగించేందుకు ఆసక్తి చూపుతున్నారు. కానీ బ్యాంకులు మాత్రం ఆదాయం ఉన్నవారికి మాత్రమే క్రెడిట్ కార్డులను ఇస్తున్నాయి. వాటిలో కొన్ని బ్యాంకులు మాత్రం విద్యార్థులకు ప్రత్యేక క్రెడిట్ కార్డులు అందిస్తున్నాయి. విద్యార్థులు తమకు ఉండే ఆర్థిక అవసరాలను తీర్చేందుకు, వారికి అనుగుణంగా బ్యాంకులు ఈ క్రెడిట్ కార్డులను రూపొందించి, కాలేజీ విద్యార్థులకు ఇస్తున్నాయి. అయితే ఈ క్రెడిట్ కార్డులను దరఖాస్తు చేసుకోవడానికి ఎవరు అర్హులు, ఎలా దరఖాస్తు చేసుకోవాలి, ఈ కార్డుల వల్ల ఫలితాలేంటి, వీటికి ఎలా అప్లై చేసుకోవాలో తెలుసుకుందాం. క్రెడిట్ కార్డు ఆదాయం ఉన్నవారికి మాత్రమే అయినా ఇవి స్టూడెంట్ కార్డులు కాబట్టి వీటికి ఆదాయం ముఖ్య అర్హత కాదు. విద్యార్థులకు ఆదాయం ఉండదు కాబట్టి స్టూడెంట్ క్రెడిట్ కార్డులకు బ్యాంకులు ఆదాయాన్ని ప్రధాన అర్హతల నుంచి మినహాయించాయి. అయితే ఈ కార్డులను దరఖాస్తు చేసుకోవాలంటే విద్యార్థి కచ్చితంగా 18 సంవత్సరాలు పైబడి ఉండాలి. అయితే పాన్‌కార్డు లేదా ప్రభుత్వం జారీచేసిన ఫొటో ఉన్న గుర్తింపు కార్డు లేదా డాక్యుమెంట్, ఆధార్ కార్డు, ప్రభుత్వ ఆమోదం ఉన్న అడ్రెస్ ప్రూఫ్, డేట్ ఆఫ్ బర్త్ సర్టిఫికెట్, కాలేజ్ ఐడి కార్డు, కాలేజీలో చదువుతున్నట్లు యాజమాన్యం అందించే ఎన్‌రోల్‌మెంట్ పత్రం, పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు ఉండాలి. విద్యార్థి ఎంచుకునే క్రెడిట్ కార్డును బట్టి దరఖాస్తు విధానం ఉంటుంది. కొన్ని బ్యాంకులు ఫిక్స్‌డ్ డిపాజిట్ ఉన్నవారికి కార్డు ఇస్తుండగా, మరి కొన్ని బ్యాంకులు విద్యారుణం ఉన్నవారిని క్రెడిట్ కార్డులు అందిస్తున్నాయి. ప్రస్తుతం భారతదేశంలో ఈ కార్డుల సంఖ్య పరిమితంగానే ఉన్నాయి. ఈ కార్డుల ద్వారా బ్యాంకులు, ఆర్థిక సంస్థలు విద్యార్థులకు విద్యా రుణాల రుపంలో ఆర్థికంగా సహాయపడుతున్నాయి. వీటితో పాటుగా విద్యార్థులు తమ ఆర్థిక అవసరాలు తీర్చుకునేందుకు సెక్యూర్ క్రెడిట్ కార్డులు, స్టూడెంట్ ఫారెక్స్ కార్డులు కూడా అందుబాటులో ఉన్నాయి.




## వాణిజ్యం

**న్యూఢిల్లీ, ఆగస్టు 28:** ఈ యేడాది అక్టోబర్ 2 నుంచి 'భారత్' పేరుతో దేశంలోనే అన్ని రకాల ఎరువులు విక్రయించనున్నారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అక్టోబర్ నుంచి ఒకే దశం, ఒకే ఎరువుల పథకాన్ని దేశవ్యాప్తంగా అమలు చేయబోతోంది. ఈ పథకం ద్వారా ఎరువుల కంపెనీల బ్రాండ్లలో ఏకరూపతను తీసుకు రావాలని కేంద్రం భావిస్తుంది. అన్ని కంపెనీలు తమ ఉత్పత్తిని 'భారత్'గా బ్రాండ్‌తో విక్రయాలు చేయాలి. భారత్ బ్రాండ్ పేరుతో విక్రయించ

## ఇకపై 'భారత్' బ్రాండ్‌తో ఎరువులు !

తమ ఉత్పత్తులను 'భారత్' అనే ఒకే బ్రాండ్ పేరుతో విక్రయించాలని ఆదేశించినట్లు కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. ప్రభు త్వం ఉత్తర్వుల ప్రకారం యూరియా, డి-అమ్మోనియం ఫాస్ఫేట్, మ్యూరేట్ ఆఫ్ పొటాస్, ఎన్‌పికెతో సహా అన్ని ఎరువులు భారత్ బ్రాండ్‌తో విక్రయిస్తారు. అక్టోబర్ 2 నుంచి ఇవి 'భారత్ యూరియా', 'భారత్ డిఎపి', 'భారత్ ఎంఒపి', 'భారత్ ఎన్‌పికె' పేర్లతో మార్కెట్లో అందుబాటులోకి రానున్నాయి. ప్రైవేట్, ప్రభుత్వ రంగ సంస్థలు



దంతో పాటు ప్రధాన మంత్రి భారత ఎరువుల ప్రాజెక్టు లోగోను కూడా బ్యాగుపై ముద్రించాల్సి ఉంటుంది. సెప్టెంబరు 15 తర్వాత ఎరువుల కంపెనీలు పాత బస్తాలను కొనుగోలు చేయరాదని కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. పాత డిజైన్ బ్యాగులను మార్కెట్ నుంచి ఉపసంహరించుకునేందుకు కంపెనీలకు డిసెంబర్ 12 వరకు గడువు విధించింది.

## పర్సనల్ లోన్స్‌తో బహుపరాక్

**ముంబై, ఆగస్టు 28:** కొన్ని సందర్భాల్లో మన వద్ద డబ్బు లేకుంటే అప్పు చేస్తాం. అయితే బయట అప్పుచేస్తే వడ్డీ ఎక్కువ ఉంటుంది. అందుకే బ్యాంకుల్లో, ఎన్‌బిఎఫ్‌సిల్లో లోన్ తీసుకుంటాం. అయితే ఇందులో పర్సనల్ లోన్‌కు కాస్త వడ్డీ ఎక్కువ ఉంటుంది. అందుకే అత్యవసరం ఉంటే తప్ప పర్సనల్ లోన్ తీసుకోవద్దని ఆర్థిక నిపుణులు చెబుతుంటారు. పర్సనల్ లోన్ నిజానికి అన్-సెక్యూర్డ్ లోన్, అంటే బంగారం, గృహ రుణాల వంటివి జమ చేయడానికి ఎలాంటి పూచీకత్తు లేదా సెక్యూరిటీ అవసరం లేదు. సరళంగా చెప్పాలంటే, రుణగ్రహీత ఎటువంటి హామీ లేదా ఏదైనా తాకట్టు తీసుకోవల్సిన అవసరం లేదు. ఈ లోన్ రీపేమెంట్ కాల వ్యవధి సాధారణంగా 12 నుంచి 60 నెలల మధ్య ఉంటుంది. పర్సనల్ లోన్ తీసుకుంటున్నప్పుడు, కచ్చితంగా వడ్డీరేట్లను లెక్కించాలి. ఎందుకంటే వ్యక్తిగత రుణ వడ్డీ రేట్లు ఇతర రకాల రుణాల కంటే ఎక్కువగా ఉంటాయి. పర్సనల్ లోన్ వడ్డీరేట్లు 10నుంచి 24శాతం వరకు ఉంటాయి. అందుకే తక్కువ వడ్డీ రేటు ఉన్న చోట పర్సనల్ లోన్ తీసుకోవడం మంచిది.

## ఎంసిఎక్స్ కాటన్ ఫ్యూచర్స్‌లో 30రోజులు ట్రేడింగ్ బంద్ !

**ముంబై, ఆగస్టు 28:** కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ సెబి దేశంలోని అతిపెద్ద కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఎంసిఎక్స్‌లో అన్ని కాటన్ ఫ్యూచర్స్ కాంట్రాక్ట్‌లో ట్రేడింగ్‌ను ఒక నెలపాటు నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. టెక్స్‌టైల్ మంత్రిత్వ శాఖ, కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, వివిధ పరిశ్రమల సంస్థల అధికారులతో సహ దేశంలోని అతిపెద్ద కమోడిటీ ఎక్స్ఛేంజ్, వివిధ వాటాదారులతో ముంబైలో మార్కెట్ రెగ్యులేటర్ నిర్వహించిన సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. ఈ సమావేశంలో



ఎంసిఎక్స్ కాటన్ ఫ్యూచర్స్ కాంట్రాక్టుకు సంబంధించిన అనేక అంశాలు చర్చించారు. ప్రస్తుత నిబంధనలు ఓపెన్ ఇంటరెస్ట్‌తో ఒప్పందంలో మార్పులకు అవకాశం లేకపోవడం వల్ల, జనవరి 2023 నాటి కాంట్రాక్టులు,తదుపరి కాంట్రాక్టులు, మార్పులు చేసిన స్పెసిఫికేషన్‌లను ఖరారు చేసే వరకు ట్రేడింగ్‌కు అందుబాటులో ఉండవు అని ఎంసిఎక్స్ తెలిపింది. టెక్స్‌టైల్ అడ్వైజరీ గ్రూప్ సభ్యులతో పాటు ఇతర వాటాదారులతో సంప్రదించి వాటిని మార్చనున్నారు. ఎంసిఎక్స్‌లో అస్థిర ధరలు ప్రస్తుత ధరల కంటే చాలా ఎక్కువగా ఉన్నాయని ఫిర్యాదులు వస్తున్నాయి. కాటన్ కాంట్రాక్టులలో ఎలాంటి తప్పులు జరగకుండా ఉండేందుకు ఎక్ఛేంజ్ నిఘా యంత్రాంగాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు నిశితంగా పర్యవేక్షిస్తామని ఎక్ఛేంజ్ తెలిపింది. టెక్స్‌టైల్ పరిశ్రమతో సహా వాల్యూ చైన్ పార్టిసిపెంట్స్ నుంచి మరింత ప్రాతినిధ్యాన్ని చేర్చేందుకు కాటన్ ప్రొడక్స్ అడ్వైజరీ కమిటీని విస్తరించాలని ఎక్ఛేంజ్ యోచిస్తోంది.

## వెన్‌కాబ్ ధరలు

Mobile No. 9849219870

| (రూ. కిలోకు) | (Rs. Per Kg) | |
|---|---|---|
| ఫామ్‌గేట్ | (Farmgate) | 104 |
| డ్రెస్స్‌డ్ | (Dressed) | 126 |
| విత్ స్కిన్ | (with skin) | 183 |
| స్కిన్‌లెస్ | (Skinless) | 208 |

## ఈ పెన్నీ స్టాక్‌తో లక్షకు 14రెట్ల రిటర్నులు

**ముంబై, ఆగస్టు 28:** మిష్టన్ ఫుడ్స్ కంపెనీ షేరు కేవలం నాలుగు సంవత్సరాల్లో మంచి రాబడులను అందించింది ఇన్వెస్టర్లను ఆశ్చర్యపరిచింది. ఈ కాలంలో షేర్ ఏకంగా 650 శాతం రాబడిని అందించింది. అప్పట్లో షేర్ ధర కేవలం రూ.1.50 మాత్రమే. కొంత రీసెర్చ్ చేస్తే మంచి ఫండమెంటల్స్ కలిగిన లాభదాయ కమైన స్టాక్స్ తక్కువ ధరలో ఉండగానే మీరు గుర్తించగలరు. సరైన సమయంలో ఇన్వెస్ట్ చేస్తే మీకూ లాభాలు తప్పకవస్తాయి. కంపెనీ ముఖ్యంగా బాస్మతీ రైస్, గోధుమలు, బ్లాక్ సాల్ట్, పప్పుధాన్యాలు వ్యాపారంలో ఉంది. అయితే కంపెనీ ప్రధానంగా బాస్మతీ రైస్ అమ్మకాల్లో అగ్రభాగాన్ని కలిగి ఉంది. గుజ రాత్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ కంపెనీ మంచి లాభాలను ఆర్జిస్తూ ఇన్వెస్టర్లకు మంచి రాబడులను అందిస్తోంది. ఈ మల్టీడబ్యాగర్ పెన్నీ స్టాక్ గత నెలలో రూ.8.37 నుంచి రూ.11కి పెరిగింది. ఈ కాలంలో దాదాపు 30శాతం వృద్ధిని నమోదు చేసింది. అయితే 2022 ప్రారంభం నుంచి ఈ



మల్టీబ్యాగర్ స్టాక్‌లాభాల ఒత్తిడిలో ఉంది. ఈ మల్టీబ్యాగర్ స్టాక్ గత ఆరు నెలల్లో రూ.13.85 నుంచి రూ.11 స్థాయిలకు పడిపోయింది. ఈ కాలంలో దాదా పు 20 శాతం పడిపోయింది. నాలుగు సంవ త్సరాల క్రితం ఈ స్టాక్ కేవలం రూ.1.50 వద్ద ట్రేడవుతుండేది. రెండేళ్ల కిందట స్థాక్ ధర రూ.9.50 వద్ద ఉంది. మూడు సంవ త్సరాల కిందట స్టాక్ ధర రూ.3.65 వద్ద ఉంది. ఆరు నెలల కిందట స్టాక్ తన ఇన్వెస్టర్లకు ప్రతి షేరుకు కలిగి ఉన్నందుకుగాను ఒక షేర్ ఉచితంగా అందించింది. బోనస్ షేర్లను పొందిన పెట్టుబడిదారులు నాలుగేళ్ల కిందట ఈ స్టాక్‌లో పెట్టుబడిగా లక్ష పెట్టి దానిని కొనసాగించి ఉంటే వారికి 14 లక్షల రూపాయలు ఆదాయం వచ్చి ఉండేది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14